సోపతి
గత వారోత్సవాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 314 పేజీలు : 8+16 వెల : 6.50

కాళేశ్వరంపై రెండు రోజుల్లో
**విచారణకు ఆదేశం**
మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి 2లో

**మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్ ప్రమాణం** 5లో

# పార్లమెంటులో 'గ్యాస్' దాడి


బుధవారం లోక్‌సభలో దుండగులు గ్యాస్ వదలడంతో ఆందోళనకు గురైన ఎంపీలు


పార్లమెంటు ఆవరణలో గ్యాస్ వదిలి ఆందోళన చేస్తున్న దృశ్యం

**హఠాత్తుగా గ్యాస్ వ్యాపించడంతో ఎంపీల్లో కలకలం**
**ఏం జరుగుతోందోనని పరుగులు తీసిన సభ్యులు**
**గ్యాస్ వెదజల్లుతూ స్పీకర్ వైపు దూసుకెళ్లిన ఇద్దరు దుండగులు.. సందర్శకుల గ్యాలరీ నుంచి దూకిన వైనం**
వారిని పట్టుకొని చితకబాదిన ఎంపీలు
మొత్తం ఆరుగురు దుండగుల్లో ఐదుగురి అరెస్టు, మరొకరికోసం గాలింపు
**పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై సర్వత్రా విమర్శలు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడిజరిగి సరిగ్గా 22 ఏళ్లు పూర్తయిన రోజునే మళ్లీ పార్లమెంటులో ఆగంతకుల చొరబాటుతో తీవ్ర కలకలం రేగింది. బుధవారం లోక్‌సభ సమావేశాలు జరుగుతున్న తరుణంలోనే హటాత్తుగా ఇద్దరు ఆగంతకులు సందర్శకుల గ్యాలరీలోనుంచి సభలోకి దూకి కలర్‌గ్యాస్ కేన్లను ప్రయోగించారు. దీనితో ఒక్కసారిగా ఎంపిలు కలవరపాటుకు గురయి పరుగులు తీసారు. మరికొందరయితే ఆగంతకులు ఇద్దరినీ పట్టుకుని వారిచేతిలో ఉన్న గ్యాస్‌కేన్లను విసిరివేసి భద్రతా సిబ్బందికి అప్పగించారు. కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థను దాటుకుని వీరంతా ఎలా ప్రవేశించారంటే అందుకు సాక్షాత్తూ అధికారపార్టీఎంపి ప్రతాప్ సింహ్ కార్యాలయంనుంచే వీరికి పాస్‌లు అందాయి. ఇద్దరు వ్యక్తులు పార్లమెంటులలో ≫2



### హోంశాఖ విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబరు 13:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం పై కేంద్ర హోంశాఖ విచారణకు ఆదేశించింది. సిఆర్‌పిఎఫ్ ≫2


బుధవారం స్పీకర్‌గా నామినేషన్ దాఖలు చేస్తున్న గడ్డం ప్రసాద్. చిత్రంలో ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి సీతక్క, బిఆర్ఎస్ నేత కెటిఆర్ తదితరులు

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం

**నేడు అసెంబ్లీలో బాధ్యతల స్వీకరణ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్13:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఎన్నిక ఏకగ్రీవమైంది. బుధవారం జరిగిన నామినేషన్ల ప్రక్రియలో గడ్డం ప్రసాద్ కుమార్ ఒక్కరే బరిలో నిలిచారు. మిగతా పార్టీలేవీ తమ అభ్యర్థులను నిలపలేదు. గడ్డం ప్రసాద్‌కుమార్‌కు కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది. ఎంఐఎం సైతం తమ మద్దతును ప్రకటించింది. స్పీకర్ ఎన్నికను గురువారం అసెంబ్లీలో అధికారికంగా ప్రకటిస్తారు. గురువారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభంలో గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. కాంగ్రెస్ తరఫున బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలసమయంలో గడ్డం ప్రసాద్‌కుమార్ సభాపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలను అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులుకు ≫2

# నిషేధిత భూములపై సర్వే

**ధరణి లోటుపాట్లపై పదిరోజుల్లో నివేదిక ఇవ్వండి**
**మండలస్థాయిలో ప్రతినెలా రెవెన్యూ సదస్సులు**
**రెవెన్యూ ఖాళీల భర్తీకి సన్నాహాలు: ధరణిపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** ధరణి లోటుపాట్లపై సమగ్రని వేదిక పదిరోజుల్లో అందజేయాలని సిసిఎల్ కమీషనర్ నవీన్ మిట్టల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. బుధవారం తెలంగాణ సచివాలంయలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన సమావేశంలో సిసిఎల్‌ఎకమీషనర్ నవీన్ మిట్టల్‌పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత జాబితా, అసైన్డ్ భూములు, పట్టా భూములపై సమగ్ర సర్వేచేయాలని నవిన్ మిట్టల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భూముల సర్వేకు, డిజిటలైజేషన్ చేయటానికి, ఆన్‌లైన్ విధానం తీసుకొని రావాలని, టైటిల్ గ్యారెంటీ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం ఇచ్చిన రూ.83 కోట్లు ఏ విధంగా ఖర్చు చేశారని ముఖ్యమంత్రి నవీన్‌మిట్టల్‌ను ప్రశ్నించారు.వ్యవసాయ వ్యవసాయేతర భూములు నివేదికలో పొందుపరుస్తూ, ధరణి లోటుపాట్లపై పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సిసిఎల్ కమీషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాలు ఇచ్చారు. ధరణి లావాదేవిలపై ఉన్న అనుమానాలు ఇతర విమర్శలపై పూర్తిగా సమాచారం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేసణ్ భూయాజమాన్యం వివరాలు సులభంగా తెలుసుకొనేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని ప్రక్షాళన చేసి"భూమాత" మారుస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించామని దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా నివేదికలు ఇవ్వాలని రేవంత్ సూచించారు. నెలకొకసారి మండల కేంద్రాలలో రెవెన్యూసదస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు.రెవెన్యూ ఉద్యోగాలను భర్తీ చేయాలని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ఖాళీలు తేల్చాలని రేవంత్ ఆదేశాలు జారీచేశారు. ఈభేటిలో మంత్రులు భట్టి


బుధవారం ధరణిపై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు భట్టి, పొంగులేటి, దామోదర

విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ పలుసందేహాలను నవీన్ మిట్టల్‌ను అడిగారు.

**'పార్లమెంట్ మాదిరి అసెంబ్లీ భవనాలు'**

పార్లమెంట్ నూతన భవనాల తరహాలోనే రాష్ట్రంలోనూ అసెంబ్లీకి కొత్తభవనాలు నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. బుధవారంనాడు ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి అసెంబ్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి,అసెంబ్లీ ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించారు. అసెంబ్లీ ఉన్న స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయవచ్చో, ఇప్పుడున్న వాటిలో ఏమేం మార్పులు చేయాలో సిఎం అధికారులతో చర్చించారు. ఢిల్లీలో పార్లమెంట్ మాదిరి అసెంబ్లీ భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. బుధవారం స్పీకర్ పదవి కోసం గడ్డం ప్రసాద్‌కుమార్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,ఇతర మంత్రులు అసెంబ్లీ ప్రాంగణం అంతా కలిసి తిరిగారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ≫2



## డిప్యూటీ సిఎం భట్టికి ప్రజా భవన్ కేటాయింపు

**ఉత్తర్వులు జారీ**
**సిఎం అధికారిక నివాసం కోసం అన్వేషణ**

**హైదరాబాద్, డిసెంబరు13 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు అధికారిక నివాసంగా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈమేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక మీద భట్టి అధికారిక నివాసంగా ప్రజాభవన్ ఉండనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతిభవన్‌ను జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మారుస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా ప్రజాభవన్ ముందు ఉన్న ఇనుపకంచెలను కూడా తొలగించి ప్రజాభవన్‌ను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటాయించిన నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంకోసం మరో భవనాన్ని అన్వేషిస్తున్నారు. గురువారం ≫2

# రుణ మాఫీపై సర్కార్ ఫోకస్

**మూడో గ్యారంటీ అమలుపై దృష్టి**
**ఏక కాలంలో రూ.2 లక్షల అప్పు రద్దు**
**మాఫీ చేయాల్సింది రూ.24 నుండి రూ.26 వేల కోట్లు**
**మార్గదర్శకాల రూపకల్పనలో వ్యవసాయ, ఆర్థిక శాఖలు**

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మూడోదైన వ్యవసాయ రుణాల మాఫీని అమలు చేసేందుకు రేవంతరెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. ఇప్పటికే మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాలను అమలు చేయడం ప్రారంభించగా, తాజాగా మరో హామీ అయిన వ్యవసాయ రుణాల రద్దుపై దృష్టిసారించింది. ఏక కాలంలో రైతులకు ఉన్న 2 లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసేందుకు కసరత్తును ప్రారంభించింది. ఇందుకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవసాయ రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 24 వేల నుండి 26 వేల కోట్ల రూపాయల వరకూ అవసరం అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయంలో వరంగల్‌లో రైతు సంఘర్షణ సభలో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల మేర వ్యవసాయ రుణాల మాఫీకి కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై సమీక్ష జరిపారు. అంతేకాకుండా రాష్ట్ర ఖజానాకు సంబంధించి ఆదాయ, వ్యయాలు, అప్పులు తదితర ఆర్థిక పరిస్థితుల వాస్తవ వివరాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులు తీసుకున్న పంట రుణాలు దాదాపు 38 వేల కోట్ల రూపాయలుగా ఉంటుందని బ్యాంకర్ల నుండి వ్యవసాయ శాఖ అధికారులు సేకరించిన సమాచారం మేరకు తెలియవచ్చింది. ఈ మొత్తం అప్పుల్లో సుమారు 24 నుండి 26 వేల కోట్ల రూపాయల వరకూ పూర్తిగా రైతులకు రుణ మాఫీ చేయాల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ మొత్తాన్ని ఏక కాలంలో మాఫీ చేయాలని నిర్ణయించింది. దీంతో అసలుతో పాటు, వడ్డీ కూడా కలిపి మొత్తంగా రెండు లక్షల రూపాయల వరకూ రైతులకు ఉన్న వ్యవసాయ రుణాల నుండి ఒకే సారి విముక్తి కలుగనుంది. ఇందుకు గాను రైతులు చెల్లించాల్సిన రుణాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు బ్యాంకులకు హామీ ఇవ్వనుంది. ఈ మొత్తం భారాన్ని ఒకే సారి కాకుండా దఫదఫాలుగా బ్యాంకులకు ప్రభుత్వం సమకూర్చనుంది. ఇందులో భాగంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే ఈ మొత్తాన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.



బుధవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధిత గిరిజనులు



## మాజీ మంత్రి మల్లారెడ్డిపై భూవివాదం కేసు

**కేశవరం గిరిజనుల బాధితుల ఫిర్యాదుతో మరో ఏడుగురిపై సైతం కేసు**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 13, ప్రభాతవార్త:** కేశవరంలోని గిరిజన భూముల విషయంలో మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిపై, మరో ఏడు మందిపై కూడ కేసులు నమోదు చేసినట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద కేశవరంలోని గిరిజున భూముల బాధితులు విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కేసు నమోదులో ఎఫ్ఐఆర్‌లో ఉన్న వారిలో పూర్తి పేరు రాయకుండ మల్లారెడ్డి అని మాత్రమే పెట్టారని ఇదీ ఎంత వరకు సబబు అని గిరిజనులు (లంబాడీలు) పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వం కేశవరం నుంచి చేగుంట మండలంకు గిరిజనులు వలస వెళ్లటం జరిగిందన్నారు. వీరికి కేశవరంలోనే గిరిజనులకు భూములు ఉన్నట్లు వివరించారు. అయితే చేగుంట మండల కసాన్‌పల్లి తండకు చెందిన కేతావత్ బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి శామీర్‌పేట బాధితుల ≫2

## డ్రగ్స్ దందాలు సాగనివ్వం



**చట్టాన్ని గౌరవించే వారికే ఫ్రెండ్లీ పోలీస్**
**హైదరాబాద్ కొత్త కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో డ్రగ్స్ దందాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనిచ్చేది లేదని కొత్త పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తె లిపారు. ఇదే సమయంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి కూడా ఆయన తనదైన శైలిలో స్పందిస్తూ చట్టాలను గౌరవించే వారికే ఫ్రెండ్లీ పోలీసింగ్ వుంటుందని, ఉల్లంఘ నుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్‌లో గల కొత్వాల్ కార్యాలయంలో బుధవారం ఉదయం శ్రీనివాస్ రెడ్డి నూతన పోలీసు కమిషనర్‌గా సందీప్ శాండిల్యా నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ క్రమంలో జంట నగరాలలో డ్రగ్స్ దందాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. తె లుగు సినీ పరిశ్రమలో కొందరు మాదకద్రవ్యాలతో పార్టీలు ఇస్తున్నట్లు గతంలో వెలుగు చూసిందని, ఈ నేపథ్యంలో సినీ పెద్దలతో త్వరలోనే సమావేశం ≫2



22 యేళ్ల కందట ఉగ్రదాడిలో పార్లమెంటు వద్ద ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు బుధవారం నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# డ్రగ్స్ దందాలు సాగనివ్వం

≫ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు వారి సహకారం కోరతామని ఆయన తెలిపారు. దీంతో పాటు డ్రగ్స్ దందాలు సాగించే సినీ వర్గాలపైనా చర్యలు తీసుకుంటామని కొత్త కమిషనర్ వెల్లడించారు. ఎక్కడ డిమాండ్ వుంటుందో...? అక్కడ సరఫరా కూడా వుంటుందని, ఇది డ్రగ్స్‌కు కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు. డిమాండ్ లేనిచోట సరఫరా వుండదని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో కొన్ని వర్గాలు డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తున్నారని, వీరికి కొందరు స్మగ్లర్లు సహకరిస్తున్నారని, వీరంతా ఇప్పుడు ప్యాకప్ చేసుకోవాలని ఆయన హెచ్చరించారు. బార్ అండ్ రెస్టారెంట్లు, ఫాం హౌజ్‌లు, పబ్‌ల నిర్వాహకులు డ్రగ్స్‌కు దూరంగా వుండాలని, ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా ఎవ రినీ ఉపేక్షించేది లేదని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. నగర పౌరులు ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఉ చ్చులో పడి ఎవరూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి ఆయన మాట్లాడుతూ ఇది పలుమార్లు అవహేళనకు గురయ్యి ందని, దీనికి పోలీసుల అతి మంచితనం కూడా కొంతవరకు కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకముందు ఫ్రెండ్లీ పోలీసింగ్ కేవలం చట్టాలను గౌరవించే వారికే నని, ఉల్లంఘనులకు ఎంతమాత్రం కాదని, ఇలాంటి వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. తనపట్ల నమ్మకం వుంచి సిటీ పోలీసు కమిషనర్ బాధ్యతలు అప్పగించిన సిఎం రే వంత్ రెడ్డికి కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్రీనివాస్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లోని తన కార్యాలయ ంలో సిటీ పోలీసు విభాగంలోని ఉన్నతాధికారులతో భేటీ అయి కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రం సి ంగ్ మాన్, స్పెషల్ బ్రాంచి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్, సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బదిలీ అయిన కమిషనర్ సందీప్ శాండిల్యాకు సిటీ పోలీసు ఉన్నతాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంత రం సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి ఆయనకు పుష్ప గుచ్చం అందించారు.

# కాళేశ్వరంపై రెండురోజుల్లో విచారణకు ఆదేశం

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లపై నిర్మాణంలో లోపాలపై రెండు రోజుల్లో విచారణకు ఆదేశాలు జారీచేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలిసి వెళ్ళి పోతున్న సమయంలో విలేఖరులు అడిగన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజి కుంగడం అన్నారం బ్యారేజికి బుంగపడటం వంటి అంశాలపై సమగ్ర విచారణచేపిస్తామని నిర్మాణ సంస్థలు వాటిని డిజైన్ చేసిన వారిపై కూడా చర్యలు వుంటాయని ఆయన తెలిపారు. నీటి పారుదలశాఖలో భారీ అవినీతి జరిగిందని ప్రాజెక్టుల నిర్మాణంలో అనేక అంశాలను చీకటికే పరిమితం చేశారని నిర్మాణ వ్యయం ప్రాతిపదిక ఆయకట్టు అంశాలను గత ప్రభుత్వం అధ్యయనంచేయలేదని ఆయన అభిప్రాయ పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్‌గాంధీతో ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమావేశం అయ్యాక ఈ ప్రకటన చేయడం ఆసక్తిని పెంచింది. మేడిగడ్డ ప్రాజెక్టును రాహుల్ గాంధీ సందర్శించినప్పుడు ఆయనపై మాజీ మంత్రి కెటిఆర్ అనేక విమర్శలు చేశారు. కడియం శ్రీహరి మీ ప్రభుత్వం ఆరునెలలో కూలుతుందని అంటున్నారని ప్రశ్నించగా ఏ సమాధానం ఇవ్వకుండా వెళ్ళారు.

# పార్లమెంటులో 'గ్యాస్' దాడి

≫ ప్రత్యేకించి సందర్శకుల గ్యాలరీనుంచే కిందికిదూకి చొరబడ్డారు. ఎంపిలు కూర్చునే టేబుళ్లపైకి ఎక్కి నల్లచట్టాలను బంద్‌చేయాలని అని నినాదాలుచేసారు. ఈ ఘటనతో అప్రమత్తం అయిన ఎంపిలు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. ఈసంఘటనతో వెంటనే స్పకర్ సభనున వాయిదా వేసారు. జీరో అవర్‌లో బిజెపి ఎంపి ఖగేన్‌ముర్ము మాట్లాడుతున్న సమయంలోనే ఈఘటన జరిగింది. అదే సమయంలో పార్లమెంటు భవనం బయట ఇద్దరు వ్యక్తులుకూడా ఆందోళనకు యత్నించారు పసుపు, ఎరుపురంగుల పొగను వదిలారు. వారిని భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒక మహిళ కూడా ఉందని ఢిల్లీపోలీసులు తెలిపారు. ఈసంఘటన పార్లమెంటు కొత్తభవనంలో భద్రత డొల్లను స్పష్టంచేస్తున్నది. బయట నిరసన తెలిపిన ఇద్దరినీ పోలీసులు గుర్తించారుజ. 42 ఏళ్ల నీలమ్ అనే మహిళా హర్యానాలోని హిసార్‌కు చెందినవారుకాగా మహారాష్ట్రలోని లాతూర్‌ప్రాంతానికి చెందిన అమోల్‌షిండే(25)గా గుర్తించారు. ఢిల్లీకి చెందిన యాంటి టెర్రర్ యూనిట్ స్పెషల్‌విభాగం పార్లమెంటు ఆవరణకు వచ్చి సమగ్ర తనిఖీలు చేసారు. గ్యాలరీలోంచిసభలోకి దూకి బెంచిలమీదుగా పరుగెత్తుకుంటూ ఆగంతకుడు స్పీకర్ ఆసనంవైపునకు వెళుతుం డగానే సహచర ఎంపిలు పట్టుకున్నారు. ఆక్కడికక్కడే దేహశుద్ధిచేసి భద్రతా సిబ్బందికి అప్పగించారు. దుర్భేధ్యమైన పార్లమెంటులోకి ఎలా ప్రవేశించారు. సందర్శకుల పాస్‌లు జారీలో ఉన్న క్రమశిక్షణా రాహిత్య మే ఆగంతకులు లోక్‌సభలోప్రవేశించేందుకు దోహదంచేసిందా అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. పార్ల మెంటుపై లష్కరే తాయిబా, జైషైముహ్మద్ ఆగంతకులు జరిపిన దాడి నేటికి సరిగ్గా 22 ఏళ్లు అయింది. పైగా ఇదేరోజున వారు దాడికి పాల్పడితే తొమ్మిది మంది భద్రతా సిబ్బంది నరపాణాలుకోల్పోయారు.ఇదేరోజున ఆఘటనజరగడం ఉగ్రవాదుల దుశ్చర్యగానే అనుమానాలు లేవనెత్తాయి. ఏది ఎలా ఉన్నా ముందు ఆగంతకులందరినీసమగ్ర విచారణచేస్తేకానీ అసలు విషయాలు బైటికి రావు.

**ఐదుగురు అరెస్టు,మరొకరికోసం గాలింపు**

కాగా పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులతోపాటు మొత్తం ఐదుగురిని భద్రతా సిబ్బంది అరెస్టుచేసారు. మరో నిందితుడికోసం గాలిస్తున్నారు. వీరిలో అమోల్‌షిండే, నీలమ్‌లను పార్లమెంటు బయట అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు లలిత్, విక్రమ్ అనే మరో ఇద్దరిపేర్లు వచ్చాయి. వీరిని గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి వచ్చేముందు ఈ ఐదుగురు గురుగ్రామ్‌లోని విక్రమ్ ఇంట్లోనే ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది. ప్రణాళిక ప్రకారం ఆరుగరు పార్లమెంటు లోపలికి వెళ్లాల్సి ఉన్నప్పటికీ ఇద్దరికే విజిటర్‌పాస్‌లు వచ్చాయి. సోషల్‌మీడియాతో ఒకరికి ఒకరు పరిచయం అయ్యారని అమోల్‌షిండేను విచారిస్తే మొత్తం విషయాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. విజిటర్స్ గ్యాలరీలోకివచ్చిన సాగర్‌శర్మ, మనోరంజన్ అనే వ్యక్తులను అక్కడే అదుపులోకి తీసుకోగా మొత్తం ఈ ఘటనలో ఐదుగురిని అరెస్టుచేసారు. మరొకరికోసం విస్తృత గాలింపు జరుపుతున్నారు. కాగా దుండుగులు మూడునెలలనుంచే పాస్‌లకోసం దుండగులు ప్రయత్నించారని తెలుస్తోంది. సందర్శకుల గ్యాలరీనుంచి వచ్చిన ఇద్దరిదీ కర్ణాటక అని పోలీసులు తెలిపారు. బిజెపి ఎంపి ప్రతాప్‌పేరిట జారీ అయిన పాస్‌లున్నట్లు తెలిపారు. కొత్తపార్లమెంటు భవనం వీక్షిస్తామన్న సాకుతో వారు పాస్‌లు పొందారని,మూడునెలలపాటుప్రయత్నించినతర్వాతనే ఈపాస్‌లు పొందారు. ఈరోజుకు ముగ్గురు వ్యక్తులకు ఈ ఎంపి పాస్‌లపై సంతకాలుచేసారని, అందులో ఒకరు మహిళ అని తేలింది. ముందుగా పాస్‌లోప్రస్తావించకుడా ఆ మహిళ బిడ్డతోరావడంతో ఆమె తిరిగి వెనక్కివెళ్లిపోవాల్సి వచ్చింది. ఆమెకు దుండగులతో సంబంధంలేదని తెలుస్తోంది.నీలమ్‌అనేమహిళ మాత్రంరైతు వ్యతిరేకపోరా టాల్లోకూడా పాల్గొన్నట్లు తేలింది. వీరిని అదుపులోకి తీసుకున్న వారిని మరింతగా విచారణచేస్తున్నారు.

## హోంశాఖ విచారణకు ఆదేశం

≫ డైరెక్టర్ జనరల్ అనిష్‌దయాల్‌సింగ్ అధ్యక్షతన ఇతర సెక్యూరిటీ సంస్థల నిపుణులు సభ్యులుగా ఉన్న కమిటీ విచారణచేస్తుంది. సోషల్‌మీడియా హ్యాండిల్‌ఎక్స్‌పై హోంశాఖ జారీచేసిన ఆదేశాలను విడుదలచేసింది. భద్రతా వైఫల్యానికి గల కారణాలు, లోపాలను గుర్తించి తదుపరి చర్యలను సిఫారసుచేసేందుకు ఈ కమిటీని నియమించినట్లు హోంశాఖ వివరించింది. సమగ్రనివేదికను సత్వరమే అందచేయాలని హోంశాఖ ఆదేశాలు జారీచేసింది.



బుధవారం పార్లమెంటు వద్ద ఆందోళనకారులను ఆదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై భూవివాదం కేసు

≫ కథనం ప్రకారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో సర్వేనెంబర్లు 33, 34,35గల వాటిలో 47ఎకరాల 18గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న చేగుంట మండలం కసాన్‌పల్లి తండ గ్రామానికి చెందిన కేతావత్ బిక్షపతి పేర్కొంటూ ఈ భూములు మా పెద్దల నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ భూములపై మాకు వారసత్వంగ హక్కు కల్గి ఉన్నామన్నారు.ఈ భూమి అమ్మరాజీ గారి పేరు మీద ఉందన్నారు.2023సంవత్సరంలో నవంబరు 2023వ తేదీన నా నుంచి ,మా కుటుంబ సభ్యులు మరో ఆరుమంది నుంచి మాకు పెద్దల నుంచి వారసత్వంగ వస్తున్న సర్వేనెంబర్లు 33,34,35లో 47.18ఎకరాల భూమిని శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, శివుడు, చామకూర మల్లారెడ్డి, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహారెడ్డి, కొంత మంది కలిసి కుట్రతో మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో పి.టి.సరెండర్ చేస్తున్నామని చెప్పకుండ, మీ ల్యాండ్ మీకు వస్తుందని చెప్పి మాకు అబద్దాలు చెప్పి మమ్మల్ని నమ్మించి నిరక్షరాస్యులైన మా ఏడు మందితో పిటి సరెండర్ చేయించినారని బాధితుడు కేతావత్ బిక్షపతి పేర్కొన్నారు. ఆ రోజు మాకు 7మందికి ఒకొక్కక్కరికి 3లక్షల చొప్పున డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. పైన పేర్కొన్న వారు మా భూమిపై మేము హక్కులు కోల్పోయేలా చేసి ఎస్టీ-లంబాడలపై ఎస్టీ అట్రాసిటికి పాల్పడినందున ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గత నవంబరు 18వ తేదీన కేతావత్ బిక్షపతి శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఈ నెల 6వ తేదీన వారిపై 420కేసు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీసులు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. అయితే..ఎఫ్ఐఆర్‌లో వివరంగ పూర్తిగ ఇంటిపేర్లుతో నమోదు చేయలేదని గిరిజనులు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు బుధవారం మధ్యాహ్నం విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసినట్లు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. అక్రమంగ మా భూములు తీసుకున్నారని గిరిజనులు మాత్రం మా భూములు మాకు కావాలని, మాకు న్యాయం చేయాలని, భూకబ్జాలకు పాల్పడ్డారని, అబద్దాలు చెప్పి రాత్రి సమయంలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. అయితే ఈ భూములు ఇతరుల నుంచి మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన సిఎంఆర్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ అండ్ డవలపర్స్ చామకూర మహేందర్‌రెడ్డి (అథారిటీ) పేరున భూముల కొనుగోలు వేరువేరుగా కొన్ని కొన్ని ఎకరాలుగ జరిగినట్లు రికార్డు ద్వారా తెలుస్తుంది.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం

≫ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఇతర మంత్రులు,కూనంనేని సాంబశివరావు,మాజీ మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు పాల్గొన్నారు. అధికార పార్టీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్, ప్రతిపక్షం నుంచి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు... గడ్డం ప్రసాద్‌ను ప్రతిపాదిస్తూ నామినేషన్‌పై సంతకం చేశారు. సిఎల్పీ సమాచారంతో మంత్రులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలందరూ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ఎన్నికకు బిజెపి ఎమ్మెల్యేలు మాత్రం దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు ప్రతిపక్షాలు సైతం మద్దతు ఇవ్వడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. సభాపతిగా ప్రసాద్ రాష్ట్రానికి తొలి దళిత స్పీకర్ ఆయనే కానుండటం విశేషం. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. గురువారం గడ్డం ప్రసాద్ పేరును అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించి అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత ఈనెల 9న మూడో అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు సీనియర్ నేత ఎంఐఎంశాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి సభలో ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించారు. ముందుగా ఆయన రాజ్‌భవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 100 మంది ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్ ఎన్నికయ్యారు. ఇక నుంచి ఆయనే స్పీకర్‌గా సభా నిర్వహణ చూస్తారు. సభలో స్పీకర్ బాధ్యతల స్వీకరణ అనంతరం సభలో సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేందరూ స్పీకర్ గురించి మాట్లాడుతారు. తెలంగాణ అసెంబ్లీ మూడో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు నిర్వహించనున్నారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం విజయం సాధించారు. 2008లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన...2012లో మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో టెక్స్‌టైల్స్ మంత్రిగా పని చేశారు. ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలుకు ముందు స్పీకర్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యేలా సంతకం చేయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అసెంబ్లీ ఆవరణలోని బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ కెటిఆర్ స్పీకర్ నామినేషన్ పత్రంపై సంతకం చేశారు. తర్వాతగడ్డం ప్రసాద్ స్పీకర్ నామినేషన్ సందర్భంగా పాల్గొనేందుకు సిఎంతో పాటు కెటిఆర్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరయ్యారు.

# నేటి ఉదయం కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్13:** అసెంబ్లీ ఆవరణలోనే గురువారం ఉదయం 11.30 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ డాక్టర్ తమిళిసై చేసే ప్రసంగంపై కేబినెట్ చర్చించి తీర్మానం చేయనుంది. గురువారం ఉదయం 10-30 గంటలకు అసెంబ్లీ సమావేశం కానుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎంపికను ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసి ఖరారు చేయనున్నారు. అనంతరం ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ స్థానంలో అక్బరుద్దీన్‌తో పాటు, సిఎం రేవంత్‌రెడ్డి, విపక్ష నేత మాజీ మంత్రి కెటిఆర్ కూర్చోబెట్టనున్నారు. అనంతరం సభలో స్పీకర్‌పై ఎమ్మెల్యేలంతా ప్రసంగం చేయనున్నారు. శుక్రవారం అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం చేయనున్నారు. శనివారం మండలి,అసెంబ్లీలలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగనుంది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:13/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 961172
2nd Prize Rs.7000/- 73323
3rd Prize Rs.3500/-
05810 08279 09197 09473 19568
41386 53105 69646 81817 88353
4th Prize Rs.200/-
0406 2319 3066 3671 5736 5841 7749
7900 8469 8544
5th Prize Rs.100/-
1238 3433 3892 5503 6656 7559 9175
9352 9396 9901
6th Prize Rs.50/-
0042 1434 3211 4813 5916 7255 8910
0070 1454 3249 4898 5966 7317 8959
0190 1499 3380 5081 6220 7377 8983
0315 1910 3407 5137 6275 7529 9069
0336 2174 3535 5160 6382 7804 9296
0531 2334 3610 5229 6463 8016 9408
0649 2489 3676 5257 6534 8200 9419
0703 2669 3894 5302 6539 8240 9441
0787 2718 3957 5372 6591 8397 9577
0795 2809 4014 5387 6619 8425 9692
0895 2849 4084 5449 6726 8516
1026 2909 4331 5515 7082 8584
1313 2958 4366 5531 7090 8745
1327 3170 4628 5812 7134 8773
1376 3208 4791 5903 7153 8827

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 886594
2nd Prize Rs.7000/- 51517
3rd Prize Rs.3500/-
05781 10395 13460 32271 47623
59363 66146 88389 88701 92795
4th Prize Rs.200/-
3061 3803 4038 5687 7703 8259 9352
9528 9639 9791
5th Prize Rs.100/-
2986 3784 4103 4404 5851 6066 7565
7757 8031 9611
6th Prize Rs.50/-
0017 1615 3493 4525 6219 7428 9335
0129 1638 3537 4546 6307 7458 9461
0178 1856 3637 4696 6336 7462 9705
0510 2029 3674 4705 6501 7562 9766
0570 2193 3697 4946 6560 7629 9813
0598 2199 3722 5156 6580 7784 9816
0657 2464 3829 5510 6621 8053 9828
0704 2472 3876 5541 6937 8602 9830
0746 2545 3941 5552 7122 8625 9842
0944 2570 3980 5570 7170 8841 9854
0948 2909 3992 5797 7224 9079
1047 3045 4022 6044 7251 9184
1183 3175 4074 6053 7340 9265
1189 3415 4276 6086 7346 9268
1341 3464 4352 6181 7380 9277

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:13/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 277881
2nd Prize Rs.7000/- 72079
3rd Prize Rs.3500/-
07184 09310 11755 15846 39605
56475 77682 79954 87254 92156
4th Prize Rs.200/-
0834 0945 1921 2319 3647 5008 5290
6259 7129 9181
5th Prize Rs.100/-
1076 4210 4319 4474 4703 5581 5594
7172 7925 7930
6th Prize Rs.50/-
0041 1186 3366 4408 5692 7314 8705
0061 1327 3367 4532 5944 7375 8849
0171 1418 3480 4663 5980 7532 8906
0333 1449 3656 4805 5995 7828 8921
0733 1508 3689 4929 6064 7832 9553
0779 1573 3717 4995 6120 7861 9611
0782 1681 3776 5011 6172 7878 9623
0795 1874 3798 5109 6364 7884 9760
0827 1920 3907 5175 6577 7935 9765
0856 1942 4017 5231 6745 8047 9896
0905 2437 4157 5335 6821 8056
0913 3041 4286 5381 6959 8109
0950 3042 4290 5419 6973 8454
1116 3116 4301 5534 7019 8512
1158 3346 4367 5651 7164 8660

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 188963
2nd Prize Rs.7000/- 48229
3rd Prize Rs.3500/-
04709 12763 13637 17588 24858
45965 61819 86306 87980 88053
4th Prize Rs.200/-
1634 3608 4133 4510 4637 5023 5515
6525 7976 9420
5th Prize Rs.100/-
0575 0616 1182 1465 2310 2687 5699
5846 6666 9485
6th Prize Rs.50/-
0047 1752 3401 4967 6228 7684 8907
0083 1807 3460 5306 6239 7746 8951
0110 1895 3830 5475 6403 8108 9167
0120 1980 3963 5577 6414 8166 9245
0263 2004 4019 5587 6437 8169 9360
0363 2023 4059 5672 6530 8393 9665
0554 2042 4101 5697 6626 8436 9740
0777 2488 4102 5802 6719 8477 9763
0881 2576 4127 5863 6830 8490 9825
0910 2730 4162 6015 6892 8573 9853
1084 2816 4217 6025 7356 8615
1095 2967 4623 6035 7358 8672
1256 3019 4737 6052 7397 8681
1280 3262 4810 6196 7410 8732
1749 3327 4915 6197 7458 8790

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:13/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 397196
2nd Prize Rs.7000/- 23327
3rd Prize Rs.3500/-
02960 03749 09082 28667 42479
47747 63759 66223 71039 71966
4th Prize Rs.200/-
1429 3728 4287 4407 4844 8128 8579
8643 9276 9900
5th Prize Rs.100/-
2248 2675 2726 4871 5237 6149 6530
8494 8737 9252
6th Prize Rs.50/-
0068 1899 3090 4305 6295 7534 9110
0129 2078 3311 4573 6598 7695 9189
0269 2137 3684 4681 6726 7720 9421
0602 2244 3724 4739 6770 7835 9446
0792 2374 3805 5091 6792 7972 9562
0923 2383 3810 5219 6848 8240 9632
1035 2409 3856 5357 6905 8275 9753
1106 2614 3924 5399 6924 8313 9925
1140 2630 3993 5529 7113 8420 9978
1171 2737 4143 5767 7149 8430 9991
1183 2762 4151 5928 7172 8649
1427 2817 4177 5962 7217 8704
1548 2825 4264 6030 7224 8723
1622 3070 4274 6173 7353 8812
1850 3083 4280 6227 7422 8871

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 417393
2nd Prize Rs.7000/- 30367
3rd Prize Rs.3500/-
37577 41739 53780 60147 63686
66193 69163 70718 78638 97470
4th Prize Rs.200/-
0584 1729 2003 3282 4117 5873 6409
7361 8486 9371
5th Prize Rs.100/-
1781 2621 3724 4065 4138 6699 6933
7563 8818 9022
6th Prize Rs.50/-
0008 1550 2530 4309 6270 7681 9115
0047 1747 2564 4429 6564 7768 9190
0068 1750 2646 4522 6636 7989 9197
0199 1824 2832 4615 6649 8045 9404
0302 1825 2958 4619 6825 8096 9472
0500 1920 3010 4755 6898 8127 9478
0596 1997 3137 4782 7085 8240 9487
0614 2176 3197 4946 7121 8241 9824
0739 2211 3272 4950 7239 8280 9900
0911 2303 3301 5326 7260 8338 9953
1056 2366 3556 5699 7295 8433
1076 2404 3557 5804 7423 8772
1297 2442 3559 5848 7533 8840
1526 2486 3656 6204 7543 8908
1534 2489 3927 6238 7559 8948

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:13/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 523295
2nd Prize Rs.7000/- 59276
3rd Prize Rs.3500/-
19790 21798 23644 55181 59723
60299 64298 76095 80005 85975
4th Prize Rs.200/-
0170 1053 1151 1910 4381 5554 5636
6778 7450 9802
5th Prize Rs.100/-
1525 1594 2091 5816 6163 7066 7280
7548 7854 8491
6th Prize Rs.50/-
0252 1303 2808 3941 5778 6824 8858
0262 1308 3099 3969 5815 6840 9068
0342 1346 3105 4255 5861 6863 9070
0422 1359 3141 4592 5887 7306 9120
0455 1406 3160 4603 5955 7440 9515
0487 1420 3263 4609 6000 7526 9603
0538 1575 3347 4662 6113 7575 9607
0586 1593 3389 4686 6175 7617 9638
0847 1686 3450 4874 6181 7796 9750
0925 1894 3557 5110 6235 8114 9895
1002 1980 3614 5148 6264 8217
1013 2069 3675 5299 6361 8289
1058 2387 3782 5394 6375 8424
1239 2418 3882 5395 6509 8772
1276 2433 3917 5490 6606 8814

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 728585
2nd Prize Rs.7000/- 30677
3rd Prize Rs.3500/-
13685 20382 47970 49020 67626
70599 80826 84156 87412 89601
4th Prize Rs.200/-
1677 4944 5397 5721 6249 6563 7790
9128 9205 9700
5th Prize Rs.100/-
1111 1411 2386 3782 5362 5461 5964
6209 9148 9429
6th Prize Rs.50/-
0065 1857 3272 4491 5822 7244 8741
0103 1878 3357 4526 5918 7254 8793
0276 1984 3396 4595 6052 7287 8794
0475 2051 3424 4656 6150 7469 8839
0876 2141 3542 4670 6291 7504 8845
0968 2359 3567 4690 6553 7517 8946
1099 2407 3568 4749 6584 7528 9014
1225 2532 3668 5275 6630 7570 9370
1281 2667 3689 5394 6641 7677 9715
1304 2975 4072 5457 6796 7888 9995
1656 2990 4110 5471 6899 7912
1659 3161 4167 5689 7121 8246
1794 3176 4385 5730 7155 8276
1821 3183 4452 5793 7189 8423
1824 3204 4475 5818 7238 8652

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:13/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 637297
2nd Prize Rs.7000/- 23869
3rd Prize Rs.3500/-
31088 31272 33020 46831 49205
62511 63344 66688 75797 97098
4th Prize Rs.200/-
2273 2389 2721 3766 4255 6330 7562
8301 9022 9693
5th Prize Rs.100/-
2489 3458 3829 4165 6373 6590 8011
8481 9047 9644
6th Prize Rs.50/-
0036 1534 3152 4936 5783 6990 8373
0051 1651 3215 5032 5874 7133 8668
0217 1683 3486 5102 5887 7176 8887
0226 1689 3640 5134 5953 7198 8958
0227 1817 3708 5207 6014 7329 9043
0472 1829 3882 5291 6090 7393 9121
0759 2110 4054 5361 6169 7447 9434
0994 2111 4119 5390 6172 7491 9602
1137 2274 4192 5399 6322 7691 9883
1171 2507 4210 5464 6350 7778 9967
1177 2532 4298 5525 6380 7895
1262 2794 4518 5668 6492 7967
1327 2858 4592 5732 6524 8074
1441 3086 4711 5747 6734 8229
1452 3089 4721 5752 6776 8292

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 645871
2nd Prize Rs.7000/- 58940
3rd Prize Rs.3500/-
03898 20159 23407 29768 39371
53497 55291 63419 68605 92157
4th Prize Rs.200/-
1083 1298 2495 4237 4592 5700 6097
6209 9113 9220
5th Prize Rs.100/-
2107 3088 4035 4254 4464 5971 6253
7292 8585 9496
6th Prize Rs.50/-
0392 1563 3130 4895 6335 8071 9260
0437 1566 3204 4902 6336 8175 9415
0493 1901 3228 4914 6386 8193 9487
0537 1953 3425 4985 6426 8279 9519
0548 2091 3436 5040 6448 8341 9759
0864 2103 3459 5058 6755 8361 9897
0918 2119 3594 5116 7012 8391 9918
0996 2145 3700 5227 7050 8399 9930
1020 2265 3832 5350 7078 8703 9938
1075 2359 4285 5663 7808 8911 9952
1407 2416 4297 5742 7937 8944
1455 2541 4415 5984 7958 9060
1492 2626 4509 6054 8033 9149
1528 2650 4631 6069 8053 9223
1542 2687 4792 6112 8060 9259

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:13/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 564788
2nd Prize Rs.7000/- 97832
3rd Prize Rs.3500/-
18937 29622 31738 42138 42624
53425 64163 75268 86280 97377
4th Prize Rs.200/-
0196 1048 2435 2761 3997 5135 5696
8888 8976 9654
5th Prize Rs.100/-
0425 1745 1935 2235 2677 2730 4762
5429 7938 9212
6th Prize Rs.50/-
0123 1409 2496 4305 5999 7408 9143
0323 1549 2723 4476 6031 7539 9157
0476 1615 2881 4490 6055 7659 9176
0739 1730 2955 4688 6175 8281 9295
0770 1881 3130 4884 6290 8438 9477
0921 1909 3387 5323 6506 8448 9532
0998 1943 3491 5341 6668 8450 9566
1045 2021 3518 5634 6746 8492 9604
1093 2024 3786 5735 6780 8713 9669
1110 2105 3829 5759 6806 8717 9817
1167 2156 3888 5771 6876 8734
1187 2286 3930 5813 7069 8740
1199 2326 4008 5836 7099 8747
1359 2348 4040 5968 7268 8769
1387 2471 4146 5986 7354 9077

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 863164
2nd Prize Rs.7000/- 85206
3rd Prize Rs.3500/-
17380 28635 39556 41275 52165
52432 63810 74308 85776 96320
4th Prize Rs.200/-
0803 1035 1511 2156 2509 2573 5548
7377 7824 8748
5th Prize Rs.100/-
0292 0468 2229 2950 3256 3439 4524
6452 6816 7337
6th Prize Rs.50/-
0175 1177 2787 5041 6718 7646 9173
0269 1237 2827 5315 6766 7810 9199
0319 1256 2875 5399 6824 7841 9206
0380 1272 2890 5405 6828 7970 9243
0555 1504 2941 5428 6876 8125 9373
0578 1658 3068 5744 6883 8161 9469
0618 2008 3072 5783 6931 8237 9715
0675 2051 3162 5985 7092 8771 9783
0756 2497 3587 6123 7096 8854 9835
0859 2555 3592 6160 7227 8871 9964
0913 2560 3728 6190 7357 8893
0960 2571 3935 6318 7401 8917
0977 2710 4402 6458 7449 8940
1082 2715 4558 6475 7601 9017
1137 2760 4907 6631 7619 9113

## వారం - వర్జ్యం

తేది : 14-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ రా.12.56, మూల.ఉ.9.46,
వ.ఉ.8.16-9.46, 2) సా.6.44-8.13,
దు.ఉ.10.10-10.55, 2) మ.2.37-3.22
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వారాఫలం

**మేషం :** ఈ రోజు భూమి కొనుగోలు మొదలైన విషయాలు సానుకూల పడతాయి.

**వృషభం :** కుటుంబ, ఆరోగ్య సమస్యలను అధిగమించ గలుగుతారు. వస్తు లాభాలు.

**మిథునం :** ఉపయుక్తం లేని అంశాలతో చర్చలు సాగుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**కర్కాటకం :** ఆత్మస్థైర్యం, ఉత్సాహం, చురుకుదనం కలిగి ఉంటారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది.

**కన్య :** చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు నేడు అధికమవుతారు. వాహన యోగం.

**తుల :** ఈరోజు కఠినమైన బాధ్యతలను కూడా విజయవంతంగా నిర్వహిస్తారు.

**వృశ్చికం :** కళ్లు అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి. ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తోంది.

**ధనుస్సు :** క్రయవిక్రయాలలో మెళకువలు పాటించండి. మధ్యవర్తిత్వం ద్వారా లబ్ధి పొందుతారు.

**మకరం :** ఈరోజు ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు.

**కుంభం :** నేడు ప్రధానంగా స్నేహసంబంధాలను వృద్ధి చేసు కోవడానికి ప్రాముఖ్యతనిస్తారు.

**మీనం :** అదేవిధంగా సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

# దర్యాప్తు బాధ్యత నాదే: స్పీకర్

**న్యూఢిల్లీ,డిసెంబరు 13:** పార్లమెం టు శీతాకాల సమావే శాలవేళ లోక్‌సభలో ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన ఘటనపై స్పీకర్ తీవ్రంగా పరిగణించారు. ఘటనపై సమగ్ర దరానయప్త జరిపిస్తామని, దానికి పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం సభ రెండు గంటలకు ప్రారంభం కాగానే ఎంపిలు ఈ అంశాన్ని లేవనె త్తాంతరు. భద్రతపై ఆందోళన వ్యక్తంచేసారు. దీనిపై చర్చించాలని పట్టుబట్టడంతో స్పీకర్‌వెంటనే స్పందిస్తూ లోక్‌సభ లోపల ఇద్దరు దుండగులు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి దగ్గ ఉన్న వస్తువులను స్వాధీనంచేసుకున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తుచేపడతా మని, ఆపూర్తి బాధ్యతకూడా నాదేనని స్పీకర్ వెల్లడించారు. నిందితులు వదిలింది కేవలం సాధారణ పొగమాత్రమేనని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దానిగురించి ఆందోళన అవసరం లేదని, నిందితులు వదిలిన గ్యాస్ ఏమిటన్న అంశంపైనే సమగ్ర విచారణజ రుపుతామన్నారు. సభ్యుల ఆందోళనలను పరిగణనలోనికి తీసుకుంటామని ఓం బిర్లావెల్లడించారు.

## భట్టికి ప్రజా భవన్ కేటాయింపు

≫ మధ్యాహ్నం కుటుంబసమేతంగా భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో అడుగుపెట్టనున్నట్లు సమాచారం. మరోవైపు ఎంసిహెచ్‌ఆర్‌డి భవ నం సువిశాల స్థలంలో ఉంది. అన్ని సౌకర్యా లు ఉండడంతో భద్రత పరంగా అనుకూలంగా ఉంది.ఈనేపథ్యంలో ఎంసిహెచ్‌ఆర్‌డి భవనా న్ని క్యాంపుకార్యాలయంకోసం చేస్తే బాగుంటు దన్న ఆలోచనలో సిఎం ఉన్నట్లు తెలిసింది.

## నిషేధిత భూములపై సర్వే

≫ అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నర్సి ంహాచార్యులతో కలిసి కాలి నడకన తిరిగిన సిఎం రేవంత్‌రెడ్డి అన్ని భవనాలను పరిశీలించారు. మొత్తం విస్తీర్ణం ఎంత? ఏఏ కట్టడాలు ఉన్నాయి. అందులో పురాతన భవనాలు ఏమి ఉన్నాయి. కొత్తగా నిర్మితమైనవి ఏమున్నాయి తదితర వివరాలను సిఎంకు అధికారులు వివరించారు. కలగూర గంపగా ఉన్న అసెంబ్లీ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని యోచిస్తున్న ముఖ్యమంత్రి,మంత్రులు స్థల పరిశీలన చేశారు. అసెంబ్లీ, మండలి రెండూ ఒకే చోట ఉండేటట్లు నిర్మాణాలు ఉండాలని, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలుసుకునేట్లు ఉండాలని అధికార యంత్రాంగం అటూ ఇటూ వెళ్లకుండా ఒకేచోట ఉండేట్లు నిర్మాణాలు ఉండాలని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం నర్సరీ ఉన్న ప్రాంతాన్ని పరిశీలన చేసిన సమయంలో అక్కడ ఉన్న ఆ నర్సరీని ముందు వైపునకు తరలించాలని ఆదేశించారు. ఇప్పుడున అసెంబ్లీ భవనం, మండలి భవనం ఈ రెండింటిని అలాగే హెరిటేజ్ భవనాలు మాదిరి ఉంచడంతో పాటు వాటికి మర్మతులు ఏవైనా ఉంటే చేయాలని సిఎం సూచించినట్లు సమాచారం. దీనిపై మరోమారు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే ఈ భేటీ ఉంటుందని బావిస్తున్నారు.

# సైబరాబాద్‌లో శాంతి భద్రతలకు ప్రాధాన్యత

### ప్రజలతో సత్సంబంధాలు... పారదర్శకంగా పోలీసుల విధులు...డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### కొత్త కొత్వాల్ అవినాష్ మొహంతి వెల్లడి



నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ మొహంతిని అభినందిస్తున్న బదిలీపై వెళ్లిన కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర.

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సైబరాబాద్‌లో శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని, ట్రాఫిక్ విషయంలో స్వతంత్ర ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని కొత్త పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి అన్నారు. ప్రజలతో పోలీసులు నిరంతరం సత్సంబంధాలు కలిగేలా చూస్తామని, ఇదే సమయంలో పోలీసు విధులు పారదర్శకంగా వుండేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామ ని ఆయన హెచ్చరించారు. గచ్చిబౌలిలోని కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఉదయం అవినాష్ మొహంతి నూతన పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన స్టీఫెన్ రవీంద్ర కొత్త కమిషనర్ అవినాష్ మొహంతిని అభినందించారు. అనంతరం కొత్త కమిషనర్ అవినాష్ మొహంతి మీడియాతో మాట్లాడుతూ సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా వుందని అన్నారు తాను గతంలో ట్రాఫిక్ డిసిపిగా పనిచేయగా ప్రస్తుం అదనపు పోలీసు కమిషనర్‌గా వుండడంతో సైబరాబాద్ గురించి తనకు చాలామేరకు విషయాలు తెలుసునని ఆయన తెలిపారు. సైబరాబాద్ భౌగోళికంగా పెద్ద కమిషనరేట్‌గా పే రుందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల కలయికతో వుందని, ఇక్కడ పోలీసుల విధి నిర్వహణ అనేక సవాళ్లతో కూడుకున్నదని ఆయన తెలిపారు. అయినప్పటికీ విధి నిర్వ హణలో ఎక్కడా రాజీ లేకుండా పనిచేస్తామని ఆయన తెలిపారు. సైబరాబాద్‌లో వున్న అనేక సమస్యలలో వైట్ కాలర్ నేరాలతో పాటు డ్రగ్స్ దందాలు ముఖ్యమైనవని అవినాష్ మొహంతి తెలిపారు. వైట్ కాలర్ నేరాలు, డ్రగ్స్ దందాలను సాగనివ్వబోమని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వుండాలని నిశ్చయించింది ని ఆయన తెలిపారు. డ్రగ్స్ దందాలో ఎంతటి వారున్నా ఉపేక్షించబోమని ఆయన తేల్చిచెప్పారు. వైట్ కాలర్ నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమ లు చేస్తామని, ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో ప్రజలు కూడా చైతన్యంగా వుండాలని ఆయన కోరారు. సైబరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా వుందని, దీని నివారణకు స్వతంత్ర ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు. సైబరాబాద్‌లో చట్టాన్ని పక్కాగా అమలు చేస్తామని అందరికీ ఒకే న్యాయం వుండేలా చూస్తామని అవినాష్ మొహంతి తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొత్త కొత్వాల్ అవినాష్ మొహంతి కమిషనరేట్‌లోని అన్ని విభాగాల డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులతో భేటీ అయి విధుల నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు. పోలీసులు విధి నిర్వహణ క్షేత్రస్థాయి నుంచి పక్కాగా అవినీతికి దూరంగా వుండాలని కమిషనర్ ఆదేశించారు. పోలీసులపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయా జోన్ల డిసిపిలు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకుల కాలేజీ ప్రిన్సిపల్‌పై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన గురుకుల కాలేజీ ప్రిన్సిపల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసింది. తెలంగాణలోని ముథోల్ సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజ్ ప్రిన్సిపల్‌ను సస్పెన్షన్ చేసింది. ప్రిన్సిపల్ రఫీఉద్దీన్ తమతో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని కాలేజీలో పని చేస్తున్న లెక్చరర్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా తమను పరుష పదజాలంతో దూషిస్తూ మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన వీరంతా నిరసన తెలిపారు. గతంలో పనిచేసిన చోట ఇదే తరహాలో వ్యవహరించడంతో అక్కడ సస్పెన్షన్‌కు గురై ముథోల్‌కు వచ్చినా ఇక్కడ కూడా అదే తీరును కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తీరుపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ప్రిన్సిపల్ రఫీ ఉద్దీన్‌ను సస్పెండ్ చేశారు.

## నేడు 9 మంది మంత్రుల బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సచివాలయంలో ఒకే రోజు తొమ్మిది మంది మంత్రులు బాధ్యతలు చేపట్టనున్నారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన 11మంది మంత్రుల్లో ఇద్దరు మాత్రమే సచివాలయంలో తమకు కేటాయించిన ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన వారు ఈ నెల 14వ తేదీన సచివాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రమే వారి ఛాంబర్లలో బాధ్యతలు చేపట్టారు. మిగిలిన మంత్రులు గురువారం బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్త సమయాన్ని ఖరారు చేసుకున్నారు. ఈ మంత్రులంతా ఉదయం 7 గంటల నుండి 10 గంటల మధ్యలో లాంఛనంగా తమకు కేటాయించిన ఛాంబర్లలోకి ప్రవేశించనున్నారు. ఇప్పటి వరకూ సమీక్షా సమావేశాల్లో పాల్గొన్నప్పటికీ అధికారికంగా వారి ఛాంబర్లలో ప్రవేశించ లేదు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అక్కడ నుండి నేరుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మంత్రుల ఛాంబర్ల ప్రవేశ ద్వారాలకు పూలమాలు అలంకరించి ముస్తాబు చేశారు. మంత్రుల పేర్లతో నేమ్ బోర్డులు సైతం అమర్చారు.

# నేరాల నివారణకు పటిష్ట ప్రణాళిక: రాచకొండ కొత్త కొత్వాల్ సుధీర్‌బాబు వెల్లడి



రాచకొండ పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్‌బాబును అభినందిస్తున్న జాయింట్ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి.

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాచకొండ కమిషనర్‌గా గొట్టె సుధీర్ బాబు బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. నేరెడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో జరిగి న కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డిఎస్ చౌహాన్‌ను సర్కారు బదిలీ చేయడం తెలిసిం దే. చౌహాన్ బుధవారం ఉదయం అదనపు కమిషనర్ తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించి డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయగా మధ్యాహ్నం వేళ కొత్త కమిషనర్ సు ధీర్ బాబు పదవీ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి రాచకొండ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామ ని ఆయన తెలిపారు. మహిళల రక్షణ, నేరాల నివారణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. భౌగోళికంగా భిన్న ప్రాంతాల కలయికతో వున్న రాచకొం డలో ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగానే వుందని, దీనిని చక్కదిద్దేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళతామని సుధీర్ బాబు తెలిపారు. నేరాల నివారణకు టెక్నాలజీని వాడడంతో పాటు సిబ్బందికి మరింత తర్ఫీదునిచ్చి మెరుగైన ఫలితాలను రాబడతామని ఆయన అన్నారు. ఇందుకోసం పటిష్టమైన ప్రణాళికను అమలు చేస్తా మని ఆయన తెలిపారు. డ్రగ్స్‌ను రాచకొండ పరిధిలో సమూలంగా రూపుమాపడమే తమ ధ్యేయమని, ఈ విషయంలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళతా మని ఆయన తెలిపారు. ట్రాఫిక్ విషయంలో అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పోలీసులతో సమన్వయంగా మెలిగి మంచి ఫలితాలను అందుకుంటామని ఆయన వెల్లడించారు. మహిళల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పుడున్న షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలను మరింత అభివృద్ధి చేస్తామని సుధీర్ బాబు తెలిపారు. సైబర్ నేరాల నివారణకు సమిష్టిగా కృషి చేస్తామని, ఈ విషయంలో తమకు ప్రజల సహకారం కావాలని ఆయన కోరారు. ప్రజలు కూడా సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. తాను గతంలో రాచకొండలో జాయింట్ కమిషనర్‌గా, అదనపు కమిషనర్‌గా పనిచేయడంతో ఇక్కడి పరిస్థితులపై తనకు అవగాహన వుందని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై ధైర్యంగా పో లీసులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన కోరారు. ప్రజల కోసం పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ లో అవసరం అయితే విశ్రాంత పోలీసు అధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కమిషనరేట్ పరిధి లోని డిసిపిలు, ఎసిపిలతో కమిషనర్ సుధీర్ బాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి విధుల నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు.

## సోనియా,రాహుల్‌ను కలిసిన మంత్రి ఉత్తమ్ దంపతులు

### ఎంపి పదవికి రాజీనామా

**హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి ఢిల్లీకి వెళ్ళినారు. దంపతులు ఇరువురు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని, రాహుల్‌గాంధీని బుధవారం మర్యాదపూర్వకంగా ఢిల్లీలోని 10జనపథ్‌లో కలిశారు. అనంతరం అక్కడి నుంచి పార్లమెంట్‌కు వెళ్ళి ఎంపి పదవికి రాజీనామా ఇచ్చారు. తన రాజీనామా లేఖను ఫార్మెట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. ఎక్స్ ఖాతాలో రాజీనామాలేఖను షేర్ చేశారు. లోక్‌సభలో నల్లగొండ ఎంపిగా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఆయన హుజుర్‌నగర్ శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. తరువాత ఆయన నీటిపారుదల శాఖ మంత్రిగా ఆయన పదవికి రాజీనామాచేశారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### సీఎంకు మెయిల్ పంపిన మాజీ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంస్థ అధికారులకు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మెయిల్ పంపినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. అరకొర పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులతో పాటు, ఆరోగ్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అందులో పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఉచిత, అపరిమిత, అవాంతరాలు లేని వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపింది. ప్రస్తుతం కొత్తగూడెం, గోదావరిఖని, భూపాలపల్లి, మందమర్రిలో సింగరేణి డిస్పెనర్స రీల నుండి హైదరాబద్‌తో సహా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చి మందులు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొంది. అలాగే రిటైర్డ్ బొడ్గు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్య విధానాన్ని రూపొందించాలని సూచించింది. రిటైర్డ్ ఉద్యోగులు దాదాపు రెండు వేల మంది వెయ్యి లోపు పెన్షన్ పొందుతున్నారని, దీన్ని పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సంఘం అధ్యక్షులు రాంచందర్‌రావు కోరారు.

# పార్లమెంట్‌లో దుండగుల దాడితో సచివాలయం, అసెంబ్లీ భద్రతపై దృష్టి సారించిన పోలీసు శాఖ

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగానే బుధవారం మధ్యాహ్నం దుండగులు దాడికి పాల్పడి స్మోక్ బాంబులు వి సిరిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా దీని తరువాత సచివాలయం, అసెంబ్లీ భద్రతపై పోలీసు శాఖ ఒక్కసారిగా దృష్టి సారించింది. వాస్తవానికి సచివాలయం , అసెంబ్లీ వద్ద పోలీసు భద్రత భారీగానే వున్నా ఇంతకన్నా పటిష్ట భద్రత వున్న పార్లమెంట్‌లో ఇద్దరు దుండగులు ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుంచి వెల్‌లోకి దూకడ ంతో పాటు స్మోక్ బాంబులు వేయడం, నినాదాలు చేయడం, ఇదే సమయంలో పార్లమెంట్ ఆవరణలో మరో ఇద్దరు కూడా స్మోక్ బాంబులు వేయడం సంచలనం రేపిం ది. పార్లమెంట్‌పై దాడి ఘటన తరువాత రాష్ట్ర పోలీసు శాఖ ఒక్కసారిగా అప్రమత్తమయ్యింది.

రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరడంతో పాటు శాసనసభ సమావేశాలు జరుగుతుండడం తెలిసిందే. అసెంబ్లీ సమావేశాలకు ఇప్పటికే భద్రతను ఏర్పాటు చేయడం వి దితమే. భద్రతలో భాగంగా సాయుధ పోలీసులతో పాటు క్యూఆర్‌టి బలగాలను రంగంలో దించారు. అయితే అసెంబ్లీలో గతంలో అనేకమార్లు రాజకీయ పార్టీల నాయ కులు, కుల సంఘాల ప్రతినిధులు శాసనసభ సమావేశాల సమయంలో దాడిచేయడం, లోపలికి దూసుకు రావడం వంటివి జరిగాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎంగా వున్న సమయంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు అసెంబ్లీలో దూసుకువచ్చి ఏకంగా భవనం పైకి ఎక్కి కొన్ని గంటల పాటు హాల్‌చల్ చేయడం అప్పట్లో తీవ్ర సంచలనం రే పింది. దీని తరువాత అసెంబ్లీ భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతో ప్రస్తుతం ఆందోళనకారులు లోపలికి దూసుకు రావడం వంటివి నిలిచి పోయాయి. అయితే పా ర్లమెంట్ హాల్‌లో బుధవారం జరిగిన ఘటన రాష్ట్ర పోలీసు శాఖను అప్రమత్తం చేసింది. నిరంతరం భారీ భద్రత మూడంచల రక్షణ వ్యవస్థ వున్న పార్లమెంట్ భవనం లోపలికి ఇద్దరు దుండగులు రావడం అక్కడి భద్రత వైఫల్యాన్ని ఎత్తి చూపింది. దీంతో అసెంబ్లీలో భద్రతా పరంగా వున్న లొసుగులపై పోలీసులు దృష్టి సారించారు. భ ద్రత వున్నా కూడా ఎక్కడి నుంచి అయినా అసెంబ్లీ లోపలికి ఎవరైనా వచ్చే అవకాశం వుందా...? అనే దానిపై పోలీసులు దృష్టి సారించారు. ఒకవేళ అటువంటి ప్రాం తాలు ఏవైనా వుంటే అక్కడ మరింత భద్రతను ఏర్పాటు చేసేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ ప్రాంగణంతో పాటు క్యాన్‌టీన్ వైపు నుంచి రాక పోకలు వున్న మార్గాల వద్ద భద్రతను మరింత పెంచారు. ఇక్కడ అసెంబ్లీకి వున్న గేట్ల వద్ద మరింత భద్రతను పెంచేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావే శాలు జరుగుతున్నందున అదనపు భద్రతను వెంటనే అమలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అసెంబ్లీ విషయం ఇలావుంటే సచివాలయం వద్ద కూడా భద్ర తాపరంగా వున్న లొసుగులపై పోలీసు శాఖ దృష్టి సారించింది. అసెంబ్లీకి మూడు మార్గాలు వుండగా మూడింటి వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. ఒకవేళ ఇతర ప్రాంతా ల నుంచి ఎవరైనా వెళ్లే అవకాశం వుందా...? అనే దానిపైనా పోలీసు అధికారులు దృష్టి సారించారు.

# గత పాలకుల నిధుల కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

### జిల్లాలో పెండిగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌కు నిధులు కేటాయించి పూర్తి చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సన్మానిస్తున్న దృశ్యం

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** గత పది సంవత్సరాలలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి సమగ్రమైన విచారణ జరిపించాలని రాష్ట్రంలో ప్రజలు కోరుకునే పాలన కోసం కమ్యూనిస్టుల వాణి అసెంబ్లీలో వినిపిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలు పొందిన సాంబశివరావు నల్లగొండ సిపిఐ జిల్లా కార్యాల యంలో జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం నిర్వ హించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన స్వేచ్ఛ, వాయువులు పీల్చుకునే విధంగా సంతోషంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కనబడని నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని ఆవేదనవ్యక్తం చేశారు. నీళ్ళు, నిధులు,దారి మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలు అయిన సింగరేణి, విద్యుత్, ఆర్టీసి సంస్థలను పూర్తిగా నష్టాలలోకి నెట్టి వాటిపై వచ్చిన లాభాలను దారి మళ్ళించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించాలని వాటికి తమ సహకారం ఉంటుందన్నారు. నల్లగొండ జిల్లాలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత 2005 వైఎస్‌ఆర్ హయాంలో శంకుస్థాపన చేసిన ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ 80శాతం పూర్తి చేయడానికి గత కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తక్షణమే ఎస్‌ఎల్‌బిసి పూర్తి కోసం ప్రభుత్వం రూ. 2వేల కోట్లు నిధులు కేటాయించాలని అందుకోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కృషి చేయాలని కోరారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కూనంనేని శాలువాలు, బొకెలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి,లొడంగి శ్రవణ్‌కుమార్, నాయకులు ఉజ్జని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, పబ్బు వీరస్వామి, బొలుగూరి నరసింహ, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి. వెంకటేశ్వర్లు, ఆర్.అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, బి. వెంకటరమణ,గిరి, రాము, ప్రజాసంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సర్వీసులకు వెళ్లే ప్రయత్నంలో స్మితా సబర్వాల్

### రాష్ట్రప్రభుత్వ అనుమతిపై అనిశ్చితి

### కొత్త సవాళ్లకు ఎప్పుడూ సిద్ధం

### సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్



**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** కేంద్ర సర్వీసులకు వెళ్ళేందుకు స్మితాసభర్వాల్ ప్రయత్నం చేస్తుండటతో తెలంగాణ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. సాగునీటిపారుదల ముఖ్యకార్యదర్శిగా సిఎంవో ఇంచార్జీగా ఆమె గత ప్రభుత్వంలో వ్యవహరించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగమైన మేడిగడ్డ కుంగడం, సర్వసతి బ్యారేజికి బుంగపడటంతో కొత్తగా వచ్చిన ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై సమగ్రవిచారణ చేసందుకు కసరత్తు మొదలు పెట్టింది. ముఖ్యమంత్రి కార్యాలయం అధి కారిణిగా స్మితాసబర్వాల్ హెలికాప్టర్‌లో తిరుగుతూ నిర్మాణంలో వుండే ప్రాజెక్టులను పర్యవేక్షించేవారు. గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతిలో పాలకులకు, ఆనాటి అధికార యంత్రాగంకు పాత్ర వుందని తీవ్రంగా జనంలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో స్మితాస బర్వాల్‌కు కేంద్ర సర్వీసులకు వెళ్ళడానికి రాష్ట్రప్రభుత్వం నిరభ్యంతర ధృవీకరణచేస్తుందా అనే అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ఎదురయ్యే సవాళ్లకు ఎల్లప్పుడూ తాను సిద్ధంగా ఉంటాని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్యాలయ సీనియర్ అధికారిణి నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి స్మితాసభర్వాల్ వెల్లడించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్)లో బుధవారం ఆమె చేసిన ట్విట్ చర్చనీయాంశమైంది. ఎంత ముందుకు వెళ్లామో కొన్ని చిత్రాలు గుర్తు చేస్తాయని పోస్ట్ చేశారు. ఓ యువతి తన అభిమతానికి అను గుణంగా ఎన్నో ఎత్తుపల్లాలను అధిగమిస్తూ 23 ఏళ్లుగా ప్రయాణం సాగిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇన్నాళ్లూ తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపిన స్మితాసభర్వాల్ కొత్త సవాళ్లకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పోస్ట్ చేశారు. మరోపక్క కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లాలని ఉద్దేశ్యంతో సిత్మాసభర్వాల్ ఉన్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రానికి దరఖాస్తు కూడా చేసుకున్నట్లు సమాచారం. కాగా కేసీఆర్ హయంలో సీఎం కార్యాలయ కార్యదర్శిగా నియమితులైన మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా గుర్తింపు పొం దారు. 2001 బ్యాచ్‌కు చెందిన ఏఎస్ అధికారిణి స్మితాసభర్వాల్ తెలంగాణ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య (మిషన్ భగీరథ) విభాగానికి సంబంధించి బాధ్యతలు నిర్వర్తించారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నేపథ్యంలో ఆమె మర్యాద పూర్వకంగా కూడా సీఎం రేవం త్‌రెడ్డి, ఇతర మంత్రులెవరినీ మర్యాదపూర్వకంగా కూడా కలవకపోవడం ప్రస్తుతం అధికారవర్గాల్లో పెద్ద టాక్ అయింది. ఈ పరిస్థితుల్లో తాజాగా ఆమె

## పంటల సాగులో అత్యాధునిక విధానాలు

### వ్యవసాయ మంత్రి నాగేశ్వర రావు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** పంటల సాగులో అత్యాధునిక విధానాలను అలవరుచుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. తద్వారా రైతులకు లబ్ది చేకూర్చేలా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో బుధవారం వ్యవసాయ అనుబంధ శాఖలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీని తట్టుకు నేలా సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. వ్యవసాయ కార్పొరేషన్లు రైతుల కు సమర్ధవంతమైన సేవలు అందించాలన్నారు. వ్యాపార దృక్పధంతో పని చేయకుండా రైతులకు ఉపయోగపడే విధంగా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. కేంద్రం అందించే పధకాలను సక్రమైన పద్దతుల్లో అమలు చేసే బాధ్యతను కార్పొరేషన్లు తీసుకోవాలన్నారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని వెల్లడించారు. రైతులకు నష్టం జరిగే విధానాలకు స్వస్తి పలకాలని తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యాన శాఖ భూములను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేటు కంపెనీలకు అబ్దిచేకూర్చేలా యంత్రాలు, ఎరువులను ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆయిల్‌ఫెడ్, హాకా, ఆగ్రో, మార్క్‌ఫెడ్ తదితర కార్పొ రేషన్లకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## రుణ మాఫీల పట్ల అప్రమత్తంగా ఉండండి

### రిజర్వ్ బ్యాంక్ హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రుణ మాఫీ ప్రచారాలపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. వివిధ రుణాలను మాఫీ చేస్తామంటున్న ప్రకటనలు చేస్తున్న వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిం చింది. రుణ మాఫీని ఆఫర్ చేస్తూ రుణ గ్రహీతలను తప్పుదోవ పట్టించే కొన్ని సంస్థలు, రాజకీయ పార్టీలు ప్రకటనలను గుర్తించిన క్రమంలో ఈ మేరకు ప్రజలను హెచ్చరిస్తూ దీనికి సంబంధించి తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత రోజుల్లో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నా తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు, డ్వాక్రా వంటి మహిళా సంఘాల రుణాలను మాఫీ చేస్తామంటూ పలువురు హామీలు ఇస్తున్నారు. ఇటువంటి రుణ మాఫీల హామీ ప్రకటనలపై అప్రమత్తంగా వ్యవహరిచాల్సి న అవసరం ఉందని నొక్కి చెప్పింది.

అలాంటి సంస్థలు ప్రింట్ మీడియాతో పాటు, సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ లో ఇలాంటి అనేక ప్రచారాలు చేస్తున్నాయి. ఎలాంటి అధికారిక గుర్తింపు లేకుండానే రుణ మాఫీ సర్టిఫికెట్లను జారీ చేస్తూ సర్వీస్ చార్జీలు లేదా లీగల్ ఫీజులను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు రుణ మాఫీలపై తపువన దోవ పట్టించేలా దుష్ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించింది. ఇటువంటి ప్రకటనలు బ్యాంకుల రుణ వసూలు ప్రక్రియను బలహీన వరుస్తున్నాయని పేర్కొంది.అంతేకాకుండా డిపాజిటర్లపైనా ఆ ప్రభావం పడుతుందని తెలిపింది. ప్రచారాలను నమ్మి మోసపోవద్దని సూచించింది. తప్పుదోవ పట్టించే ప్రచారాల ఉచ్చులో పడి పోవద్దని పేర్కొంది.

## రెండు రోజుల పాటు పెరగనున్న చలి తీవ్రత

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** కింది స్థాయి గాలులు తూర్పు, ఈశాన్య దిశ నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. తాజాగా రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ప్రకటించింది. రెండు, మూడు రోజుల పాటు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వెల్లడించింది. తదుపరి చలి సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని చెప్పింది. మళ్లీ ఈ నెల చివరి వారం నుండి చలి తీవ్రత పెరుగుతుందని, ఆ సమయంలో మరింత శీతల గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేశారు. రాత్రి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ తక్కువగా నమోదవుతోందని తెలిపారు. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో రాత్రి వేళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 నుండి 13 డిగ్రీల మధ్యలో ఉంటున్నాయని వివరించారు.

## ఎన్నికల ప్రణాళికలో న్యాయవాదులకు ఇచ్చిన హామీల అమలుపై సిఎంతో చర్చించండి

### కోదండరాంకు అడ్వకేట్ జేఏసి వినతి

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో న్యాయవాదులకు ఇచ్చిన హామీల అమలు అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ జనసమితి (టిజేఎస్ ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు తెలంగాణ అడ్వకేట్ జేఏసి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు జేఏసి కన్వీనర్ బి కొండారెడ్డి అధ్వర్యంలో న్యాయవాదుల బృందం బుధవారం కోదండరాంను కలిసి వినతిపత్రం సమర్పించింది. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం, జూనియర్ న్యాయవాదులకు రూ. 5 వేలు గౌరవ వేతనం, యువన్యాయవాదులకు ప్రత్యేన శిక్షణ, అడ్వకేట్ స నిధికి ఏటా రూ.100 కోట్లు, రూ.5 లక్షల బీమా, జీపీ, ఎజిపి, పిపి ఇతర పోస్టుల్లో ఎస్సి,ఎస్టి, బిసి న్యాయవాదులకు ప్రాధాన్యత, సెక్షన్ 41 సిఆర్‌పిసికి సవరణలు ప్రతిపాదించాలని కేంద్రానికి విన్నవించడం, అర్హులైన న్యాయవా దులకు ఇండ్ల స్థలాల కేటాయింపు డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టేలా ఒత్తిడి తీసుకురా వాలని కోదండరాంను కోరారు. కోదండరాంను కలిసిన వారిలో న్యాయవాదులు సరికొండ ప్రసాద్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 19న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 18న విఐపి బ్రేక్ సిఫార్సులేఖలు తీసుకోరు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్య క్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞం లా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు.అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్త యిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. 19న కోయిల్ ఆళ్వారు తిరు మంజనం సందర్భంగా 18వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు తీసుకోరు.

## శ్రీవారి సేవలో విశ్వవల్లభతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేం కటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి సోడే వాదిరాజ మఠం పీఠాధిపతి విశ్వవల్లభతీర్థ స్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.


సగటు మనిషికి తనకు మించిన ఉన్నతిని గురించి తెలియదు. ప్రతిభ గలవాడు మేధావిని క్షణాలలో గుర్తిస్తాడు.

-సర్ ఆర్థర్ కొనాల్ డోలీ

# మృత్యుపాశాలుగా మూఢనమ్మకాలు

అన్ని తెలిసిన వాడు అమావాస్యరోజు చనిపోతే ఏమీ తెలియనివాడు ఏకాదశి రోజు చనిపోయాడన్నట్టుగా ఉంది. ఒకపక్క సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో అభివృద్ధి చెందుతున్నా మరొక పక్క సైన్స్ విజ్ఞానం రోజురోజుకు పురోగాభివృద్ధివైపు పరుగులీడుతున్నా ఇంకొకపక్క మూఢనమ్మకాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తుండడం అత్యంత దురదృష్టకరం. అందులోనూ ఏమీ తెలియని అమాయకులు ఈ మూఢనమ్మకాల్లో మునిగిపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అంతోఇంతో చదువుకున్నవారు, లోకజ్ఞానం ఉన్నవారు, నగరాలకు, పట్టణాలకు చేరువలో నివాసాలు ఉంటున్నవారు సైతం ఈ మూఢనమ్మకాలతో ఆర్థికంగా నష్టపోవడమే కాదు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారు. తరచుగా జరుగుతున్న సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణలో నాగర్‌కర్నూలులో తాంత్రిక పూజలతో గుప్తనిధుల జాడ చూపిస్తానని నమ్మించి ఏకంగా పదకొండు మంది అమాయక ప్రజలను హత్యచేశాడనే ఆరోపణలపై నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నాగర్‌కర్నూలు పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నివాసం ఉంటున్న సత్యనారాయణ అలియాస్ సత్యం అనే వ్యక్తి కుటుంబ వారసత్వంగా వచ్చిన పాము, తేలు మంత్రాలను వేస్తూ కాలం గడుపుతున్నాడు. అయితే ఇటీవల తాంత్రిక పూజలతో గుప్త నిధులు వెలికితీస్తామని అమాయక ప్రజలను నమ్మించి వారి నుంచి డబ్బులు తీసుకోవడం, వారి ఆస్తులను తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం మొదలుపెట్టాడు. బాధితుడు తన సొమ్మును తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తే క్షుద్రపూజలు చేస్తానని నమ్మబలికి దూరప్రాంతాలకు తీసుకువెళ్లి విషరసాయనాలు, జిల్లేడుపాలతో కలిపిన పానియాన్ని తీర్థం పేరిట ఇచ్చేవాడు. వారు అపస్మాకర స్థితికి చేరుకోగానే బండరాయితో తలపై కొట్టి చంపేశేవాడు. ఇలా 2020నుంచి ఎనిమిది కేసుల్లో పదకొండు మందిని హత్యచేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఒక మహిళా ఫిర్యాదుతో పోలీసులు తీగ లాగితే మొత్తం కేసులు బయటకువచ్చాయి. భూతవైద్యం పేరుతో తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. మొన్న ఆ మధ్య రాయలసీమలోని ఒక జిల్లాలో నరబలి ఇచ్చిన సంఘటన కూడా వెలుగుచూసింది. తమ వ్యతిరేకులను మానసికంగా, శారీరకంగా ఇబ్బందిపెట్టేందుకు కొందరు చేతబడి, బాణామతి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు చేస్తున్నారు. గ్రామాల్లో విషజ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇలాంటి క్షుద్రపూజలు, జంతుబలులు, నరబలులు ఇస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. కొన్నిసార్లు కొందరు చేతబడి చేయడం వల్లనే తమ కుటుంబాలకు, గ్రామాలకు నష్టం జరుగుతున్నదనే అపోహతో, ఆరోపణలతో దాడులు చేసి సజీవదహనం చేసిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. కొందరు బంగారం భూమిలో ఉందంటూ క్షుద్రపూజలుచేసి నరబలులు ఇస్తే ఆ నిధులు దక్కించుకోవచ్చునన్న భ్రమతో అన్నెంపున్నెం ఎరుగని చిన్నపిల్లలను బలి ఇచ్చిన సంఘటనలు నగరాల్లో కూడా చోటు చేసుకున్నాయి. ఉభయ రాష్ట్రాలతోపాటు బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రపూజలు దశాబ్దాల తరబడి వేళ్లూనుకుపోయాయి. అధికశాతం బలైపోతున్నవారిలో మహిళలే ఉన్నారు. కేవలం జార్ఖండ్‌లోనే 2013లో చేతబడులు చేశారనే అనుమానంతో దాదాపు అరవై మందిని చంపారు. ఇక మహారాష్ట్ర విదర్భప్రాంతంలో పదకొండు మంది చిన్నారులను బలిస్తే సంతానప్రాప్తికలుగుతుందని ఒకస్వామిజీ సలహామేరకు ఒక జంట అత్యంత కిరాతకంగా మారి అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టన పెట్టుకున్నారు. ఆ తర్వాత పోలీసుల దృష్టికి వెళ్లడం, వారికి సంకెళ్లు వేయడంతో అక్కడికి అది ఆగిపోయింది. దేశవ్యాప్తంగా వెలుగుచూడని, పోలీసుల దృష్టికి రాని కేసులు ఎన్నో ఉన్నాయి. జరగాల్సిన నష్టం జరిగింది. పోయినవారు తిరిగిరారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తేవారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు చెప్పలేక, కోర్టుల చుట్టూ తిరగలేక కొత్త ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందేమోనన్న భయంతో పోలీసుస్టేషన్ మెట్లెక్కడానికి భయపడుతున్నారు. ప్రభుత్వమేకాదు సమాజం, మేధావులు అందరూ ఈ సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోఒక మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరని చెప్పొచ్చు. కోరికలు పెరిగేకొద్దీ మనశ్శాంతి కరవుకాకతప్పదు. వారివారి స్థాయినిబట్టి, అవసరాన్ని బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో కోరికలతో, వ్యధలతో మనశ్శాంతికరవైన పరిస్థితుల్లోఆధ్యాత్మికం, భక్తి, ముఖ్యంగా స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమ సమస్యలకు పరిష్కారం కొంతవరకైనా లభిస్తుందని ఆశతో స్వామిజీలు, బాబాలను ఆశ్రయిస్తున్నారు. భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామిజీలు, గురువుల పాత్ర మహోన్నతమైనది. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలుకూడా మొలకెత్తడం మనగ్రహచారం. కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరోపేరుతోనో చేయరాని పనులుచేస్తున్నారు. అలాంటివారు చేసే వికృతచేష్టలతో అమాయక ప్రజల ప్రాణంమీదకు తెస్తున్నారు. ఇలాంటికార్యక్రమాలనుచేస్తున్న వారిని ముందుగానే పసిగట్టి పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే చట్టానికి కూడా పదును పెట్టాలి.

చేతనైతే ఇతరుల కంటే ఎక్కువ మేధావిగా ఉండు. కాని ఆ సంగతి ఎవ్వరికీ చెప్పకు.



చెస్టర్ ఫీల్డ్

సులభంగా ఉన్న విషయాలను క్లిష్టంగా మార్చగలిగిన వాడే విద్యావేత్త.



ఆర్.డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### మహాలక్ష్మితో మహిళల ఆనందం

**తెలంగాణ** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పేరిట ఆర్టీసీబస్సులలోమహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈ సౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయం రావడం లేదని ఆర్టీసీ బస్సులను రద్దుచేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలాఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయాణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

-కీర్తన, హైదరాబాద్

### ప్రజాస్వామ్య పునరుద్ధరణ

**కాశ్మీర్** విషయంలో సుప్రీం సముచితమైన తీర్పు ఇచ్చింది. అయితే75యేళ్లభారత స్వాతంత్రఅధ్యాయంలో చాలావరకు కాశ్మీర్ అస్థిరతను హింసను ఎదుర్కొన్నది. అయితే ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఆర్టికల్ 370 అనేది కాశ్మీర్‌కి సంబంధించిన రాజ్యాంగ పరిషత్తు అమలులో ఉన్నప్పుడుఅవిమాత్రమే అనిగుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు ఆర్టికల్ 370అనేది ఎరత వరకు అవసరం అనేప్రశ్న ప్రభుత్వాలు అనుసరించిన ఊగి సలాట విధానాల వల్లనే కాశ్మీర్ ప్రజలు అస్థిరతనుద్వేషం భావనను కలిగిఉన్నారు. అయితే ఇప్పుడు అక్కడ జరగవలసింది ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌర పరిపాలన, ఉపాధి అంతేకాదు ప్రకృతిని హరించని అభివృద్ధి.

-భారత అవినాష్, జనగామా

### రాజకీయాల్లో అభిమానం చాలదు

**పవన్ కల్యాణ్** సొంత రాష్ట్రంలో సొంత ఊళ్లో ఘోరంగా ఓడారు. అక్కడ చాలక తెలంగాణకు వచ్చి ఇక్కడా పోటీ చేశారు. ఇక్కడ అలాంటి పరాజయమే ఎదురైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పవన్ కల్యాణ్‌కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. హీరో ఇమేజ్ ఉంది. యువతకు ఆయన అంటే విపరీతమైన క్రేజ్. అయినా ఇవేమీ ఆయనను రాజకీయాల్లో హీరోగా నిలబట్టలేకపోయాయి.

-మిథునం, హైదరాబాద్

### తీర్పు సబబే

**జమ్మూకాశ్మీర్,** భారతదేశ స్వాతంత్ర్యం నుండి అనుభవించిన 370 ప్రకరణ, 2019 ఆగస్టు 5నాడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో చనిపోయిన తదుపరి ప్రతిపక్షాలు చుట్టూ చేరి తిరిగి జీవం పోస్తుందనే నమ్మకంతో ఉండినప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో 11/12 నాడు అంతిమ సంస్కారాలు జరిగాయి. అటు జమ్మూకాశ్మీర్ నాయకులు ఇటు దేశ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి జమ్మూకాశ్మీర్‌ను దేశ రాష్ట్రాల ప్రజలకు దూరం చేయడానికి పూనుకున్నాయి. భారతదేశ ప్రగతి, అభివృద్ధి పథకాలు 370 ద్వారా కాశ్మీర్ ప్రజలకు అందకుండా దేశ ప్రజలకు దూరం చేసి వారిని ఒంటరిని చేయాలని, పాకిస్థాన్‌తో కలిసి మెలిసి ఉండాలని ఇన్నాళ్లు ప్రతిపక్షాలు వేర్పాటువాదులు కృషి చేస్తూ వచ్చారు. దీనివల్ల నష్టపోయేదీ పార్టీలు కాదు కానీ స్థానిక ప్రజలే. అంతేకాకుండా ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి సాధించుకొని అఖండ కాశ్మీర్‌గా మార్చుకోవాలి. దానిని మోడీ ప్రభుత్వం తప్ప ఎవరికీ సాధ్యంకాదు అని ప్రజల భావం.

-డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, నల్గొండజిల్లా

### రైతులను ఆదుకోవాలి

**ఇటీవల** సంభవించిన మిచౌంగ్ తుఫాన్ రైతులకు భారీ నష్టాన్ని కలిగించింది. వరి, అరటి, మొక్కజొన్న, ఉద్యాన పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికి అందివచ్చి కల్లాల్లో ఉన్న పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చాయి. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరి హారం, మద్దతు ధర అందించి విత్తనాలు, ఎరువులను సబ్సిడీలపై రైతులకు అందించాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### అందుకే ఓడించారు

**కేంద్రంలో** అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించలేకపోయింది. రూ.400 ఉండేదాన్ని దశలవారీగా పెంచుతూచివరికి 1200ల వరకుతీసుకొచ్చింది. పెట్రోలు ధరకూడా అలానే పెంచుతూవచ్చింది. 2014లో లీటరు 60 రూపాయలు ఉండేది. ఇప్పుడు వంద రూపాయలు దాటిపోయింది. వీటితోపాటు నిత్యావసర ధరలు కూడా బాగా పెరిగిపోయాయి. 9ఏళ్ల నుంచి ధరలను విపరీతంగా పెంచేసి పేద, మధ్యతరగతి ప్రజలను చావగొట్టి పడేసిన కేంద్ర పాలకులు తెలంగాణకు వచ్చి అన్ని ధరలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. ఓట్ల కోసమే అని ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సిపిఎస్ ఉద్యోగుల ఆశలన్నీ కాంగ్రెస్‌పైనే?

*ఉద్యోగి తరపున ఎన్‌పిఇఎస్‌కు జమ చేసిన ప్రభుత్వ వాటా డబ్బులను ప్రభుత్వం రుణరూపేణ ఉద్యోగి నుంచి ప్రతినెల రికవరీ చేసుకునే అవకాశంఉంది. లేదా ప్రస్తుతానికి ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు ఉత్తర్వులు ఇచ్చి ఎన్‌పిఎస్‌లో ఉన్న ప్రభుత్వ వాటా డబ్బులను ఉద్యోగి రిటైర్మెంట్ తర్వా త ఆయా నిష్పత్తిలో పంచుకోవచ్చు. చనిపోయిన లేదా ఇప్పటికే రిటైర్డ్ అయిన వారి నుంచి కూడా వాళ్ల పెన్షన్ సెటిల్ చేసినప్పుడు రికవరీ చేసుకునే అవకాశం ఉంది. సిపిఎస్ ఉద్యోగులే కాకా యావత్ మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్న సిపిఎస్‌రద్దు, ఓపియస్ అమలుకై ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని సిపిఎస్‌ని రద్దుచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు.*

**జుర్రు నారాయణ యాదవ్**

ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఒక లక్షా డెబ్బైరెండు వేల మంది సిపిఎస్ ఉద్యోగుల లక్ష్యం నెరవేరనుందా? సిపిఎస్‌ను రద్దుచేసి వారి ఆకాంక్షలను నూతనంగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చనుందా? సిపిఎస్ ఉద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం అమల్లోకి రానుందా? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయనుందా? లేదా ఇతర ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తుందా? లేక ఎటువంటి చర్చ లేకుండా ఏకవ్యాఖ్య తీర్మానంతో సిపిఎస్‌ను రద్దు చేస్తుందా? ఈమధ్యలోనే రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 20,30 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే పెన్షన్, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన చేయూత పెన్షన్ కన్నా అధ్వానంగా ఉంది. జీవిత కాలం పనిచేసిన ఉద్యోగికి సిపిఎస్ పెన్షన్ చేయూత కన్నా అధ్వానంగా రావడం అన్యాయం. సుమారు 30,35 సంవత్సరాలు పని చేయించుకొని పెన్షన్ ఇవ్వకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చిన సామాజిక భద్రతహామీని (ఆర్టికల్ 41) ఉల్లంఘించడమే. ఒకే పనిచేస్తున్న ఒకరికి ఓపిఎస్ మరొకరికి సిపిఎస్ అంటే రాజ్యాంగం ఇచ్చిన సమానత్వం (ఆర్టికల్ 14) హక్కును కాలరాయడమే. సామాజిక, ఆర్థిక సమానత్వానికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం సమానత్వానికి విఘాతం కలిగిస్తున్న సిపిఎస్‌ని వెంటనే రద్దు చేయాలి. ఉద్యోగుల హక్కులను కాపాడాలి. సిపిఎస్ విధానం వాస్తవంగా కాంగ్రెస్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకం. 2004 జనవరి 1 నుంచి ఎన్‌డియే వాజ్‌పేయి ప్రభుత్వం కేంద్రంలో సిపిఎస్‌ని ప్రారంభించినా 2004 సెప్టెంబరు 1న రాష్ట్రంలో సిపిఎస్ ప్రారంభమై 2013వరకు పార్లమెంటులో చట్టరూపం దాల్చలేదు. ఇటు ఉద్యోగి డబ్బు, అటు ప్రభుత్వ డబ్బు, ఇటు ఉద్యోగికి అటు ప్రభుత్వానికి ఏ ప్రయోజనం చేకూర్చని షేర్ మార్కెట్లో పెట్టడం వలన అది కేవలం కార్పొరేట్‌లకే కాసులు కురుపిస్తుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగాలు సంపాదించిన బడుగు బలహీనవర్గాల, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రమ సిపిఎస్ రూపేణ కార్పొరేట్ శక్తులకు షేర్ మార్కెట్లో పెట్టుబడిగా వరాలు కురిపిస్తుంది. కానీ పదవి విరమణ తరువాత ఉద్యోగికి రావలసిన పెన్షన్ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న చేయూత పెన్షన్‌కన్నా అధ్వానంగా ఉంది. కార్పొరేట్ శక్తులు మాత్రం ఈడబ్బులను పెట్టుబడిగా ఉపయోగించుకొని మరింత ధనవంతులవుతున్నారు. ఉద్యోగుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు. సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ముందస్తు హామీ లేకుండానే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో ఎన్నికల్లో హామీ మేరకు హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. సిపిఎస్ రద్దు హామీ వల్లనే మూడుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లతో 30,40 ఎమ్మెల్యే స్థానాలు అదనంగా గెలుచుకొని కర్ణాటకలో



కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లవల్లనే అధికారం చేజిక్కింది. ఇచ్చిన హామీ మేరకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో సిపిఎస్‌ను రద్దు చేశారు. ప్రసుత్తం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో సిపిఎస్‌నురద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఆ మేరకు సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతుతో కేవలం 1.87 శాతం ఓట్ల తేడాతో సుమారు 25ఎమ్మెల్యే స్థానాలను ఎక్కువగా గెలుచుకొని అధికారాన్ని అందుకుంది. ఇచ్చిన హామీ మేరకు ఇతర చర్చలకు తావులేకుండా సాధ్యమైనంత తొందరగా సిపిఎస్‌ని రద్దుచేసి ఓపిఎస్‌ను వర్తింప చేయాలని యావత్ ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం కోరుతుంది. సిపిఎస్‌ని రద్దు చేయడం ఒకరకంగా ప్రభుత్వానికే మేలు. ప్రతి నెల ప్రభుత్వ వాటా కింద సిపిఎస్ ఉద్యోగులకు సుమారు 300కోట్ల రూపాయలు ఎన్‌పిఎస్‌కి చెల్లించాల్సి ఉంటుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ఆ మేరకు 300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదా అవుతాయి. సిపిఎస్ రద్దువల్ల ఒకే దఫాలో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగుల వాటా డబ్బులు జిపిఎస్ ఖాతాలోకి సర్దుబాటు చేయవచ్చు. జిపిఎస్ ఖాతా సర్దుబాటు డబ్బులు కూడా రుణరూపేణ ప్రభుత్వానికి అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ ఆర్టికల్ 309 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. అంటే రాజ్యాంగ రీత్యా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సిపిఎస్‌ను రద్దుచేయాలంటే 1 సెప్టెంబరు 2004 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1980 పెన్షన్ రూల్స్ వర్తింపచేసే జీవోను విడుదల చేయాలి. డిటిఎకి, పిఎఫ్‌ఆర్‌డిఎకి మధ్య జరిగిన వందల రూపాయల బాండ్ పేపర్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ఎన్‌పిఎస్‌లో జమైన డబ్బులు మూడు రకాలుగా ఉంటాయి. వాటిలో ప్రభుత్వం జమ చేసిన వాటిని ప్రభుత్వ ఖాతాలకు జమ చేయాలి. ఉద్యోగి జమ చేసినవి ఉద్యోగి జిపిఎఫ్ ఖతాలకు జమచేయాలి. మొత్తం జమకు వచ్చిన వడ్డీని ఆయా వాటాల ప్రకారం ఉద్యోగి, ప్రభుత్వ ఖాతాలకు బదలీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసినప్పటికీ ఎన్‌పిఎస్‌లో ఇప్పటికే జమైన డబ్బులు తిరిగి ఇవ్వడానికి పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టం ద్వారా మెలికపెడుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం జమ చేసిన డబ్బు ఈవిధంగా తీసుకునే అవకాశం ఉంది. ఉద్యోగికి మాత్రమే ప్రస్తుతం ఎన్‌పిఎస్‌లో తనపేర జమ అయిన డబ్బులు తిరిగి తీసుకునే అవకాశంఉంది. కాబట్టి ఇప్పటి వరకు ఉద్యోగి తరపున ఎన్‌పిఇఎస్‌కు జమ చేసిన ప్రభుత్వ వాటా డబ్బులను ప్రభుత్వం రుణరూపేణ ఉద్యోగి నుంచి ప్రతినెల రికవరీ చేసుకునే అవకాశంఉంది. లేదా ప్రస్తుతానికి ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు ఉత్తర్వులు ఇచ్చి ఎన్‌పిఎస్‌లో ఉన్న ప్రభుత్వ వాటా డబ్బులను ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత ఆయా నిష్పత్తిలో పంచుకోవచ్చు. చనిపోయిన లేదా ఇప్పటికే రిటైర్డ్ అయిన వారి నుంచి కూడా వాళ్ల పెన్షన్ సెటిల్ చేసినప్పుడు రికవరీ చేసుకునే అవకాశం ఉంది. సిపిఎస్ ఉద్యోగులే కాకా యావత్ మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి కుటుంబసభ్యులు, వారి బంధుమిత్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న సిపిఎస్‌రద్దు, ఓపియస్ అమలుకై ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని సిపిఎస్‌ని రద్దుచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు. ●

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం


**రామ కిష్టయ్య సంగనభట్ల**

జ్వలించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణదినోత్సవం ప్రారంభించబడింది. 2001 సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అనునిత్యం గృహోపకరణాలైన లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవనయానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలుసహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు, ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెనవేసుకొని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. వృధాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవం లక్ష్యం. ఇష్టారాజ్యంగా ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం, భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పొదువుపై అదుపులేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన అవసరం ఉంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా గడవదంటే అతిశయోక్తికాదు. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వశాఖలో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశంచేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలనుపెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్‌వంటి ఇంధనాలపైమరలడం, అన్ని వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# వృద్ధులకు ఇంకా తప్పని క్షయ ముప్పు!

**డాక్టర్ బి. రామకృష్ణ**

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యమైనరీతిలో విస్తరిస్తోంది. జాతీయ స్థాయిలో యూఎన్ఎఫ్‌పీఏ ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం అరవై ఏళ్లు పైబడిన జనాభా శాతం మొత్తం జనాభాలో 2021లో 10.1శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15 శాతానికి పెరుగుతుందని అంచనా. శతాబ్ది చివరినాటికి దేశంలోని మొత్తం జనాభాలో 36శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15శాతానికి పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి హక్కులను, స్వేచ్ఛా జీవితాన్ని గౌరవించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యపరంగా వారికి తగిన భద్రత కల్పించవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా క్షయ రోగ వ్యాప్తి వృద్ధుల పాలిట మహమ్మారిగా దాపురిస్తోంది. ప్రతిఏటా 25లక్షల మంది భారతీయులు క్షయ పీడితులవుతున్నారు. రోజూ సగటున వెయ్యిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత్‌లోని జాతీయ క్షయ వ్యాప్తి సర్వే 2021 ప్రకారం 55 ఏళ్లుదాటిన వృద్ధుల్లో ప్రతి లక్షమందిలో588 మంది క్షయ పీడితులవుతున్నారని తేలింది. అంటే జాతీయ సగటు వ్యాప్తి 316కన్నా ఇది దాదాపు రెట్టింపు అని చెప్పవచ్చు. వృద్ధుల్లో క్షయవేగంగా వ్యాపిస్తోందని చెప్పే మొట్టమొదటి ప్రారంభ సర్వేఇదే. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, అమెరికా ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, సమన్వయంతో వయోవృద్ధులపై క్షయ ప్రభావం అంచనావేయడమైంది. వయసును బట్టి క్షయ నివారణ మార్గ దర్శకాలను రూపొందించడం అవసరమౌతోంది. క్షయపీడితులైన వయోవృద్ధులను ఇంటర్వ్యూ చేయగా, తమ జీవితయాత్ర అడుగడుగునా క్షయ నివారణ సవాళ్లతో నిండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. మొదట అత్యంత తక్కువ స్థాయిలో లక్షణాలు కనిపించాయన్నారు. దగ్గు, అలసట, బరువుతగ్గడం, ఈ లక్షణాలు ఇతర వ్యాధులకు సంబంధించినవన్న అపోహ పడేవారమని లేదా ఇవి సాధారణ వృద్ధాప్య సమస్యలని భావించేవారమన్నారు. మొత్తం మీద వృద్ధుల్లో క్షయ వ్యాధిని గుర్తించడం చాలా ఆల్యమౌతోంది. ఒకసారి గుర్తించాక వృద్ధుల్లో డయాబెటిక్‌వంటి సహ సంబంధ వ్యాధులతో క్షయనివారణ సంక్లిష్టంగా తయారౌతోంది. ఔషధాల మోతాదు పెరగడమే కాకుండా దుష్ప్రభావాల సంభావ్యత మరింత పెరిగిపోతోంది. ఫలితంగా క్రమపద్ధతి లేని చికిత్సతో ఫలితాలు ఫేలవుతున్నాయి. మరణం కూడా సంభవించే పరిస్థితిఏర్పడుతోంది. కొందరు క్షయ పీడితులైన వృద్ధులు సామాజిక, భావోద్వేగ ఆసరా లేక జీవించడంపై విరక్తి చెందుతున్నారు. వైద్యసేవలు వీరికి అందుబాటులో ఉండడంలేదు. కుటుంబంలో వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు కరవయ్యారు. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతాల్లోను, కొండాకోనల్లోను ఎవరి సహాయం లేక తమంతట తాము ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేసుకోవ డానికి ఎన్నో వ్యయ ప్రయాసలు ఎదుర్కోవలసి వస్తోంది. వైద్యపరంగా సరైన సమాచారం వీరికి అందడంలేదు. మౌలిక సౌకర్యాల విషయంలోనూ అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. వృద్ధులు కోలుకోవడానికి పుష్టికరమైన ఆహారం అవసరం



కానీ అలా సమకూరే పరిస్థితులు తక్కువ. వీటిన్నింటికీ కారణం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని వారు కోల్పోవడమే. అరవై దాటిన వృద్ధులు చాలావరకు పనిచేయలేని పరిస్థితిలో ఉంటారు. ఏదో కొంతడబ్బు దాచుకోవడం లేదా కుటుంబీకులపై ఆధారపడడం వల్లనే వారి జీవనం గడుస్తుంది. వృద్ధుల కోసం సాంఘిక సంక్షేమ పథకాలు ఉన్నా వారికి సరిగ్గా అందుబాటు కావడం లేదు. సామాజికంగా వారు ఒంటరివారు కావడం, ఆరోగ్యం లోపించడాన్నిబట్టి ప్రపంచ ఆరోగ్యసంస్థ వృద్ధాప్యాన్ని ప్రత్యేకంగా గుర్తిస్తోంది. ఈ విషయంలో ప్రపంచ దేశాలకు సూచనలు అందిస్తోంది. వృద్ధుల్లో చాలామంది కావలసిన ప్రయోజనాలకు దూరమవుతున్నారు. భార్యలు లేదా కుటుంబీకులు కోల్పోయిన ఒంటరివారవుతున్నారు. తమకు ఏ ఉపయోగం ఉండడం లేదనే ఆందోళన వారిని పీడిస్తుంటుంది. అందువల్ల వృద్ధులకు అప్యాయతతో కూడిన స్నేహపూర్వక క్షయనివారణ చికిత్సలను ఎలా రూపొందించి అందించవచ్చు? వారిని అక్కున చేర్చుకుని ఆసరా కల్పించి చికిత్స అందించే వారు ఎవరు? అన్నప్రశ్న ఎదురవుతున్నాయి. మొదట వారిలో క్షయవ్యాధిని దూరం చేయడం తక్షణ కర్తవ్యం. చిన్నచిన్న రుగ్మతల నివారణతో పాటు మానసికంగా భౌతికంగా ఆరోగ్యపరంగా పటిష్టంగా ఉండేలా బహుముఖ ఆరోగ్య భద్రత చేకూర్చాలి. దీనివల్ల ఆనారోగ్య సమస్యల నివారణకు అనేక మంది వైద్యులను ఆశ్రయించేపరిస్థితి వృద్ధులకు తగ్గుతుంది. వృద్ధుల్లో క్షయపట్ల వైద్యపరమైన అవగాహన పెంపొందేలా అన్ని స్థాయిలో వైద్యనిపుణులు బాధ్యతలు తీసుకోవాలి. వృద్ధుల్లో వ్యాధిని గుర్తించడానికి కఫాన్ని సేకరించే పద్ధతి సమర్థంగా అభివృద్ధి చెందాలి. ఆయా సౌకర్యాలు ఇవన్నీ విస్తృతంగా కల్పించివారిని ప్రత్యేకంగా సంరక్షించేలా చూడాలి. వృద్ధుల్లో క్షయవ్యాధిని గుర్తించి మెరుగైన వైద్యచికిత్స కోసం స్పష్టమైన మార్గదర్శకాలు అందించే సాంకేతిక, కార్యచరణ నిబంధనలు అమలు చేయాలి. ఉదాహరణకు నమూనాలసేకరణ నిబంధనలు, సహసంబంధ వ్యాధులపై సమగ్ర అంచనా, ఔషధ మోతాదు సర్దుబాటు, ఇలాంటివన్నీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. క్షయపీడిత వృద్ధుల ఫలితాలను బట్టి సామాజిక ఆర్థిక అవసరాలను తీర్చే ఆసరా కల్పించాలి. ఔషధాలను నేరుగావారికి ఇళ్లకే చేర్చలాచూడాలి. వయసుబట్టి ప్రతిస్పందించే తోటివారి మద్దతువృద్ధులకు చాలాఅవసరం. వయసు గ్రూపుల వారీగా క్షయవ్యాప్తి ఎలా ఉందో నిర్ధారించడానికి సరైన డేటా సేకరణ అవసరం. ఈడేటాలో వృద్ధులను వేరే గ్రూపుగా చేర్చాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థఅంచనాల ప్రకారం 2006లో ప్రపంచమొత్తం దాదాపు 1.5మిలియన్ మంది క్షయవ్యాధి వల్లనే చనిపోయారు. ఇది కాకుండా హెచ్ఐవితో టిబి 2 కలిసి మరో2,00,000 మంది చనిపోయారు. ఒక్క అమెరికాలోనే 2007లో మొత్తం 13,293 టీబీ కేసులు నమోదయ్యాయి. అయితే అమెరికాలో జాతీయ స్థాయిలో క్షయ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడంతో గత పదేళ్లలో అక్కడ క్షయ కేసులు తగ్గుముఖం పట్టాయి. వాస్తవానికి 1953లో జాతీయస్థాయిలో నమోదు చేపట్టిన తరువాత2007లో క్షయపీడితుల సంఖ్యతగ్గింది. అయితే వృద్ధుల్లో మాత్రం విచక్షణారహితంగా టిబికేసులు పెరుగుతున్నాయి వృద్ధుల్లో టిబిలక్షణాలు స్వల్పంగాలేదా అదృశ్యంగా ఉండటంతో మొదట్లోనే గుర్తించడం కష్టమవుతోంది. యువకులతో పోల్చి చూస్తే వృద్ధుల్లో టిబి మరణాల రేటు ఆరు రెట్లు ఎక్కువగా ఉంటోంది. వృద్ధుల్లో టిబిసమస్యను పరిష్కరించలంటే వ్యాధి గుర్తింపు పట్ల అవగాహన కల్పించాలి. వృద్ధుల్లోని టిబి కేసుల్లో మూడొంతులు శ్వాసకోశానికి సంబంధించే ఉంటాయి. ఎముకలు, కీళ్లతో సహా ముఖ్యంగా వెన్నుపూసకు, జననేంద్రియ మార్గాలకు సోకే టీబీ కేసులతో పాటు ఊపిరితిత్తు క్షయవ్యాధి సర్వసాధారణం. క్షయను నియంత్రించడానికి ఆరోగ్యరంగాన్నిప్రక్షాళన చేయాల్సిన అవసరముంది. ప్రాథమిక ఆరోగ్యభద్రతను ఇందులోచేర్చాలి. ●

# మధ్యప్రదేశ్ సీఎంగా మోహన్ యాదవ్ ప్రమాణం



## వేడుకలకు హాజరైన ప్రధాని మోడీ, అమిత్‌షా ప్రభృతులు

**భోపాల్, డిసెంబరు 13:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ప్రమాణస్వీకారం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా ఇతర ముఖ్యనేతలందరూ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మంగుభాయ్‌పటేల్ మోహన్ యాదవ్‌తోపాటు ఇద్దరు డిప్యూటీలు రాజేంద్రశుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలతోకూడా ప్రమాణం చేయించారు. ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచి ఎన్నికయిన యాదవ్ శివరాజ్‌సింగ్‌ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేసారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలుండటమే కాకుండా ఒబిసి కేటగిరీకి చెందిన వ్యక్తికావడంతో హైకమాండ్ యాదవ్‌నే ఎంపికచేసింది. రాష్ట్ర జనాభాలో 48శాతం ఒబిసిలే ఉన్నారు. 58 ఏళ్ల మోహన్ యాదవ్ 2013లో ఇదే నియోజకవర్గంనుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తిరిగి 2018లో ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచే మళ్లీఎన్నికయి చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాపని చేసారు. 20 ఏళ్లపాటు కమలం పట్టులో నడిచిన మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను కూడా జయించి మళ్లీ పార్టీ భారీ మెజార్టీతోగెలిచిఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. 230 స్థానాల్లో 163 స్థానాలు గెలిచింది. చౌహాన్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించకపోవడంతోపాటు నరేంద్రమోడీ ప్రతిష్ట, పలుకుబడినే ఈ సారి ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదంచేసిందని చెపుతున్నారు. నాలుగు పర్యాయాలు సిఎం అయిన చౌహాన్ పాపులారిటీతోపాటు సంక్షేమపథకాలు, ప్రత్యేకించి లాడ్లీ బెహనా ఎన్నికల్లో కీలకపాత్రపోషించాయి. మొత్తం మూడురాష్ట్రాల్లోను సిఎంలను కొత్త ముఖాలనే బిజెపి పరిచయం చేసి పెద్ద సాహసమే చేసింది.చౌహాన్ స్వయంగా యాదవ్ పేరును ముఖ్యమంత్రిగా ప్రతిపాదించారు.

ప్రమాణస్వీకారంలో ప్రధాని మోడీ, మాజీ సిఎం చౌహాన్‌తోపాటు బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యానాథ్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, ఉత్తరాఖండ్ సిఎం పుష్కరధామి, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, నితిన్ గడ్కరీలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు యాదవ్ భోపాల్ దేవాలయాన్ని సందర్శించారు. రాజా విక్రమాదిత్య పట్టణానికి చెందినవాడినని ఈ పట్టణం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాల సమక్షంలో ప్రమాణ స్వీకారంచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పాలనలో విద్య, ఆరోగ్యం, ఉపాధికల్పనరంగాల్లోను, అభివృద్ధిప్రాజెక్టులపైనా తమ ఫోకస్ ఉంటుందని అన్నారు. ఇక కార్యక్రమంలో డిప్యూటిసిఎం రాజేంద్ర శుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలు కూడా ప్రమాణం చేసారు. సామాజికవర్గాల సమతుల్యతలో భాగంగా వీరిద్దరిని ఎంపికచేసారు.

దేవ్‌డా మల్హార్‌ఘర్ నియోజకవర్గంనుంచి 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. దేవ్‌డా ఎస్సీ కేటగిరీ నాయకుడు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1990నుంచి ఆయన గెలుస్తూ వచ్చారు. చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాకూడాపనిచేసారు. 2020లో కొన్ని నెలలపాటు ఎంపి స్పీకర్‌గా కూడా కొనసాగారు. ఇక రాజేంద్ర శుక్లాపరంగాచూస్తే రేవాస్థానంనుంచి ఐదోసారి 21 వేల ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. వింధ్యప్రదేశ్‌ప్రాంతంలో శక్తివంతమైన బ్రాహనమణ నేతగా ఎదిగారు. కాంగ్రెస్‌కు పట్టున్న ఈ ప్రాంతంలో ఈసారి బిజెపి గెలిచింది. 59 ఏళ్ల శుక్లా మంత్రిగా అనేక పోర్టుఫోలియోలు నిర్వహించారు. కీలకమైన పరిశ్రమలు, విద్యుత్ శాఖలు కూడానిర్వహించారు.



# ఛత్తీస్‌గఢ్ సిఎంగా విష్ణుదేవ్ ప్రమాణం

## మరో ఇద్దరు డిప్యూటీలు కూడా..

**ఛత్తీస్‌గఢ్, డిసెంబరు 13:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్‌సాయి బుధవారం ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే డిప్యూటి సిఎంలుగా అరుణ్‌సావో, విజయ్‌శర్మలు కూడా ప్రమాణస్వీకారం చేసారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీరితోప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, మాజీ సిఎం భూపేష్ భాగెల్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన నేత విష్ణుదేవ్ సాయి ఎంపికప్రధాని కనుసన్నల్లోనే జరిగింది. గిరిజన జనాభా ఎక్కువ ఉన్నందున గిరిజనుడే ముఖ్యమంత్రి అయితే సజావుగా ఉంటుందని ప్రధాని సూచించారు. పార్టీకూడా మొత్తం 14 స్థానాల్లోను గెలిచింది. గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సుర్గుజా ప్రాంతంలో 14స్థానాలు గెలిచింది. బస్తర్‌జిల్లాలో 12స్థానాల్లో ఎనిమిదింట గెలిచింది. ఇక విష్ణుదేవ్ డిప్యూటీల్లో ఒకరయిన ఆరుణ్‌సావో ఇతర వెనుకబడిన తరగతుల నాయకుడు. విజయ్‌శర్మ బ్రాహ్మణవర్గానికి చెందినవారు. 15 ఏళ్లపాటు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగాపనిచేసిన రమణ్‌సింగ్‌ను రాష్ట్ర స్పీకర్‌గా ప్రకటించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఆయన కీలక భూమిక పోషిస్తారని, రాజ్‌పూత్ వర్గానికి చెందినవారుకాడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆయన అవసరం ఎంతో ఉంటుందని పార్టీ భావించింది. కొత్త ఎంపికలనుంచి ఎలాంటి ముఠా పోరులేకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకుంది. బిజెపి విష్ణుదేవ్‌సాయి, అజిత్‌జోగిలు ఛత్తీస్‌గఢ్‌లోని మొదటి గిరిజన ముఖ్యమంత్రులుగా చెప్పుకోవచ్చు. అయితే జోగి గిరిజనుడు కాదన్న కోర్టు వ్యాజ్యాలు నడుస్తున్నాయి.

అజిత్‌జోగి ఎస్టీ హోదాను ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో సవాల్‌చేసారు. దీనితో హైకోర్టు ఒకకమిటీ ఏర్పాటు చేసి ఈ అంశాన్ని పరిశీలించాలని ఆదేశించింది. దీనివల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక గిరిజన ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ నిలిచారు.





## టిఎంసి మాజీ ఎమ్మెల్యే, వ్యాపారుల

# ఇళ్లపై ఐటి సోదాలు

**కోల్‌కత్తా, డిసెంబరు 13:** టిఎంసి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఇల్లు ఇతర ప్రాంతాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు విస్తృత సోదాలునిర్వహించారు. సోదాలు అసన్‌సోల్, దుర్గాపూర్,రాణిగంజ్ ప్రాంతాల్లో ఈసోదాలునిర్వహించారు. కొన్నేళ్లనుంచి తన వ్యాపారాలకు సంబంధించి ఆయన ఆదాయపు పన్నులు కట్టడంలేదని అధికారులు పేర్కొన్నారు. దుర్గాపూర్‌కు ముందురోజే చేరుకున్న ఐటి అధికారులు ఈ వ్యాపారులు, మాజీ ఎమ్మెల్యే ఇళ్లు సంస్థలపై దాడులు నిర్వహించారు. బ్యాంకు నివేదికలు, వివిధ కీలక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. ఇతర స్థిరాస్తుల వివరాలను కూడా ఆరా తీస్తున్నట్లు తేలింది. టిఎంసి మాజీ ఎమ్మెల్యే సోహ్రాబ్ ఆలీ ఇతర వ్యాపార వేత్తలు భారీ ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు తేలింది. కొన్నేళ్లుగా అసలు పన్నులే చెల్లించడంలేదని ఐటి అధికారులు గుర్తించారు. కేంద్ర దళాల సిబ్బందిని భారీ ఎత్తున మొహరింపచేసారు. సోదాలు జరుగుతున్న అందరి ఇళ్లవద్దకూడా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కనిపించారు.

## 'ఆ పొగ గొట్టాన్ని లాక్కొని ..

# బయటపడేశా'

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** బుధవారం లోక్‌సభలో ఇద్దరు దుండగులు గందరగోళం సృష్టించారు. వారు వెంట తెచ్చిన వస్తువులు విడుదల చేసిన గ్యాస్ సభ అంతా ఆవరించింది. సభా కార్యాకలాపాలు జరుగుతోన్న సమయంలో లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు రావడం తీవ్రకలకలం రేపింది. వారిని అడ్డుకోవడంలో కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఆజ్లా చాకచక్యంగా వ్యవహరించారు. ఆయన ఒక దుండగుడి వద్ద ఉన్న పొగ గొట్టాన్ని స్వాధీనం చేసుకున్నారు. సభలోకి దూసుకొచ్చిన వ్యక్తి చేతిలో ఉన్న వస్తువు నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. అతడినుంచి లాగి దానిని బయటకు విసిరేశారు. ఈఘటన అతి పెద్ద భద్రతా వైఫల్యం' అని గుర్జీత్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఎంపీలు పరుగుదీశారు. మరికొందరు ఆ దుండగులను పట్టుకున్నారు.అనంతరం భద్రతా సిబ్బందికి అప్పగించారు.ఈఘటనపై పలువురు ఎంపీలు, నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభలో భద్రతా వైఫల్యానికి సంబంధించిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంట్‌పై దాడి ఘటనకు 22 యేళ్లు..

## అమరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** 22 యేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు భారత పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ దాడిలో 9 మంది అమరులయ్యారు. వారికి బుధవారం యావత్ దేశం నివాళులర్పించింది. పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, స్పీకర్, కేంద్రమంత్రులు సహా ప్రతిపక్ష నేతలు అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమరుల కుటుంబాలను ప్రధాని ఓదార్చారు. అటు అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. 22 యేళ్ల క్రితం డిసెంబరు 13న మన ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. తొమ్మిది మందిని పొట్టనబెట్టుకున్నారు. వారిని ధైర్యంగా ఎదుర్కొన్న భద్రతా బలగాలు ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. ఈ ఘటనలో తమ ప్రాణాలు అర్పించిన వీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు.

# ఇజ్రాయెల్‌కు ఎదురుగాలి మొదలైంది: జోబైడెన్



**వాషింగ్టన్, డిసెంబరు 13:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వరం మారింది. ఆయన కఠిన పదజాలంతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ప్రపంచవ్యాప్తంగా మద్దతు ఉందని, కానీ క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా విచక్షణా రహితంగా చేస్తున్న బాంబింగే దీనికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డంపడుతోందన్నారు. అక్కడి ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది. నెతన్యాహు ఓ నిర్ణయం తీసుకోవడానినన అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని విషయాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను అనుకొంటున్నాను. కానీ ఆయన వార్ కేబినెట్, నేషనల్ సెక్యూరిటీ మినిస్టర్ బెన్ గ్విర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ ఆ దేశానికి ఐరోపా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది. వారు గాజాలో జరుపుతున్న విచక్షణా రహిత బాంబింగ్ కారణంగా ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవడం మొదలైంది అని వ్యాఖ్యానించారు. అమెరికాపై 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు.

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. తాజాగా బైడెన్ బహిరంగ వ్యాఖ్యలు ఈ విషయాన్ని చెబుతున్నాయి. మరో వైపు అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది.

# హమాస్ దళాల జలసమాధి



## గాజా సొరంగాల్లోకి సముద్రపు నీరు!

**జెరుసలెం, డిసెంబరు 13:** హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం మొదలుపెట్టింది. దీనిలో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటి విడుదలను మొదలుపెట్టింది. ఈ ప్లాన్ తొలిదశ లోనే ఉందని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. వీటిల్లో నీరు నింపే ప్రణాళిక పూర్తికావడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ దెబ్బకు హమాస్ దళాలు నక్కిన ఛాంబర్లు, బందీలను దాచిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కాకపోతే గాజాలోకి వచ్చి చేరే సముద్రపు నీరు కారణంగా ఇక్కడి మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు ఉన్నాయి. ఇజ్రాయెల్ దళాలు ఈ సొరంగాలను దెబ్బతీయడానికి భారీగా బంకర్ విధ్వంసక బాంబుల వినియోగం, రసాయన ద్రవాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లనుపంపడం వంటి ఆప్షన్లను పరిశీలించాయి. తాజాగా ఐడిఎఫ్ చీఫ్ హెర్జ్ హల్వీ మాట్లాడుతూ, సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా వద్దకు తరలించినట్లు కథనాలొచ్చాయి. మరోవైపు ఈ వ్యూహంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందిస్తూ, 'ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ నేను దానిని ధ్రువీకరించలేను. ప్రతి పౌరుడి మరణం విషాదకరమే. ఇజ్రాయెల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం ఇక్కడి వ్యాపారులకు పరిపాటి. 2015లో గాజాపట్టీ-సినాయ్ ద్వీపకల్పన మధ్య సొరంగాలను ధ్వంసం చేసేందుకు ఈజిప్ట్ సైన్యం మధ్యధరా సముద్రం నీటిని వీటిల్లోకి వదిలింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని పంప్ చేశారు. ఆ తర్వాత ఈ సముద్ర నీటిని చేపల పెంపకానికి వాడారు. ఈ చర్యను అప్పట్లో చాలా పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. కానీ ఆ ప్రాంతంలోని నేల దెబ్బతిందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక పేర్కొంది. తాము ఇజ్రాయెల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు సిసి అప్పట్లో తెలిపారు.

# దుబాయ్ పోలీసుల అదుపులో 'మహదేవ్' యజమాని



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలో ఇటీవల కలకలం సృష్టించిన మహదేవ్ బెట్టింగ్ యాప్ మనీలాండరింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యాప్ యజమానుల్లో ఒకరైన రవి ఉప్పల్‌ను దుబాయ్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇడి అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ జారీచేసిన రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా అతడిని దుబాయ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు బుధవారం వెల్లడించాయి. రవి ఉప్పల్‌ను గత వారమే అదుపులోకి తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. అతడిని భారత్‌కు తీసుకొచ్చేందుకు దుబాయ్ అధికారులతో ఇడి సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపాయి. ఇక మరో యజమాని సౌరభ్ చంద్రఖర్ కోసం కూడా దుబాయ్ పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాల్ ప్రాంతానికి చెందిన రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్ దుబాయ్ కేంద్రంగా భారత్‌లో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో వీరు మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో ఇడి రంగంలోకి దిగింది. ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న కోల్‌కతా, భోపాల్, ముంబై వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించగా, రూ.వందల కోట్లలో అక్రమ నగదు బయటపడింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు ఇడి గుర్తించింది. ఈ కేసులో ఇడి ఇప్పటికే ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. రవి ఉప్పల్‌కు వనౌటు దేశ పాస్‌పోర్ట్ ఉందని, దాన్ని ఉపయోగించి అతడు పలు దేశాల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడని దర్యాప్తులో తేలినట్లు ఇడి పేర్కొంది. అయితే అతడు భారత పౌరసత్వాన్ని వదులుకోలేదని, దీనిపైనే ఆస్ట్రేలియా వీసా కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. ఇక ఈ యాప్ మరో ప్రమోటర్ అయిన సౌరభ్ చంద్రఖర్ వివాహం ఈ యేడాది ఫిబ్రవరిలో యుఇఎలో ఘనంగా జరిగింది. ఇందుకు రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు ఇడి గుర్తించింది. అతడి పెళ్లికి బాలీవుడ్‌లోని ప్రముఖ సెలబ్రిటీలు కూడా హాజరైనట్లు ఇడి తన ఛార్జ్‌షీట్‌లో వెల్లడించింది. ఈ కేసులో రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఆ తర్వాత ఇడి అభ్యర్థన మేరకు వీరిద్దరిపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీచేసింది. అయితే ఈ మనీలాండరింగ్ ఆరోపణలను రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్ ఖండించారు. మహదేవ్ యాప్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని, దాన్ని శుభమ్ సోని అనే వ్యక్తి నడిపిస్తున్నాడని చెప్పారు. మరోవైపు ఈ బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌పైనా ఆరోపణలు వచ్చిన విషయంవిదితమే. ఈయాప్ ప్రమోటర్లు బఘేల్‌కు రూ.508 కోట్లు చెల్లించినట్లు క్యాష్ కొరియర్ ఆసిమ్ దాస్ తన వాంగ్మూలంలో చెప్పాడని ఇడి ఆరోపించింది. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆసిమ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.5 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ డబ్బును తనకు శుభమ్ సోని ఇచ్చాడని ఆసిమ్ చెప్పినట్లు ఇడి వెల్లడించింది.

# ఆ నలుగురు ఎవరు?



**న్యూఢిల్లీ,డిసెంబరు13:** పార్లమెంటులోపల బయట భయభ్రాంతులకు గురిచేసిన దుండగులు ఎవరు? కట్టుదిట్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ పొగగొట్టాలతో సభలోనికి ఎలా వచ్చారనే విషయం మిస్టరీగా మారింది.లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలోనే ఓ వ్యక్తి గ్యాలరీ నుంచి కిందకు దూకుతూ నినాదాలు చేయగా .. మరోవ్యక్తి ఒకరకమైన పొగను వదలడం కలవరం సృష్టించింది.ఇదే సమయంలో పార్లమెంటు బయట మరోసారి ఇద్దరు దుండగులు ఈ తరహాలోనే ఆందోళనలు చేశారు. వీరందర్నీ అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లోక్‌సభ లోపల పట్టుబడిన వారు కర్ణాటకు చెందిన సాగర్ శర్మ, మనో రంజన్‌గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిద్దరూ మైసూర్‌కు చెందిన వారని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. పార్లమెంటు బయట నిరసన చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు. రంగురంగుల పొగను వెదజల్లుతూ ఆందోళనకు దిగిన వీరిద్దరినీ ట్రాన్స్‌ఫోర్టు భవనం ముందు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్నమహిళ హరియాణలోని హిసార్‌కుచెందిన నీలం(42) కాగా, మరోవ్యక్తి మహారాష్ట్ర లాతూర్‌కుచెందిన ఆమోద్ శిందే(25)గా వెల్లడించారు. పార్లమెంట్‌లోపల, వెలుపల జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దర్యాప్తు చేస్తుందని అధికారులు వెల్లడించారు. లోపలికి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ఓ ఎంపీ సిఫార్సుతోనే వారిద్దరు లోనికి చేరినట్లు తెలుస్తోంది. అయితే కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ వాయువు వెదజల్లే గొట్టాలను ఎలా తీసుకెళ్లరనేది మిస్టరీగా మారింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమే అని పలువురు ఎంపీలు అభిప్రాయపడుతున్నారు.

# 3నెలల నుంచే పాసులకోసం యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. దీనిపై కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సభా కార్యకలాపాలు జరుగుతున్న వేళ లోక్‌సభ లోకి దుండగులు దూసుకురావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో స్పీకర్ ఓం బిర్లా విజిటర్స్ పాస్‌ల జారీపై నిషేధం విధించారు. సందర్శకులుగా వచ్చిన వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడడంతో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా పార్లమెంట్‌ను సందర్శించాలనుకుంటే.. వారి నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యుడి పేరు మీద అభ్యర్థన చేసుకోవాలి. మొదట ఎంపీలు ఈ అభ్యర్థన చేసుకున్న వ్యక్తులు సమర్పించిన గుర్తింపు కార్డులు తనిఖీ చేస్తారు. భద్రతా పరమైన పరిశీలన కూడా ఉంటుంది. అలాగే పార్లమెంట్ కార్యాకలాపాలు వీక్షించేందుకు మూడు అంచెల భద్రతా వ్యవస్థను దాటాలి. పార్లమెంటు ప్రవేశ ద్వారం వద్ద మోహరించిన సిబ్బంది. ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా కఠినమైన భద్రతా తనిఖీ తర్వాతే వారు లోపలికి వెళ్తారు. ప్రస్తుతం విజి టర్స్ గ్యాలరీనుంచి సభలోకిదూకిన ఇద్దరు దుండ గులది కర్ణాటక అని పోలీసు వర్గాలు వెల్లడించాయి. వారివద్ద బిజెప్టి ఎంపి ప్రతాప్ పేరు మీద జారీ అయిన పాస్‌లు ఉన్నాయని తెలిపాయి. దీంతో ప్రస్తుతం ఆయనపై విమర్శలు వ్యక్తం అవు తున్నాయి. ఆయను ప్రశ్నించాలని, భద్రతా ఉల్లం ఘనకు పాల్పడిన దుండగులు ఆయనకు తెలిసి ఉండొచ్చని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఒకవేళవారు ఆయనకు తెలిసి ఉండ కపోతే. పాస్‌లు ఎలా జారీచేశారని ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యం క్షమార్హమైంది కాదన్నారు. ఈ విమర్శల నేపథ్యంలో ప్రతాప్ సింహా.. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, తన వాదన వినిపించినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. కొత్త పార్లమెంట్ వీక్షిస్తామనే వంకతో వారు పాస్‌లు పొందినట్లు తెలుస్తోంది. వారు మూడు నెలలపాటు ప్రయత్నించి పొందినట్లు తెలుస్తోంది.

ఈ రోజుకు ముగ్గురు వ్యక్తులకు ఈ ఎంపీ పాస్‌లపై సంత కాలు చేశారని, అందులో ఒకరు మహిళ అనిసంబంధిత వర్గాలువెల్ల డించాయి. అయితే ముందుగా పాస్‌లో ప్రస్తావించ కుండా ఆ మహిళ బిడ్డతో రావడంతో ఆమె తిరిగి వెనక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆమెకు ఈ దుండగులతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది.


భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేదీ: 14.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | Engineering Procurement and Construction పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి, డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."

* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మెదక్ ఎంపి పదవికి రాజీనామా



లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాకు రాజీనామా పత్రాన్ని అందిస్తున్న కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** 2023 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి లోక్ సభ స్పీకర్ ఓంప్రకాష్ బిర్లాను మర్యాద పూర్వకంగా కలసి మెదక్ పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా పత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. మెదక్ ఎంపిగా తాను ప్రజలకు చేసిన సేవలను, అభివృద్ధి పనులను, పదేళ్లుగా పార్లమెంట్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రెండు సార్లు ఎంపిగా గెలిపించిన మెదక్ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్యకర్తలు అధైర్యపడొద్దు, అండగా ఉంటా..

## పార్లమెంట్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

### కార్యకర్తల కృషి ఫలితమే నా గెలుపు: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి




బుధవారం నర్సాపూర్‌లో జరిగిన కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**నర్సాపూర్, డిసెంబర్13 ప్రభాతవార్త:** కార్యకర్తలు అధైర్యపడొద్దని, అండగా నేనుంటానని, మీకు నాతో ఏ అవసరం పడ్డా గంటలో మీ ముందు ఉంటానని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి గెలుపు పట్ల కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు హాజరైన ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గ కృషి ఫలితమే నర్సాపూర్‌లో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ హాట్రిక్ విజయం సాధించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తుంచుకుంటుందని అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా, కౌన్సిలర్లుగా గెలిపించుకుంటామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బ్రేక్ లాంటిదని, అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, ఆ విషయం బయటపడ్డా ప్రజల కోసం అవకతవకలకు పాల్పడిన నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వానికి సహకరించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని పిలుపునిచ్చారు. నర్సాపూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను గెలిపించాలని అన్నారు. రాజకీయ పార్టీల్లో గెలుపు, ఓటములు సహజమేనని, ఓటమి చెందామని దిగులు చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని కోరారు. పార్లమెంట్‌పై గుర్తు తెలియని దుండగులు టియర్ గ్యాస్‌తో జరిపి దాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కార్యకర్త కృషి ఫలితమేనన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సాపూర్ నియోకవర్గంలో సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రాగౌడ్, మన్సూర్, గాలి అనిల్ కుమార్, సింగాయిపల్లి గోపి, హరికృష్ణ, అశోక్‌గౌడ్, సత్యాగౌడ్, నయీమొద్దీన్, సంతోష్‌రెడ్డి, భిక్షపతి, నాగేష్, జగదీశ్వర్, శివకుమార్, బోగ చంద్రశేఖర్, రమణాగౌడ్, వెంకట్రామిరెడ్డి, రాజు యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మార్పు రావాలనే ఆలోచన తీసుకొచ్చిన బిజెపి

### సీట్లు, ఓట్ల శాతం పెంచి భవిష్యత్తు బిజెపిదే అంటూ భరోసా

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణలో మార్పు రావాలనే ఒక ఆలోచనను బిజెపి తీసుకుని వచ్చిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. తెలంగాణలోనూ సీట్లు, ఓట్ల శాతం పెంచి భవిష్యత్తు బిజెపిదే అని భరోసా ఇచ్చారన్నారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధితో కూడిన జాతీయ వాదానికి జనం పట్టం కడతారని మూడురాష్ట్రాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి అఖండం విజయం అన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రింకోర్టు తీర్పు స్పష్టంగా రుజువు చేసాయన్నారు. మోడి గ్యారెంటీకి, ఇతరుల గారడి మాటలకు మధ్య ఉన్న తేడా ప్రజలకు తెలుసు కాబట్టే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. తెలంగాణలో లోపాయికారి ఒప్పందంతో ఉన్న పార్టీలు బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిపై అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రజా వ్యతిరేకతను తీసుకుని వచ్చిన పార్టీ బిజెపి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చి చూస్తే బిజెపి రెట్టింపుగా పుంజుకుని ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుందన్నారు. రైతు ఖాతాల్లో రైతుబంధును వెంటనే వేయాలని, గ్యాస్‌ను రూ.500లకు తక్షణమే ఇవ్వాలన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 403 స్థానాలను గెలువబోతున్నామన్నారు.

రాహుల్‌గాంధీ సన్నిహిత ఎంపి దగ్గర వందల కోట్లు దొరకడం సిగ్గుచేటు అన్నారు. అవినీతి సామ్రాట్‌లు నరేంద్రమోడీని గద్దె దించాలని చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావన్నారు.



బుధవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ వైద్యులసంఘం

# ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తా: సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనివని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారులతో కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు బుధవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌ను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేయగా సీఎం అందుకు సానుకూలంగా స్పందించారు. సీఎంను కలిసిన ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధి బృందంలో డా.లాలు ప్రసాద్ రాథోడ్, డా.బొంగు రమేశ్, డా.పల్లం ప్రవీణ్, డా.నరహరి, డా.వినోద్, డా.అజ్మీరా రంగా, డా.రంజిత్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రపతి శీతాకాల విడిదికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి: సిఎస్ శాంతికుమారి



బుధవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై సిఎస్ వివిధశాఖల అధికారులతో బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రపతి శీతాకాల విడిదిలో భాగంగా ఈనెల 18వ తేదిన హైదరాబాద్‌కు రానున్నారని తెలిపారు. ఐదు రోజుల విడిది అనంతరం ఈనెల 23న తిరుగు ప్రయాణం అవుతారన్నారు. ఈ సందర్భంగా భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాటున్ల చేయాలని పోలీసులకు సిఎస్ సూచించారు. ఆరోగ్య, రహదారులు భవనాలు, మున్సిపల్, విద్యుత్ సంబంధిత శాఖలు కూడా బ్లూబుక్ ప్రకారం ఫూల్‌ప్రూఫ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిజిపి రవిగుప్త, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ వర్మ, జిఎడి కార్యదర్శి శేషాద్రి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాలుష్యరహితమే లక్ష్యంగా ఎలక్ట్రిక్ మెట్రో ఎసి బస్సులు ప్రారంభించనున్న ఆర్టీసీ

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించడం లక్ష్యంగా టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించనుంది. సికింద్రాబాద్ పటాన్‌చెరు మార్గంలో ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ బస్సులను వాడకంలోకి తీసుకురానుంది. శుక్రవారం నుంచి ఈ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ రూట్‌లో ప్రతీ 24 నిమిషాలకో ఏసీ మెట్రో బస్సు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. 219 రూట్ నం.గల ఈ బస్సులు పారడైస్, బోయినపల్లి, బాలానగర్, కూకట్‌పల్లి మీదుగా పటాన్‌చెరుకు చేరుకుంటాయి. తిరిగి అదే మార్గంలో సికింద్రాబాద్‌కు వస్తాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారంతా ఈ సౌకర్యాన్ని వినియో గించుకోవాలని ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# టి.నాబ్ డైరక్టర్‌గా బాధ్యతలు చేబట్టిన సందీప్ శాండిల్య

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డైరక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సందీప్ శాండిల్యా బుధవారం బాధ్యతలు చేబట్టారు. ఇప్పటి వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా వున్న ఆయనను టి.నాబ్ పూర్తిస్థాయి డైరక్టర్‌గా సర్కారు నియమించడం తెలిసిందే. ఇంతకు ముందు కూడా ఈ విభాగానికి సందీప్ శాండిల్యా ఇంఛార్జిగా వుండేవారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో డైరక్టర్‌గా నియమితులయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల టి.నాబ్ కార్యాలయంలో సందీప్ శాండిల్యా పదవీ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఈ విభాగం డిసిపి సునీతా రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టి.నాబ్ అధికారులతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను పూర్తిగా ఏరి పారేసేందుకు ఈ విభాగం ఏర్పాటై ం దని, ఇందులో పనిచేసే అందరు సిబ్బంది డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రాని డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలన్న స ర్కారు సంకల్పాన్ని ఆచరణ లో చూపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.



టి.నాబ్ డైరక్టర్‌గా బాధ్యతలు చేబట్టిన సందీప్ శాండిల్యకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలి కిన ఎస్‌పి సునీతా రెడ్డి




బుధవారం జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, తదితరులు

# పార్లమెంట్‌లో బిసిబిల్లు, 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### జంతర్ మంతర్ ధర్నాలో ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభావార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజంర్వేషన్లు కల్పించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జకృష్ణ, ఏపి బిసిసంఘం అధ్యక్షులు మారేష్, ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి ఎంపిలు ఆర్.కృష్ణయ్య,బీద మస్తాన్‌రావు, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎంపి వి. హనుమంతరావు, సిపిఐ నేత రాజా తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అన్నిరాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా 75ఏళ్లుగా అన్యాయం చేస్తున్నారన్నారు. బిసిల విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతానికి పెంచాలని త్వరలో జరగబోయే జనాభా గణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బిసిఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఈధర్నాలో ఏపి బిసిసంఘం ప్రెసిడెంట్ మారేష్, బిసిహక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ మహేందర్, ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టియర్ గ్యాస్ ఘటనతో వెల్లడైన డొల్లతనం

### అమిత్‌షా బాధ్యత వహించి రాజీనామా చేయాలి: టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** టియర్ గ్యాస్ ఘటన పార్లమెంట్ భద్రాతా వైఫల్యం మోడి పాలనలో డొల్లతనం వెల్లడి చేస్తున్నదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్రమోడి పాలనలో దేశంలో అభద్రత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనా ఓవైపు భారత్ సరిహద్దుల్లో చొచ్చుకొచ్చి తిష్ఠవేస్తుంటే మరోవైపు పార్లమెంట్ గ్యాలరీ నుంచి సులభంగా సభలోకి ప్రవేశించి టియర్‌గ్యాస్ ప్రయోగించడం కేంద్ర ప్రభుత్వ చేతగాని అసమర్థతను రుజువు చేస్తోందని ఆయన అన్నారు. దేశ ఆత్మను ఆవిష్కరించే పార్లమెంట్ భవన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత వుంటుందని ఇలాంటి చోటునే ఇంత ఘోరమైన వైఫల్యం వుంటే ఇక దేశంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. హోమ్‌మంత్రి అమిత్‌షా బాధ్యత వహించి రాజీనామాచేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభలో ప్రయోగించిన పొగ ప్రమాదకారిది కాకపోవడంతో ఏ ప్రాణనష్టం జరగలేదని ఒకవేళా అలాంటి వాయువుతో వస్తే ఎంతఘోరం వాటిల్లేదో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బిజెపి ఎంపి ప్రతాప్ సింహా జారీ చేసిన పాస్‌తో లోక్‌సభ గ్యాల రీలోకి ప్రవేశించిన సాగర్‌శర్మ, మనోజ్‌రంజన్, ఇతర నిందితులను సమగ్రంగా విచారించి ఈ ఘటన వెనుక ఉన్న అసలు వ్యవహారం వెల్లడిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మూడు ఎటిఎంలలో చోరీ, 28లక్షల అపహరణ

### రంగంలోకి దిగిన క్లూస్ టీం



**సదాశివపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో దొంగలు రెచ్చిపోయి దొంగతానాలకు పాల్పడ్డారు. ఇందుకు సంభందించి పోలీసుల కథనం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి ప్రధాన సర్కిల్లో బసవేశ్వర మందిరం, గాంధీ చౌక్, బాలికల పాఠశాల సమీపంలో గల మూడు ఎస్‌బిఐ బ్యాంక్ ఏటీఎంలలో గుర్తు తెలియని వ్యక్తులు దోపిడికి పాల్పడ్డారు. సీసీ కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాలతో రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సిసి కెమెరాల ఆధారంగా కేసును దర్యాప్తును చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. 3 ఏటీఎంలలో 28 లక్షల రూపాయలు చోరికి గురయినట్లు అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 2024లో హైకోర్టుకు 27 సాధారణ సెలవులు, 13 ఐచ్ఛికం

**హైదరాబాద్, డిసెంబర్ 13 , ప్రభాతవార్త:** వచ్చే సంవత్సరం 2024 కి సంబంధించిన సెలవులను తెలంగాణ హైకోర్టు ప్రకటించింది. ఈ ఏడాది హైకోర్టుకు 25 సాధారణ సెలవులు, 13 ఐచ్ఛిక సెలవులు ఉన్నాయి. ఆదివారం, రెండో శనివారం ఉన్న సెలవుల వివరాలను కూడా ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. సంక్రాంతి సెలవులు జనవరి 17 నుంచి 19 వరకు ఉంటాయి. వేసవి సెలవులు మే 6 నుంచి 31 వరకు, దసరా సెలవులు అక్టోబర్ 7 నుంచి 10 వరకు ఉంటాయని ప్రకటించింది. సాధారణ సెలవులు జనవరి నెలలో 1 న న్యూఇయర్ డే , 15న సంక్రాంతి (పొంగల్ ),16 న కనుమ, 26 న రిపబ్లిక్ డే , మార్చి నెలలో 8 న మహాశివ రాత్రి, 25 న హోలీ , 29 న గుడ్ ఫ్రైడే, ఏప్రిల్ నెలలో 5 న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, 9 న ఉగాది, 11 న రంజాన్, 17 న శ్రీరామ నవమి సెలవులు ఉన్నాయి. జూన్ నెలలో 17 న ఈదుల్ ఆజా (బక్రీద్ ), జూలై నెలలో 17 న షాహాదత్ ఇమామ్ హుస్సేన్ (అర్ఎ) మొహర్రం, 29 న బోనాలు, ఆగస్టు లో 15 న స్వాతంత్ర్య దినోత్సవం, 16 న వరలక్ష్మి వ్రతం, 26 న శ్రీకృష్ణాష్టమి, సెప్టెంబర్‌లో 7 న వినాయకచవితి, 16 న ఈద్ మిలాదున్ నబీ, అక్టోబర్ లో 2 న మహాత్మాగాంధీ జయంతి, 11 న దుర్గాష్టమి, 31 నరక చతుర్థి, నవంబర్‌లో 1 న దీపావళి, 15 గురునానక్ జయంతి , కార్తీక పూర్ణిమ, డిసెంబర్ లో 25 న క్రిస్మస్ సెలవులు ఉన్నాయి. జనవరి 14 న బోగి, ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి విజయదశిమి అక్టోబర్ 12 న ఆదివారం లేదా రెండో శనివారం వచ్చాయి.

**ఐచ్ఛిక సెలవులు ఇలా ఉన్నాయి** జనవరి 25 న హజరత్ అలీ పుట్టినరోజు, ఫిబ్రవరిలో 8 న షబ్ ఇ మేరాజ్, 14 న శ్రీపంచమి,26 న షబ్ ఈ బరాత్, మే నెలలో 10 న బసవ జయంతి, 23 న బుద్ధపూర్ణిమ, జూన్ 25 న ఈద్ ఈ ఘదీర్, జూలై 16 న మొహర్రం, ఆగస్టు నెలలో 19 న శ్రావణ పూర్ణిమ, రాఖీ పూర్ణిమ, అక్టోబర్ 15 న యజ్దుం షరీఫ్, నవంబర్ 16 న హజరత్ సయ్యద్ మహమ్మద్ జువాన్ పురి మెహదీ పుట్టిన రోజు, డిసెంబర్ 24 న క్రిస్మస్ ఈవ్,26 న క్రిస్మస్ ఈవ్ సెలవులను ప్రకటించింది. మిగతా పండుగలు ఆదివారం లేదా రెండో శనివారం వచ్చాయి.

# ప్రతిపక్షాలు సంయమనం పాటించాలి..

### టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 18గంటలు ప్రజలకోసం పనిచేస్తున్నారని కాంగ్రెస్ అంటేనే ప్రజల కోసం కష్టపడే పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడి అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై గత ఐదు రోజులుగా నిరంతరం సమీక్షలు జరిగాయని త్వరలోనే సెక్రటరియేట్ ప్రక్షాళన జరిగాక ముఖ్యమంత్రి ప్రజలను కలుస్తారని ఆయన తెలిపారు. విద్యుత్‌శాఖలో 83వేల కోట్లు, సివిల్‌సప్లయ్‌శాఖలో 53వేల కోట్లకు పైగా అప్పు ఉందని ఆయన వివరించారు. బిఆర్ఎస్‌నేతలు కడియం శ్రీహరి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, బిజెపి నేతలు రాజాసింగ్ ప్రభుత్వం ఆరు నెలలకు మించి ఉండదని జోస్యం చెప్పడం వారి మరుగుజ్జుతనం ఆలోచనలకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పాలన బాగుంటే మూడోసారి మీకు అధికారం కట్టబెట్టేవారే కాదా ఐదు రోజులు అధికారంలో ఉండకుండా కుట్రలు చేయడానికి పూను కుంటున్నారని ప్రతిపక్షాలు ప్రజాతీర్పును గౌరవించి సంయమనం పాటించాలని కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు తెలిపారు. మంత్రి పదవి రాని మా సీనియర్ నేతలతో మాట్లాడే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతిపక్షాలపై ఆరోపణలు చేశారు. తెలంగాణలోని ఒక పత్రిక కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒక కంపెనీ తమిళనాడుకు తరలిపోతున్నదని వార్త కథనం వండి వార్చిందని ఇది మూడు నెలల క్రితం జరిగిన ఒప్పొందమే అని ఆయన వివరించారు. 2014లో పొన్నాల లక్ష్మయ్య తెలంగాణ కాంగ్రెస్ వల్లే ఏర్పాటైందని బలంగా చెప్పి వుంటే ఈ పాటికి అప్పటి నుంచి మనమే అధికారంలో వుండేవారమని ఆయన భాష్యం చెప్పారు.

# త్వరలో కార్పొరేషన్ చైర్మన్లు, సలహాదారుల నియామకాలు

### ఎఐసిసి పెద్దల నుంచి చెప్పించేందుకు పార్టీ నేతల ఢిల్లీ బాట

**హైదరాబాద్, డిసెంబర్13 ప్రభాతవార్త:** రేవంత్ సర్కార్ ప్రభుత్వ సలహాదారులు, కార్పోరేషన్ చైర్మన్ల నియామకాలను సైతం త్వరితగతిన భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సలహాదారులుగా టిజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్ రావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి తదితరుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని సమాచారం. కోదండరాంను సలహాదారు లేదా టిఎస్ పిఎస్‌సి చైర్మన్‌గా నియమించే అవకాశం ఉందని పార్టీవర్గాల కథనం. అదే విధంగా ప్రభుత్వం మారిన తర్వాత బిఆర్ ఎస్ ప్రభుత్వం నియమించిన 54 మంది కార్పోరేషన్ చైర్మన్లు రాజీనామాలు సమర్పించారు. సలహాదారులు రాజీనామా చేయకపోతే ప్రభుత్వమే తొలగించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో కార్పోరేషన్ చైర్మన్లు, సలహాదారుల పోస్టులను దక్కించుకు నేందుకు ఆశావహులు ప్రయత్నాలు మొదలు బెట్టారు. ఎఐసిసి నేతల నుంచి చెప్పించుకునేందుకు చాలా మంది ఇప్పటికే ఢిల్లీ బాట పట్టారు. మక్తల్ నుంచి గెలిచిన కావిటి శ్రీహరి, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల ఐలయ్యతో పాటు ఎన్నికల్లో ఓడిపోయిన వారికి కూడా కార్పోరేషన్ చైర్మన్ పోస్టులు కట్టబెట్టాలని పార్టీ అగ్రనాయకత్వం ఆదేశిం చినందున వారిని కూడా చైర్మన్లుగా నియమించే అవకాశం ఉందని చెబుతున్నారు.

గద్వాల, స్టేషన్ ఘన్‌పూర్, అదిలాబాద్, నిర్మల్, భద్రాచలం నుంచి పోటి చేసి ఓడిపోయిన సరితా యాదవ్, ఇందిర, కంది శ్రీనివాసరెడ్డి, కూచాడి శ్రీహరి, పోదెం వీరయ్య తదితరుల పేర్లు కార్పోరేషన్ల చైర్మన్ల పరిశీలనలో ఉన్నాయని సమాచారం.

ఈ నియోజకవర్గాలలో పార్టీ ఓడిపోయినందున పార్టీ బలోపేతానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వీళ్లే గాక పలువురు అధికార ప్రతినిధులు, ప్రధాన కార్య దర్శులు పదవులకై సిఎం దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడున్న రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్ తదితరులు

# ఆత్మగౌరవ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### మా డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి: తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోగల ఎంపిటిసిల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌లు మాట్లాడారు. ఈసందర్భంగా కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసిలు ఎదుర్కొంటున్నసమ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 2006లో ఎంపిటిసిల సంఘం ఏర్పడిందన్నారు. తదనంతరం సమస్యల పరిష్కారానికి 2008లో ఇందిరాపార్క్ వద్ద ధర్నాలకు పిలుపునివ్వగా దాదాపు 13వేల మంది ఎంపిటిసిలు హాజరయ్యారన్నారు. దీంతో అప్పుడు ప్రభుత్వంలో ఉన్న సిఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్పందించి తమతో చర్చించి ఎంపిటిసిలకు 750 గౌరవ వేతనం అందించడంతోపాటు ఐడెంటీ కార్డులు, గ్రామపంచాయితీల్లో ఎంపిటిసిల పేర్లతో కలిగిన బోర్డులను ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలను ఇవ్వడం జరిగిందన్నారు. అతర్వాత తెలంగాణ ఉద్యమంలో తాము భాగస్వామ్యం అయిన నేపథ్యంలో రాష్ట్ర ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ ఎంపిటిసిలకు 5వేలు, ఎంపిపిలకు 10వేల,జడ్పిటిసిలకు 10వేల రూపాయల గౌరవ వేతనాన్ని పెంచడం జరిగిందన్నారు.

కానీ తమనుంచి ఉన్న మిగతా సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా, వినతిపత్రాలు అందించిన వాటిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రతి సంవత్సంర ఒక్కో ఎంపిటిసికి 20లక్షల చొప్పున బెడ్జెట్‌ను కేటాయించాలని, ప్రతి గ్రామపంచాయితీలలో గౌరవప్రతమైన సీటు కల్పించడంతోపాటు ప్రాథమికోన్నత పాఠశాలలో జెండా ఎగురవేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాణిక్‌రెడ్డి, కోశాధికారి మన్నెరాజుతోపాటు వివిధ జిల్లాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.



మల్లురవికి మహాత్మాగాంధీ స్ఫూర్తి అవార్డు అందిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, బండారుసుబ్బారావు, ఆమని, దైవజ్ఞశర్మ, భీమ్‌రెడ్డి తదితర అతిథులు

# మధురానుభూతికి ఏకైకమార్గం పాటలే

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

## కాంగ్రెస్ నాయకుడు మల్లు రవికి మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కార ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 13 ప్రభాతవార్త :** కళలు దేవుడిచ్చిన వరమని, వాటిని కాపాడి, ప్రోత్సహించి, ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సమాజం గాడితప్పకుండా సన్మార్గంలో పయనించే సదవకాశాలు కల్పిస్తాయని, కళలు కళాప్రదర్శనలకు తన, ప్రభుత్వ పూర్తి సహాయసహ కారాలు అందిస్తూ స్వయంగా సాధ్యమయ్యేంత వరకు పాల్గొంటానన్న తెలంగాణ రాష్ట్ర భాషాసాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వాలు, ప్రైవేట్ కళాసంస్థలు కళలను పోషిస్తూ ఎంతగా కృషిచేసినా ప్రజల ఆదరణ, అభిమానం, ప్రోత్సాహం ఎంతో అవసరమని, రాష్ట్రవ్యాప్తం కళాప్రదర్శనలు ఎక్కడ జరిగినా అధికసంఖ్యలో ప్రజలు విచ్చేసి ఆస్వాదించి ప్రోత్సాహక సహకారాలందించాలని, ఆ మార్పు, స్ఫూర్తిరావాలని మంత్రి కోరారు. శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, ఆర్ఆర్ ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ పూర్వ ఎంపి, కాంగ్రెస్ నాయకుడు, మల్లు రవికి సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, నవరస గాయని ఆమని నేతృత్వంలో మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కార ప్రదానోత్సవం సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర భాషాసాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు సీల్‌వెల్ సీఎండి, సేవాసమ్రాట్ బండారు సుబ్బారావు, డా. బొక్కా భీమ్‌రెడ్డి, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, ఆత్మీయ అతిథులు డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, రామచంద్రరావు తదితరులతో కలిసి మల్లు రవిని ఘనంగా సత్కరించి రజత కిరీట ధారణ కావించి మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారం-2023ను ప్రదానం చేశారు. బండారు సుబ్బారావు స్వాగతోపన్యాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గొప్పదనం, రాజకీయ ప్రస్తానాన్ని, కార్యక్రమ, అవార్డు నేపథ్యాన్ని, తమ సంస్థ దశాబ్దానికిపైగా సాంస్కృతిక, కళాప్రదర్శనలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సవివరపరిచారు. చివరిగా మహాత్మాగాంధీ స్ఫూర్తి అవార్డు స్వీకర్త మల్లు రవి తన స్పందనలో ఇప్పుడున్న పరిస్థితుల్లో మహాత్మాగాంధీ స్ఫూర్తి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# లక్ష బెల్టు షాపుల నిషేధానికి త్వరలో కార్యాచరణ ప్రణాళిక

## సీఎం రేవంత్ ఆదేశాలతో ఎక్షైజ్ శాఖ అధికారుల కసరత్తు

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బెల్టు షాపులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపనుంది. ఈమేరకు సీఎం రేవంత్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను మూసివేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చింది. ఈమేరకు ఇదే అంశాన్ని మేనిఫెస్టోలో కూడా పొందుపరచింది. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు సీఎంగా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టడంతో రాష్ట్రంలో బెల్టు షాపులను మూసివేసేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిన 2 వేల 620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కాగా, ఒక్కో గ్రామంలో అనధికారికంగా 6 నుంచి 10 వరకూ బెల్టు షాపులు నడుస్తున్నాయి. ఈ లెక్కన యావరేజ్‌గా చూస్తే రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. 24 గంటల పాటు బెల్టు షాపుల ద్వారా లిక్కర్ విక్రయాలు జరుపుతుండటంతో రాష్ట్రంలో యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని మద్యం దుకాణాల ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఇటీవల ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులను మూసి ఉంచారు. కొత్త మద్యం పాలసీ ప్రకారం డిసెంబర్ 1 నుంచి మొదలైంది. కాబట్టి రాష్ట్రంలో మళ్లీ కొత్తగా వైన్ షాపులను ఆనుకుని బెల్టు షాపుల యజమానులతో ఒప్పందాలు జరుగుతున్నాయి. హోల్ సేల్, రిటైల్ పేరుతో రెండు రకాల లిక్కర్ దందా నడుస్తోంది. గ్రామాల్లో ప్రస్తుతం నడుస్తున్న బెల్టు షాపులను మూసివేయడం ద్వారా ప్రభుత్వానికి రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటని మూసివేయించేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు.



బుధవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# కాంగ్రెస్ ప్రజాస్వామిక పాలన అందించాలి

## దొరలపాలన పోయి ..పటేళ్ల పాలన వచ్చినట్లు కావద్దు

## ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త ప్రభుత్వానికి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగ పలుసూచనలు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం మొదటిచాప్టర్‌లో పేర్కొన్నట్లుగా ప్రజాస్వామిక పరిపాలన అందించాలన్నారు. పేద మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం అమలు చేయాలని కోరారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో దొరలపాలన పోయి పటేళ్ల పాలన వచ్చినట్లు కావద్దని అభిప్రాయపడ్డారు. నియంతృత్వ పాలనస్థానంలో కాంగ్రెస్ పాలన వచ్చిందన్న ఆయన రేవంత్‌రెడ్డి నాయత్వంలో ఏర్పడిన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. నియంతృత్యం, అహంకారం, కుటుంబపాలన నుంచి విముక్తికోసమే బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారన్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా భరిస్తారు కానీ ఆత్మగౌరవం మీద దెబ్బకొడితే సహించరని అందుకే కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించారన్నారు. కావున బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న అవలక్షణాలు కాంగ్రెస్‌కు రాకుండా చూసుకోవాలని సూచించారు. గతంతో కెసిఆర్‌ను ప్రశ్నించే వారిని శత్రువులుగా చూసి అణచివేయాలని చూశాడని అందులో భాగంగా తనను, రేవంత్‌రెడ్డి, బండి సంజయ్, కోదండ రాంలను జైల్లో పెట్టాడన్నారు. ఇది నియంతృత్వం, అప్రజాస్వామికం అని అందుకే దీన్ని ప్రజలు సహించలేకపోయారన్నారు. కనుక రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రశ్నించే వారిని శత్రువులుగా చూడకుండా ప్రజల పక్షాన వస్తున్న ప్రశ్నలను ప్రజాస్వామిక స్ఫూర్తితో అర్థం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుతం మంత్రి వర్గంలో సామాజిక స్ఫూర్తి కొరవడిందని ఏసామాజిక వర్గానికి కూడా రెండుపదవులు ఇవ్వలేదు కానీ..రెడ్డి సామాజికవర్గం నుంచి నలుగురు ఉన్నారన్నారు. 93శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు తగిన న్యాయం జరగలేదని దీనిపై రేవంత్‌రెడ్డిప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని సూచించారు.

## తలసాని ఓఎస్‌డి కళ్యాణ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

# హోంశాఖకు నోటీసులు,విచారణ 16 కి వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 13 , ప్రభాతవార్త :** ఫైళ్ల చోరీ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్‌డిగా పని చేసిన జి కళ్యాణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విన్న న్యాయస్థానం హోంశాఖకు నోటిసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16 కి వాయిదా వేసింది. ఈ నెల 7 న విజయనగర్ కాలనీలో ఉన్న పశుసంవర్ధక శాఖ కార్యాలయం నుంచి ఫైళ్లు మాయం కావడంపై కళ్యాణ్‌తో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కార్యాలయంలో ఉన్న సిసి కెమెరాలను ధ్వంసం చేసి, కిటికి గ్రిల్స్ తొలగించి కీలక పత్రాలు, కంప్యూటర్లలోని హార్డ్ డిస్క్‌లను దొంగిలించారనే ఆరోపణలపై కళ్యాణ్‌తో పాటు మరో నలుగురు మోహన్,ఎలీషా, వెంకటేష్, ప్రశాంత్‌పై నాంపల్లి పోలీసులు ఈ నెలల 9 న కేసు నమోదు చేశారు. వాచ్‌మెన్ ఎం లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా కళ్యాణ్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.



బుధవారం యశోద ఆసుపత్రి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరి,నాగార్జున

# ఆసుపత్రిలో కెసిఆర్ పుస్తక పఠనం

## పరామర్శించిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** తుంటి మార్పిడి చికిత్స చేయించుకుని ఆసుపత్రిలో చికిత్సపొంది కోలుకుంటున్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆరోగ్యంగా ఉన్నారు. ఈమేరకు బుధవారం తనవద్దకు వచ్చిన ఓడాక్యూమెంట్ చదువుతూ కనిపించారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ఎక్స్‌వేదికగా ఈవిషయాన్ని తెలిపారు. మరోవైపు కెసిఆర్‌ను పరామర్శించేందుకు యశోదా ఆసుపత్రికి పలువురు ప్రముఖులు క్యూకట్టారు. ఈక్రమంలోనే మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సినీనటుడు నాగార్జున, కాంగ్రెస్ నాయకురాలు రేణుకాచౌదరి ఆసుపత్రికి వచ్చి కెసిఆర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ యశోధలో చికిత్స పొందుతున్న కెసిఆర్, మంత్రి కోమటిరెడ్డి ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని త్వరగా కోలుకుంటున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ త్వరలోనే సాధారణ జీవితం ప్రారంభించి ప్రజలకు సేవ చేయాలని కేంద్రమంత్రి రేణుకాచౌదరి ఆకాంక్షించారు. అలాగే అక్కినేని నాగార్జున సైతం కెసిఆర్ ఆరోగ్యంగా ఉన్నారని బాగా మాట్లాడుతున్నారని తెలిపారు.



# మంత్రి కోమటిరెడ్డికి తుమ్మల, కవిత పరామర్శ

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రోడ్లు భవనాలు ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బిఆర్ఎస్ ఎ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలు వేర్వేరుగా పరామర్శించారు. వెంకట్ రెడ్డి పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మహాలక్ష్మి పేరుతో ఫేక్ ఐడీ కార్డులు

## మీ సేవా కేంద్రాలు అడ్డాగా ఒక్కో కార్డుకు రూ.100 వసూలు

## కార్డు ఉంటేనే ఉచిత ప్రయాణమంటూ నమ్మిస్తున్న మోసగాళ్లు

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని కొందరు తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారు. మహాలక్ష్మి పథకానికి చెందిన కార్డులంటూ మీ సేవ కేంద్రాల ద్వారా జారీ చేసినవని పేర్కొంటూ అమాయక మహిళలను బురిడీ కొట్టిస్తున్నారు. ఒక్కో కార్డుకు రూ.100 నుంచి 200 వరకూ వసూలు చేస్తున్నారు. ఈ కార్డు ఉంటేనే బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తారంటూ నమ్మబలికి అందినకాడికి దోచుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి వీలు కల్పించే ఈ పథకంలో భాగంగా మహిళలకు స్థానికతను తెలిపే విధంగా కేవలం ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. కానీ, ప్రభుత్వం ఇప్పటి వరకు దీనికి సంబంధించి ఎలాంటి ఐడీ కార్డులు జారీ చేయలేదు. దీన్ని అదనుగా తీసుకున్న కొందరు మోసగాళ్లు ఇప్పటికే మీ సేవా కేంద్రాలలో కౌంటర్లు తెరిచారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించాలంటే ఈ కార్డులు తప్పనిసరి అంటూ ప్రచారం చేస్తూ మహిళలను మాయమాటలతో ప్రలోభపెడుతున్నారు. ఈ కార్డులు ఉంటేనే జిల్లాల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, నగరాల్లో సిటీ, మెట్రో బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారంటూ మోసం చేస్తున్నారు. ఈ తరహా ఘటనలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో చోటు చేసుకుంటున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఏకంగా స్థానిక ఎమ్మెల్యేల ఫోటోలను సైతం ముద్రించి ఫేక్ ఐడీ కార్డులు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటివరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి ఎలాంటి కార్డులు జారీ చేయనప్పటికీ ఆధార్ కార్డు తరహాలోనే తయారు చేసిన కార్డుపై మహాలక్ష్మి పథకం, మహిళల ఫోటోలను ముద్రించి ఈ కార్డులు ఉంటేనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ మోసం చేస్తున్నారు. కాగా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పేరుతో ముద్రించి విక్రయిస్తున్న కార్డులను ఎవరూ నమ్మవద్దనీ, ఈ కార్డులకు ఆర్టీసీకి ఎలాంటి సంబంధం లేదని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఏవైనా జరిగినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ఉన్నతాధికారి హెచ్చరించారు.

# ప్రజా పాలనపై ఫోకస్ : సీఎం రేవంత్ మంత్రుల టీం బిజీ బిజీ

## ఓరుగల్లులో అధికారులతో రివ్యూలో ఎమ్మెల్యేలు

## నేడు అసెంబ్లీలో గళం విప్పనున్న ఓరుగల్లు మంత్రులు,ఎమ్మెల్యేలు

**హన్మకొండ,డిసెంబర్13,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని మం త్రులు,ఎమ్మెల్యేలు ప్రజా పాలనపై దృష్టి సారించారు.గత పది సంవత ్సరాలలో బిఆర్ఎస్‌ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ ్యతిరేక విధానాలకు తెలంగాణ ప్రజలు స్వస్తి పలికి మార్పు కోరుకుని హస్తం పార్టీకి పట్టం కట్టారు.కాగా ఎన్నికల సమరంలో సోనియాగాంధీకాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలను విడుదల చేయగా పథకాలకు ఆకర్షితులైన తెలంగాణ ప్రజానీకం రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి పట్టం కట్టారు.ఎన్నికల కాంగ్రెస్ బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు,ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆరు గా ్యరంటీలను గడప గడపకు తీసుకెళ్లడంలో విజయం సాధించారు.అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఎండగట్టడంపై సక్సెస్ అయ్యారు.కాగా తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులను విద్యావంతులను మేధావులను ప్రజాసంఘాలు,నిరుద్యోగ విద్యార్థులను,రైతులను మద్దతు కోరడంలో సఫలీకృతమయ్యారు.దీంతో తెలంగాణ ప్రజలుకాంగ్రెస్‌కు అధికారం ఇవ్వగా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలపై దృష్టి సారించి ప్రజా పాలనపై ఫోకస్ పెట్టారు.అధికారం చేపట్టిన వెనువెంటనే సీఎం రేవంత్‌రెడ్డిఆరు గ్యారంటీల అమలపై సంతకం చేసి రెండు గ్యారంటీలైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ బీమా రూ.5లక్షల నుండి ప ది లక్షలకు పెంపు పథలను అమలులోకి తీసుకొచ్చారు.మిగత నాలుగు పథకాలను వంద రోజులలోపే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రగతి భవన్‌ను మహాత్మాజ్యోతిరావు పూలే భవనంగా మార్చి ప్రజావాణి కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై ఫోకస్ పెట్టగా మంత్రులు వారి వారి శాఖలఅధికారులతో రివ్యూ నిర్వహిస్తు బిజీ అయ్యారు.అందులో భాగంగానే ఓరుగల్లు ఈస్ట్ ఎమ్మెల్యే,రాష్ట్ర అటవి,పర్యావరణ,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రజాపరిపాలన భవనంలో మంగళవారం రోజు ప్రజల నుండి వినతులు స్వీకరించి అధికారులతో సమావేశపై రివ్యూ నిర్వహించారు.ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రగతి మహిళ ఫైర్ బ్రాండ్ ్ మంత్రులు సురేఖ,సీతక్కపైనే...ఓరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు పదవులు పొందిన మహిళ ఫైర్ బ్రాండ్స్ మంత్రి పదవులు దక్కించుకున్న కొండా సురేఖ,దనసరి సీతక్క,ఓరుగల్లు ఉమ్మడిజిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేపైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.వీరి సారధ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నాడుసుపరిపాలనను అందించిన సమ్మక్క సారలక్కలను స్ఫూర్తిగా తీసుకొని వీరి ఇరువురి సారధ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లా సార్వతోముకాభివృద్ధి చెందుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఎమ్మెల్యేలు నాయిని,రేవూరి,నాగరాజు **అధికారుల రివ్యూలో బిజీ బిజీ...** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వారి నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయాల్లో గత రెండు రోజులు వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సమీక్ష సమావేశాలు జరిపి నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీసిభవిష్యత్ అభివృద్ధి కార్యచరణపై దృష్టి సారించారు.కాగా నేటి నుండి 18వరకు జరిగే అసెంబ్లీ సమావేశాలలో తమ తమ నియోజకవర్గాల ప్రజల పక్షన తమ బాణిని వినిపించడానికి సిద్ధం

# మహిళలకు ఉచిత ప్రయాణం ఎఫెక్ట్: ఆర్టీసీకి భారీగా తగ్గుతున్న ఆదాయం

## 20 శాతం మేర పెరిగిన మహిళల సంఖ్య

## అత్యధికంగా వరంగల్ రీజియన్‌లో

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగమైన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతమైంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే రాష్ట్రంలో ఈ పథకం అమలు ప్రారంభమైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఆర్టీసీ బస్సు సర్వీసులను 60 శాతం మంది మహిళలు వినియోగించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని 60 ఏళ్లు పైబడిన వృద్ధులు సైతం వినియోగించుకుంటుండటం విశేషం. ఈ పథకం అమలు ప్రారంభమైనప్పటి నుంచి అత్యధికంగా ఒక్క సోమవారం రోజే ఆర్టీసీ బస్సుల్లో మొత్తం 51 లక్షల మంది ప్రయాణించగా, వీరిలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. ఈ ప్రయాణికులలో 20.87 లక్షల మంది పురుషులు కాగా, 30 లక్షల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో 50 లక్షల మంది ప్రయాణిస్తే రూ.18 కోట్లు ఆదాయం వచ్చి చేరుతుంది.

అయితే, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం అమలు కారణంగా కేవలం రూ.11.74 కోట్లు ఆదాయం మాత్రమే వచ్చిందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. అంటే ఒక రోజు అర కోటి మంది ప్రయాణిస్తే రావాల్సిన ఆదాయం కంటే రూ.6.16 కోట్లు తక్కువగా వచ్చిందని తెలుస్తోంది. అది కూడా 60 శాతం మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్న కారణంగా కావడం గమనార్హం. ఇదిలా ఉండగా, ఆర్టీసీకి ప్రతీ రోజు వస్తున్న ఆదాయంలో దాదాపు 80 శాతం ఆదాయం పురుషులు తమ ప్రయాణానికి టికెట్ కొనుగోలు ద్వారా మాత్రమే వచ్చింది. మరోవైపు, జిల్లాల వారీగా చూసినా మహిళలు రికార్డు స్థాయిలో ఫ్రీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. వరంగల్ రీజియన్ పరిధిలో అత్యధికంగా ప్రతీ రోజు సగటున రెండు లక్షలకు పైగా మహిళలు జీరో టికెట్ ద్వారా ప్రయాణం సాగిస్తున్నట్లుగా ఆర్టీసీ సంస్థ గుర్తించింది. బస్సు ఆక్యుపెన్సీలో 70 శాతం మహిళలే ఉంటున్నారని ఆ సంస్థ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, గత వారం మొత్తం కార్తీక మాసం కావడంతో పుణ్యక్షేత్రాలు వెళ్లేందుకు మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం వివిధ పుణ్య క్షేత్రాలకు వెళ్లే రూట్లలో ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందివచ్చిన ఉచిత బస్సు ప్రయాణం అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం ఆర్టీసీ బస్సులలో రోజువారీగా ఎంత మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు అనే అంశంపై లెక్క తేల్చడానికి ఆర్టీసీ అధికారులు మాన్యువల్ పద్దతిని వినియోగిస్తున్నారు. ఏ బస్సులో ఎంత మంది మహిళలు ప్రయాణిస్తున్నారనే విషయాన్ని కండక్టర్లు లెక్కపెట్టి ఎస్సార్‌లో పొందుపరచి డిపో అధికారులకు సమర్పిస్తున్నారు. జీరో టికెట్ జారీ చేయడానికి తగిన సాఫ్ట్‌వేర్ అవసరమనీ, ఇది రూపొందిం చడానికి మరో వారం సమయం పట్టే అవకాశం ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీల బదలీలు

**హైదరాబాద్, డిసెంబర్ 13 , ప్రభాతవార్త :** ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీలను బదలీ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఉన్న తిరుచినపల్లి ఎస్పి భార్గవిని బాన్స్‌వాడ జూనియర్ సివిల్ జడ్జిగా, బాన్స్‌వాడ జూనియర్ సివిల్ జడ్జిగా ఉన్న కె సుధాకర్‌ను కామారెడ్డి ప్రిన్సిపల్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందించండి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి ఫోన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్13:** తెలంగాణ అభివృద్ధి విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కేంద్ర మంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఫోన్ చేసి మాట్లాడారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు,ఇతర అంశాలపై పరస్పర సహకారం ఉండాలని సిఎం విజ్ఞప్తి చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న పలు పెండింగ్ అంశాలు,పరస్పర సహకారం కోసం కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని సిఎం కోరారు.

# 15న పటాన్‌చెర్వులో వేల్యూ జోన్ హైపర్ మార్ట్ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** వేల్యూ జోన్ హైపర్ మార్ట్ ఈ నెల 15వ తేదీన పటాన్‌చెర్వులో ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. దీన్ని సినీ నటుడు బాలకృష్ణ ప్రారంభిస్తారని తెలిపింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వీలి వివరాలను వెల్లడించిం. హైదరాబాద్ వేల్యూ జోన్ ఇంటి ముంగిటకు షాపింగ్ విప్లవం తీసుకువస్తోంది. వేల్యూ జోన్ చుట్టు పక్కల ప్రాంతం, సంస్కృతి, అభివృద్ధికి వేదికగా నిలిచింది. వేల్యూ జోన్‌కు కేవలం అంశం మాత్రమేకాకుండా ఎన్నె విషయాలు దానిని ఆకర్షణీయమైన కేంద్రంగా మలిచాయి. ప్రముఖ బ్రాండ్స్‌పై డీల్స్ నుండి పరిపూర్ణమైన షూస్ లేదా స్టైలిష్ బ్యాగ్‌ను అందుకోవడం వరకూ అందుబాటులో ఉండే ధరలతో మరిన్ని వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రోత్సహిస్తున్నాయి. ఇది ఒక ఫ్యాషన్‌కు సంబంధించి మాత్రమే కాదని, ఆహ్వారం, వినోదం మరెన్నో ఉన్నాయి. అసంఖ్యాకమైన బ్రాండ్లు 40 శాతం డిస్కౌంట్లను అందిస్తున్నాయి. కేవలం డిస్కౌంట్లు మాత్రమే కాకుండా ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వాటిని తీర్చగలిగే ప్రదేశం. నేటి తీరిక లేని ప్రపంచంలో షాపింగ్ అనేది అవసరం కంటే ఎక్కువగా మారింది. ప్రేమించిన వారితో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి ఇది ఒక మార్గం. వేల్యూ జోన్ ఈ మార్పును గుర్తించింది. మరియు కుటుంబాలు కలుసుకుని, భోజనాల మధ్య ఆనందించడానికి, శాశ్వతమైన జ్ఞాపకాలను సృష్టించేందుకు ఇది ఒక మార్గం. మాల్ డిజైన్, బహిరంగ, విశ్రాంతి ప్రదేశాలను అందిస్తోంది. సందర్శకులు విశ్రాంతి పొందడానికి, తమ సమయాన్ని ఆనందించడానికి ప్రోత్సహిస్తోంది. వెడల్పైన కారిడార్లు, కావాల్సినంత కాంతి, జాగ్రత్తగా రూపొందించబడిన స్టోర్ల మిశ్రమం ప్రతీ సందర్శనను జ్ఞాపకంగా మిగుల్చుతుంది. ఇది కేవలం సాధారణమైన మరొక మాల్ కాదని, ఇది రిటైల్ విప్లవంగా ఆ ప్రకటనలో వేల్యూ జోన్ సంస్థ పేర్కొంది.



# పార్లమెంట్ భవనంపైనే కాదు..మన ప్రజాస్వామ్య విలువలపైన దాడి: సిఎం రేవంత్

## పోలీస్ ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ అత్యవసర సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్13:** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలోకి ఇద్దరు అగంతకులు దూసుకొచ్చిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇది పార్లమెంట్ భవనంపైనే కాదు, మన ప్రజాస్వామ్య విలువలపైనా దాడి అని ట్వీట్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి... కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాను సిఎం రేవంత్ కోరారు. లోక్‌సభలోకి అగంతకులు చొచ్చుకొని పోయిన సంఘటన తెలిసిందే. ఇదే విషయంపై బుధవారం సాయంత్రం ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రొటెం స్పీకర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ అత్యవసర సమావేశంలో అగంతకుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలో ఈ తరహా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీకి మూడెంచల భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# ప్రేక్షకులను మెప్పిస్తుంది: అవసరాల శ్రీనివాస్

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన తాజా చిత్రం 'పిండం' ఈచిత్రం ఈనెల15న విడుదల కానుంది. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిఆ పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్య పాత్రల్లో నటించారు. ఈనేపథ్యంలో అవసరాల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమా కథ చెప్పేముందు నాకు దర్శకుడు తీసిన స్మోక్ అనే షార్ట్‌ఫిల్మ్ చూపించారు.. అది నాకు ఎంతగానో నచ్చింది. క్లైమాక్స్ ట్విస్ట్ మెప్పించింది. ఈచిత్రం కచ్చితంగా బాగా చేయగలరనే నమ్మకంతో పిండం చేయటానికి అంగీకరించాను.కథ చాలా బాగుంది.. ఈ కథకు సరిగ్గా టైటిల్ సరిపోతుందని దర్శకుడు టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఇందులో నాపాత్ర లోక్ నాథ్ అనే అతీంద్రియ శక్తుల మీద పరిశోధనలు చేసే వ్యక్తిగా కన్పిసానతను. అందులో నిష్ణాతులైన ఈశ్వరీరావు గారి వద్దకు నేర్చుకోవటానికి వెళ్తాను.. ఆ విధంగానడుస్తుంది నా పాత్ర. నేను మామూలుగా హారర్ సినిమాలను ఇష్టపడను..అయితే అనుకోకుండా ప్రేమకథా చిత్రమ్ థియేటర్‌లో చూస్తున్నపుడు ప్రేక్షకుల స్పందన చూసిఆశ్చర్యపోయా. కొంచెం భయపెడితే ప్రేక్షకులు శ్రద్ధగా చూస్తారని అర్థమైంది. కేవలం భయపెట్టటమే కాకుండా ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే పాయింట్ కూడ ఉండాలనేది నా అభిప్రాయం. అలాంటి సినిమానే ఈపిండం మూవీ. రాయటం బాగా ఇష్టం.. ఎందుకంటే ఎవరి మీద ఆధారపడకుండా స్వేచ్ఛగా రాయగలం..నటన అనేది ఇతరుల కలలో మనం భాగం కావటం లాంటిది.. దర్శకత్వం అనేది క్రియేటివిటీ ఉండటంతో పాటు అందరినీ మేనేజ్ చేయగలగాలి. త్వరలో విడుదల కానున్న ఈగల్ మూవీలో నటించాను. కిస్మత్ అనే సినిమాలో నటిస్తున్నాను. అలాగే కన్యాశుల్కం చేస్తున్నాను.



# 'మాయా ' టీజర్ రిలీజ్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెర్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ... రాజేష్ గొరిజవోలు నిర్మా సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కింది.. ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. మిస్టీరియల్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందనితాజా టీజర్ రుజువు చేసింది. ఈసందర్భంగా చిత్ర యూనిట్‌మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ సిరి చందన మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నానికి థాంక్స్ అని అన్నారు. హీరో కిరణ్ ఆవల మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నాని మొదటిసారి




ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పిన వెంటనే ఓకే చేసినట్టు తెలిపారు. సినిమాలో విషయం ఉంటే ఎవరూ తొక్కలేరని మా చిత్రం నిరూపిస్తుందన్నారు. టీం మొత్తం చాలా కష్టపడిందన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, హీరోయిన్ ఎస్తర్ నోర్హానా, దర్శకుడు రమేష్ నాని, నిర్మాత రాజేష్ గొరిజవోలు తదితరులు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకులకు ముందుకు రాబోతోందని తెలిపారు.

# 'భరతనాట్యం' మూవీ నుంచి డుగు డుగు.. సాంగ్

కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్యతేజ ఏలే హీరోగా పరిచయం అవుతున్న యూనిక్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ భరతనాట్యం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్‌కంటెట్‌కు మంచి స్పందన వచ్చింది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఈచిత్రం నుంచి డుగు డుగు సాంగ్‌ను లాంచ్ చేశారు. వివేక్ సాగర్ ఈపాట



కోనసం మాస్ ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉన్నాయి. పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో ప్రతిభావంతమైన టీం పనిచేసింది. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్‌చేయనున్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: పూజాహెగ్డే

# మ్యాజికల్ మాస్ కాంబో రిపీట్!



రవితేజ, దర్శకుడు హరీష్ శంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మించనున్న చిత్రం కోసం మూడోసారి చేతులు కలిపారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత .. ఇంకా టైటిల్ కరారు కాని ఈచిత్రాన్ని బుధవారం అధికారి కంగా ప్రకటించారు. హరీశ్ శంకర్ తన హీరోలను మ్యాసియస్ట్ అవతార్‌లో చూపించటంలో దిట్ట అనే విషయం తెలిసిందే. ఈసినిమా కోసం అభిమా నులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు .ఈసారి మాస్ రేయూనియన్ స్పైసీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించ నున్నారు.

# 'కలశ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం కలశ... కొండ రాంబాబు దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఈనెల 15న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఓ చిట్టి తల్లి.. సాంగ్ ను సీనియర్‌నటుడు మురళీమోహన్ విడుదల చేశారు. కలశ టైటిల్ సాంగ్‌ను దర్శకుడు



వీర శంకర్ విడుదల చేశారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ అని చెబుతూ, చాలా బాగుంటుందన్నారు. ఈచిత్రం చక్కటి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వీరశంకర్, నిర్మాత రాజేశ్వరి చంద్రజ, చిత్ర దర్శకుడు కొండారాంబాబు, హీరో అనురాగ్, హీరోయిన్ సోనాక్షి వర్మ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'దళారీ' రిలీజ్ డేట్ ఫిక్స్

ఆకృతి క్రియేషన్స్ పతాకంపై రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్ తదితరులు నటిస్తున్న చిత్రం దళారీ. కాచిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మాత.. ఈచిత్రం డిసెంబర్15న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,



ఈచిత్రం మాస్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని తెలిపారు. ఒక ఊరులో వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి జీవితాన్ని ప్రేరణగా తీసుకుని చేసిన కథ అన్నారు. నేటిసమాజంలో సమస్యలను మాచిత్రంలో చూపించామన్నారు. నిర్మాత దళారి 2 తీయటానికి సిద్ధంగాఉన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మా దళారి ఈనెల 15న విడుదల అవుతుందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కనకాల,షకలక శంకర్ మాట్లాడారు.

# మెలోడియస్ సౌండ్‌ట్రాక్ ఓ..మై బేబీ రిలీజ్....

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం గుంటూరు కారం...హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. అగ్రనిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తునాననరు. సూపర్‌స్టార్ మహేష్ అభిమానులు ఈచిత్రాన్ని థియేటర్లలో చూసేందుకు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఈచిత్రం మొదటి టీజర్ వైరల్‌గా మారింది. మహేష్ కొత్తమాస్ లుక్



అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. నవంబర్ 11న యూనిట్‌విడుదల చేసిన తొలిగీతం ధమ్ మసాలా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇపుడు మేకర్స్ మెలోడియస్ సౌండ్‌ట్రాక్ ఓమై బేబీ.ని రెండోపాటగా విడుదల చేశారు. థమన్ సంగీతం అందించారు.. ఈపాటకు అద్భుతమైన స్పందన రాబట్టుకుంటుందని తెలిపారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అత్యంత నరపతిభావంతమైన హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. మీనాక్షిచౌదరి మరో కీలకపాత్రలో నటిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సంక్రాంతికానుకగా ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది..

**బేబి చిత్రంతో యువప్రేక్షకులను అలరించిన హీరో విరాజ్ అశ్విన్... ఆయన తాజా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అనుప్రసాద్ దర్శకుడు. నిరీష్ తిరువిధుల ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు.**

**బేబి తర్వాత వస్తున్న చిత్రం కావటంతో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

బేబి హిట్ అవుతుందని అనుకున్నాం.. కానీ ప్రేక్షకులు ఇంత పెద్ద బ్లాక్‌బస్టర్ ఇస్తారని అనుకోలేదు.. బేబి తర్వాత చాలా ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను బాధ్యతా, చాలా సెలెక్టివ్‌గావెళ్తున్నాను.. ఒక హిట్ సినిమా తర్వాత వస్తున్న సినిమాకు ఎంత పెద్ద హెల్స్ అవుతుందనటానికి జోరుగా హుషారుగా మంచి ఉదాహరణ,. బేబి తర్వాత వస్తున్న ఈసినిమాపై అందరిలోనూ మంచి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. నాకైతే వ్యక్తిగతంగా కాస్త ప్రెజర్‌గా ఉన్నా సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.



**బేబిలో పాత్రకు ఈచిత్రంలో పాత్రకే ఉన్న తేడా ఏంటి?**

ఆ చిత్రంలో ధనిక యువకుడిగా కన్పించాను. ఈచిత్రంలో ఓమిడిల క్లాస్‌అబ్బాయిగా కన్పిస్తాను. చేనేత కుటుంబానికి చెందిన యువకుడిగా నాలో చాలా ఎమోషన్న ఉంటాయి. ఎన్నికష్టాలైనా మనసులో దాచుకుని బయటికి సంతోషంగా కన్పించే యువకుడిగా నా పాత్ర అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది.. పర్సనల్‌గా నాకు నా పాత్ర కనెక్ట్ అయ్యింది.

**ఈచిత్రం ఎలా ఉండబోతుంది?**

ఈచిత్రంలో ముఖ్యంగా ఫాదర్ అండ్‌సన్ ఎమోషన్ అందర్నీ కట్టిపడేస్తుంది. ఒక మిడిల్ క్లాస్ ఫాదర్ తన కొడుకును సక్సెస్‌ఫుల్ చేయటానికి ఎలాంటి త్యాగాలు చేశాడు. ఫ్యామిలీ కోసం కొడుకు ఏంచేశాడు.. అనేది ఎంతోఎమోషన్‌గా ఉంటుంది.

**హీరోగా కంటిన్యూ చేస్తారా?**

ప్రస్తుతానికి హీరోగానే కంటిన్యూచేస్తాను. నచ్చిన పాత్రలు , పవర్‌ఫుల్ పాత్రలయితే ఇతర హీరోల సినిమాల్లో కూడ కన్పిస్తాను.

# అందరికీ కనెక్ట్ అవుతుంది ..

యంగ్ టాలెంటెడ్ హీరో నరేష్ అగస్త్య భావన, జానేశ్వరి కాంద్రేగుల ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ మాయలో.. మేఘా మిత్ర పేర్వార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ప్రేమ్ టై ఫ్రేం పిక్చర్స్ బ్యానర్‌పై షాలిని నంబు, రాధాకృష్ణ నంబు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం



డిసెంబర్ 15న విడుదల కానుంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూనిట్ నిర్వహించింది. హీరో నరేష్ అగస్త్యమాట్లాడారు. ఈచిత్రాన్ని అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. ఇందులో ప్రతిసన్నివేశం హాయిగా నవ్వుకునేలా ఉంటుందన్నారు. మేఘా రాసిన ప్రతిసన్నివేశం వండర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. భావన,జ్ఞానేశ్వరి అద్భుతంగా నటించారన్నారు. డెనిష్ మంచి సంగీతం ఇచ్చారన్నారు. ఈనెల 15న విడుదల అవుతుందని తప్పకుండా అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వరి కాంద్రేగుల, భావన, దర్శకుడు మేఘా మిత్ర పేర్వార్, నిర్మాత షాలినినంబు , రాధాకృష్ణ నంబు తదితరులు మాట్లాడారు.

# దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్..



ప్రముఖులు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు.. తమ వ్యక్తిగత, కుటుంబ రక్షణ కోసం బాడీగార్డ్స్‌ని నియమించుకోవడం తెలిసిందే! అనుక్షణం వెన్నంటే ఉంటూ యజమాని ప్రాణాలకు తన ప్రాణాలను పణంగా పెట్టే ఈ సాహసోపేతమైన/ప్రమాదకర వృత్తిలో సాధారణంగా పురుషులే కనిపిస్తుంటారు. కానీ మహిళలకూ ఆ సత్తా ఉందని నిరూపించారు గురుగ్రామ్‌కు చెందిన వీణా గుప్తా. దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరుగాంచిన ఆమె.. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించారు. ఈరంగంలో మరింతమంది మహిళల్ని తీర్చిదిద్దడానికి ఓ సంస్థను స్థాపించారామె. ప్రస్తుతం ఓ వైపు అంగరక్షకురాలిగా సేవలందిస్తూనే.. మరోవైపు మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నారు వీణ. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. సమయస్ఫూర్తితో ఆలోచించే నేర్పూ కావాలంటోన్న ఈ లేడీ బాడీగార్డ్ అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం...

హరియాణాలోని ఓ పల్లెటూళ్లో పుట్టిపెరిగారు వీణ. ఆమెకు నలుగురు అక్కచెల్లెళ్లు. అమ్మాయిలు ఇంటి పట్టునే ఉండాలన్న సంప్రదాయ కట్టుబాట్లున్న కుటుంబం ఆమెది. అయితే ఇలాంటి ఆంక్షలు ఆమెకునచ్చేవికావు. చిన్నతనం నుంచి రెబల్‌గా, టామ్‌బాయ్‌లా పెరిగిన ఆమె. ఎవరితోనూ మాట పడేవారు కాదు. అమ్మాయిల్ని తక్కువ చేసి మాట్లాడితే.. ఎదురు సమాధానమిచ్చేవారు వీణ. నేను మా అక్కచెల్లెళ్లతో కలిసి బయటికి వెళ్లినప్పుడల్లా ఎవరో ఒకరు ఏదో ఒక మాట అనేవారు. అబ్బాయిలు ఏడిపించేవారు. అలాంటి వారికి మాటలతో కాదు.. చేతలతో సమాధానం చెప్పాలనుకున్నా. అందుకే ఆత్మరక్షణ విద్యలు నేర్చుకున్నా. ఆపై ఇలాంటి వేధింపులనుంచి నన్ను నేను కాపాడుకోవడంతో పాటు.. మా గ్రామంలో ఈవ్‌టీజింగ్‌కు గురయ్యే అమ్మాయిలకూ అండగా నిలవడం మొదలుపెట్టా. అంటున్నారు వీణ.

**పోలీసు కాలేకపోయా !...** ముక్కుసూటిగా మాట్లాడే నైజం లాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే నేర్పు ఉన్న వీణ.. చిన్నతనం నుంచి పోలీసు ఉద్యోగంలో చేరాలనుకున్నారు. కానీ ఎత్తు తక్కువగా ఉండడం, తన కుటుంబం నుంచి తగిన ప్రోత్సాహం అందకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారామె. హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ పూర్తిచేశాక.. సుమారు ఎనిమిదేళ్ల పాటు ప్రముఖ హోటల్స్‌లో అతిథ్య రంగంలో సేవలందించారు. ఇదే సమయంలో పెళ్లే. ఓ పాపకు తల్లయ్యారామె.

**దెప్పిపొడుపులు భరించా !** ఇలా తాను ఎంచుకున్న ఈ రంగం తన కుటుంబ సభ్యులకే కాదు. ఆమె భర్తకూ నచ్చలేదు. ఒకానొక సమయంలో నేను కావాలో, ఈ ఉద్యోగం కావాలో తేల్చుకో అంటూ సవాలు విసిరిన తన భర్తకు.. 'నేను దేన్నైనా త్యాగం చేస్తాను..కానీ నా వృత్తిని కాదంటే మొండిగా సమాధానమిచ్చారు వీణ. ఈ మొండితనంతోనే తానెందుకు సొంతంగా ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించ కూడదు? అని ఆలోచించిన ఆమె.. 2008లో గురుగ్రామ్ వేదికగా సీమ్ రిస్క్ సొల్యూషన్స్ పేరుతో ఓ సంస్థను ప్రారంభించారు. ప్రముఖులు ఆయా, ప్రత్యేక సందర్భాలకు పెద్ద ఎత్తున రవాణా చేసే సరుకులకు.. రక్షణ సేవలంధించే సంస్థ ఇది.



సాధారణంగా భాడీగార్డ్ అంటే పొడవుగా, చక్కటి దేహదారుఢ్యం కలిగి ఉంటారనేది చాలామంది భావన. సంస్థ ప్రారంభించిన మొదట్లో ఈ రెండు లక్షణాలూ నాకు లేవు. మగాళ్ల బట్టలేసుకున్నా పొట్టిగా, అణకువ గల అమ్మాయిగా కనిపించేదాన్ని. దాంతో చాలామంది నన్ను చూసి.. ఓ మహిళవి.. నువ్వేం మాకు రక్షణ కల్పించగలవు? అని దెప్పిపొడిచేవారు. అయితే నా దృష్టిలోబాడీగార్డ్ అయినా, సెక్యూరిటీ ఆఫీసర్ అయినా.. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకునే నేర్పు ముఖ్యం. అందుకే వాళ్లలా అన్నప్పుడు ఆ నేర్పునాలో ఉంది. ఈ వృత్తికి నేను పర్‌ఫెక్ట్ అనుకునేదాన్ని.. అంటూ తనకెదురైన పలు అనుభవాల్ని పంచుకున్నారు వీణ.

**చీరే.. ఆయుధం..** తన సంస్థను అభివృద్ధి చేసే క్రమంలో మార్షల్ ఆర్ట్స్, కరాటే, బాక్సింగ్ , కత్తిసాము పిస్టల్ వాడకం వంటి విద్యలెన్నో నేర్చుకున్నారు వీణ. సుమారు 15 ఏళ్ల నుంచీ ఈ రంగంలో కొనసాగుతోన్న ఈ లేడీ బాడీగార్డ్.. తన సంస్థ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు, సంస్థలకు ఎస్కార్ట్ రక్షణ సేవలందించారు. అమెరికన్ బలియనీర్ 'సామ్ జెల్'తో పాటు అమెరికాలో ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన సంస్థ 'నోవెలిస్', ఆమ్‌వే, అడోబ్, గాగుల్స్, బార్‌క్లేస్ బ్యాంక్.. వంటి ప్రతిష్టాత్మక సంస్థల రక్షణ కోసం విచేశారామె. అంతేకాదు.. పలు ప్రముఖ విమానయాన సంస్థలు, సరుకు రవాణా చేసే కంపెనీలూ వీణ సేవల్ని వినియోగించుకున్నాయి. ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త అరుణ్ నాయర్ పెళ్లి సమయంలో హంగరీ దేశ రాకుమారుడు ఆయన భార్యకూ బాడీగార్డ్‌గా వ్యవహరించారామె. తన సంస్థ వేదికగా ఎంతమంది యువతీ యువలకులకు ఆయా రక్షణ విద్యల్లో శిక్షణనిస్తూ.. వారందరినీ ఓ బృందంగా తయారుచేసుకొని తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించారు వీణ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ తన సంస్థ శాఖల్ని తెరిచిన ఆమె. మహిళల్ని పురుషుల్ని సెక్యూరిటీ ఆఫీసర్లుగా తీర్చిదిద్దుతున్నారు. ఇలా దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరు తెచ్చుకొని.. ఈ రంగంలోకి మరింతమంది మహిళలు రావడానికి స్ఫూర్తిగా నిలిచారామె.

అందరూ నన్ను లేడీ బాడీగార్డ్, దబాంగ్ సింగ్ అని పిలుస్తుంటే గర్వంగా అనిపిస్తుంటుంది. కొన్ని ఈవెంట్లకు ప్రొఫెషనల్ డ్రస్సింగ్‌లో కాకుండా చీరకట్టులోనే హాజరవుతుంది. దీనివల్ల అందరితో కలిసిపోయి.. ప్రమాదకర వ్యక్తుల్ని పట్టుకోవడం సులభమవుతుంది. ఇలా అప్పుడప్పుడూ చీరకట్టునూ ఆయుధంగా మలచుకుంటా. అయితే నేను ఏ వేషధారణలో ఉన్నా, ఎక్కడున్నా.. నా కళ్లు నా క్లైంట్ రక్షణ పైనే ఉంటాయి. అంటారు వీణ.

**అమ్మాయిలకు.. ఆత్మరక్షణ !.......** ఓవైపు మహిళా బాడీగార్డ్‌గా బిజీగా ఉన్నప్పటికీ.. మరోవైపు అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలూ నేర్పుతున్నారు వీణ. విమెన్ ఇన్ సేఫ్టీ, మై సెక్యూరిటీ, మై రెస్పాన్సిబిలిటీ పేర్లతో వారికి ప్రత్యేక తరగతులు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారామె. అంతేకాదు.. జుంబా డ్యాన్స్‌తో ఫిట్‌నెస్‌ను పెంచుకోవడం, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం, స్కూల్లో పిల్లల రక్షణ, పిల్లలపై వేధింపులు-నివారణ చర్యలు.. తదితర అంశాల పైనా అవగాహన కల్పిస్తున్నారు వీణ. ❑

# పాదాలు వాస్తున్నాయా ?



గర్భిణుల్లో, ఎక్కువసేపు కూర్చున్న వారిలో పాదాల వాపు సహజమే. పాదాల్లో నీరు చేరడమే ఇందుకు కారణం. సాధారణంగా ఇది ఒకట్రెండు రోజుల్లో తగ్గినా.. కొన్నిసార్లు శరీరం బరువుగా అనిపించి.. అడుగు ముందుకు వేయలేని పరిస్థితి ఎదురవుతుంటుది మరి, ఇంతకీ పాదాల్లో వాపు ఎందుకొస్తుంది? దీన్నుంచి బయటపడాలంటే తీసుకోవాల్సి జాగ్రత్తలేంటో తెలుసుకుందాం.

**కారణాలివే !...** మన శరీరంలో అణువణువూ నీరు ఉంటుంది. ఈ నీటి శాతం తగ్గినా, ఎరిగినా కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అందులో పాదాల వాపు కూడా ఒకటి. నెలసరికి కొన్ని రోజుల ముందు హార్మోన్లలో వచ్చే మార్పులూ ఈ సమస్యకు కారణమవుతాయి. మూత్రపిండాల్లో సమస్యలు, కాలేయ సమస్యలు, హృద్రోగాలు, మొదలైన వాటి వల్ల కూడా పాదాల్లో నీరు చేరడం సహజం. దీంతో శరీరం బరువుగా అనిపిస్తుంది. కీళ్ల, కండరాల్లో నొప్పులు వస్తాయి. నీటి శాతం మరింత పెరిగితే పాదాలు, కాళ్లు ఉబ్బుతాయి.

**ఇలా చేసి చూడండి !.....**

- పాదాల వాపు సమస్యను తగ్గించుకోవాలంటే ముందుగా ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి.
- కారం, మసాలాలు మితివీరి తీసుకోవడం. తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని ఎంచుకోవాలి.
- బార్లీ, అల్లం, ఆకుకూరలు, అరటిపండ్లు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.



టొమాటో రసం తాగితే మంచిది.


- పడుకునేటప్పుడు పాదాల కింద దిండు పెట్టుకోవడంతోపాటు నడక, సైకిల్ తొక్కడం.. వంటి వ్యాయామాలు, కాళ్లు పైకి ఎత్తి చేసే ఆసనాలు సాధన చేయాలి.

**మునగాకుతో...** మనగాకు రెమ్మలను తీసుకుని ఆకులు తూచేయ్యాలి. ఆ కడలను చిన్న ముక్కలుగా తరిగి, అందులోంచి గుప్పెడు తీసుకొని రెండు గ్లాసుల నీటిలో వేసి



మరిగించాలి. నీరు సగం అయ్యాక ఆ కషాయాన్ని వడకట్టి, అందులో అరచెంచా మిరియాల పొడి, కొద్దిగా ఉప్పు వేసుకొని వేడివేడిగా తాగాలి. ఈ కషాయం శరీరంలో ఉన్న అధిక నీటిని మాత్రం రూపంలో బయటికి పంపింఏస్తుంది. తద్వారా వాపు సమస్య చాలా త్వరగా అదుపులోకి వస్తుంది. అలాగే బార్లీ గింజలు ఉడికించిన నీటిని రెండు పూటలా తాగిన సమాన ఫలితం ఉంటుంది. ❑

# కొప్పుని పంజరంలో పెట్టేదామా !







'జుట్టున్నమ్మ ఏ కొప్పయినా పెడుతుందన్నది పాత సామెత.. ఎలాంటి కొప్పు పెట్టినా ఈ హెయిర్ బన్ కేజ్‌తో దాన్ని అందంగా కనిపించేలా చేయొచ్చన్నది నేటి యువత మాట. మరింకెందుకాలస్యం నచ్చిన స్టైల్‌లో కురులను ముడి వేసి.. ఈ యాక్సెసరీని పెట్టి జతగా ఇచ్చిన పిన్నులతో లాక్ చేస్తే సరి. వేడుకైదైనా అందరితోనూ వారెవ్వా అనిపించేయొచ్చు.





# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

- ☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ☛ ముగ్గులు ఎన్ని చుక్కల్లో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com**

# పైనాపిల్ స్వీట్

అనాసకాయ ముక్కలు - 2 కప్పులు (మెత్తగా గుజ్జులా చేసుకుని, వడకట్టుకోవాలి)
జీడిపప్పు- పావుకప్పు (నానబెట్టి, మెత్తగా మిక్సీ పట్టుకోవాలి)
పంచదార పొడి - అరకప్పు,
చిక్కటి పాలు - కప్పులు, కొబ్బరి పొడి - అరకప్పు (అభిరుచిని బట్టి)
ఫుడ్ కలర్ - కొద్దిగా (నచ్చిన కలర్), ఏలకుల పొడి- అర టీ స్పూన్, డ్రైఫ్రూట్స్ ముక్కలు - కొద్దిగా.

తయారీ : ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని, పాత్రలో పాలు పోసుకుని, గరిటెతో తిప్పుతూ.. చిన్న మంటపైన కాచాలి. తర్వాత అనాస గుజ్జు, జీడిపప్పు పేస్ట్, కొబ్బరి పొడి వేసుకుని గరిటెతో ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత పంచదార, ఏలకుల పొడి, ఫుడ్ కలర్ వేసుకుని బాగా కలుపుకుని.. దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చిన షేప్‌లోఏ బర్ఫీలు చేసుకుని.. డ్రైఫ్రూట్స్ ముక్కలతో వాటిపై ఒత్తుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



# బాలింతలకు ఈ జాగ్రత్తలు అవసరం

ప్రశ్న : మా అమ్మాయి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. చాలా ఏళ్ల తరువాత వారి ఇంట్లో మగబిడ్డ పుట్టడంతో ఇంటిల్లిపాది చాల ఆనందపడుతున్నారు. మా అల్లుడుకి ఉన్న ఇద్దరు అన్నలకు ఇద్దరేసి అమ్మాయిలు ఉన్నారు. ఇప్పుడు ఆ ఇంట్లో మగపిల్లాడు పుట్టడంతో ఆనందిస్తున్నారు. అయితే మా అమ్మాయిలో సంతోషం ఏకోశానా కనిపించడం లేదు. చాల నీరసం, నిరాశ వ్యక్తం చేస్తున్నది. అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. ఏదో తెలియని ఆందోళన, వ్యాకులత వ్యక్తం చేస్తున్నది. రాత్రుల్లో సరిగ్గా నిద్రపోవడంలేదు. గతంలో ఉన్న చాలాకీతనం ఇసుమంతైనా కనిపించడం లేదు. సహజంగా ప్రతి తల్లి ప్రసవానంతరం కొంత నీరసంగా ఉంటారు. ఒకటి రెండు రోజుల్లో కోలుకుంటారు. అయితే మా అమ్మాయి వారం రోజులు అవుతున్నా అలాగే ఉంది. మా అమ్మాయికి ప్రసవం చేసిన డాక్టరును అడిగితే ప్రసవానంతర మానసిక సమస్య వల్ల అలా ఉందని, ఇంకో వారంలో కోలుకుంటుందని చెప్పారు. నా స్నేహితురాలు ఒకామె ఒకసారి మానసిక వైద్యుని సంప్రదిస్తే మంచిదని సలహాఇచ్చింది. ఈ మధ్యకాలంలో ప్రసవానంతర సమస్యలు ఎక్కువ అయ్యాయని చెప్పారు. మా అమ్మాయి డిప్రెషన్‌తో బాధపడుతుండవచ్చుని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే అది సైకోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉందని చెప్పారు. అలాగే బాలింతను చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులలో మేము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న దానిపై కొంత అవగాహన కల్పించగలరు. అలాగే ప్రసవానంతరం వచ్చే మానసిక సమస్యలు వాటి పరిష్కారమార్గాలు సూచించగలరు.

- లక్ష్మీప్రసన్న, విశాఖపట్నం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు




జవాబు : అమ్మా, తల్లికావడం ప్రతిమహిళకు ఆనందమే. ఒక విధంగా చెప్పాలంటే జీవితం సార్థకం అయినట్టే భావించాలి. మాతృత్వానికి మించిన మాధుర్యం ప్రపంచంలో మరొకటి ఉండదు. అయితే తల్లికావడం అంటే పునర్జన్మలాంటిది అనే నానుడి ఉంది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి పలు శారీరక మానసిక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. హార్మోన్లలో కలిగే మార్పుల వల్ల ఇవి సంభవిస్తాయి. గర్భంలో మరొక ప్రాణం ప్రవేశించగానే కొన్ని మార్పులు సంభవిస్తాయి. అలాగే కొన్ని రసాయనాల మార్పువల్ల మనసులో ఆందోళన కలుగుతుంది. దీని వల్ల ఒత్తిడి, డిప్రెషన్, సైకోసిస్ లాంటి రుగ్మతలు తలెత్తే అవకాశం కొందరిలో ఉంటుంది. కొద్దిపాటి దిగులు, భయం, నీరసం, నిస్సత్తువలాంటి అంశాలు లేదా లక్షణాలు అందరిలోను కొద్దో గోప్పో కనిపిస్తాయి. అలాగే ప్రసనానంతరం కూడా ఇలాంటి సమస్యలు కొద్ది మందిలో కనిపిస్తాయి. ప్రసవానంతరం ఒకటి రెండు వారాల పాటు ఉండే మానసిక మాంద్యాన్ని లేదా దిగులు బాధని 'బేబీబ్లూస్' అంటారు. ఈ సమస్య పది, పదిహేను రోజుల్లో తగ్గిపోతుంది. అంటే శరీరం, మనసు తనంకుతానే సర్దుకుని సాధారణ పరిస్థితి వచ్చేస్తుంది. అయితే ఈ లక్షణాలు ఎక్కువ రోజులు కనిపిస్తే మాత్రం డిప్రెషన్‌గా భావించాలి. డిప్రెషన్‌లో ఆత్మహత్యా భావన, స్వీయ నింద, స్వీయ హాని లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సైకోసిస్ అయితే మరింత విపరీత ధోరణి, ప్రవర్తన వ్యక్తం చేస్తుంటారు. ఇలాంటి మానసిక సమస్యలు తలెత్తనపుడు మానసిక నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది. సమస్య ఒక మోస్తరుగా ఉంటే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించినా లేదా డాక్టరు అవగాహన కల్పించినా సరిపోతుంది. తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అలాగే ఆహారం, నిద్ర, ఇతర అంశాలలో జాగ్రత్త వహించాలి. కాగా ప్రసవం తరువాత కొందరు మహిళల్లో వెన్ను నొప్పి, కాళ్ళు నొప్పులు, తొడలు, పిరుదుల్లో నొప్పులు ఎక్కువగా ఉంటాయి. గర్భిణుగా ఉన్నప్పుడు గర్భాశయం బరువు వెన్ను పూసపై పడటం వల్ల కండరాల పటుత్వం తగ్గి వెన్నునొప్పి వస్తుంది. ప్రసవ సమయంలో కాన్పు కష్టమైనపుడు వెన్నుపూస కింది భాగంలో నరాలపై ఒత్తిడి పడటం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ప్రసవం తరువాత మూత్రాశయంలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తరువాత కొందరు రెండు మూడు రోజులు ఆహారం సరిగా తీసుకోరు. తగినంత నీరు త్రాగరు. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. కొంతమందికి ఆపరేషన్ తర్వాత పొట్టపై వేసేకుట్లతో చీము పట్టి కొన్ని సమస్యలకు దారితీయవచ్చు. కొందరికి రొమ్ముల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తర్వాత మహిళల్లో రక్తస్రావం కూడ సహజమే. అతికొద్ది మందిలో ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే బాలింతలకు జ్వరం రావడం, జననాంగాలలో ఇన్ఫెక్షన్‌లు రావడంలాంటివి జరుగుతుంటాయి. కొందరిలో పాలు పడక పోవడం జరుగుతుంటుంది. బిడ్డ పాలు తాగక పోవడం కూడా సమస్యగా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమస్యల పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించడం మంచిది. బాలింతలకు కూడా తమ సమస్యల మీద అవగాహన కల్పించి తట్టుకునేలా వారిలో ఆత్మ విశ్వాసం పెంచాలి. అయితే స్వంత ఆలోచనల కంటే డాక్టరు సలహాలు పాటించడం ఉత్తమం. మానసిక సమస్యలు తలెత్తినపుడు మరింత జాగ్రత్తలు పాటించాలి. అవసరం అయితే మానసిక చికిత్స చేయించాలి. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె బేబీ బ్లూస్‌తో బాధపడుతున్నదని భావించాల్సి ఉంది. డాక్టర్ చెప్పినట్టు మరొక వారంలో కుదుట పడుతుంది. ఇంకా కొనసాగితే మాత్రం సైకియాట్రిస్టును సంప్రదించండి. ❑

వ్యధ

**ఆధ్యాత్మికం**

# తొందరవద్దు

స్వప్నాలను తన మహిమలను చాటుకోవటానికి కాకుండా, భక్తుల ఈతి బాధలను తీసివేయడానికి సాయిబాబా ఉపయోగించాడు. సాయి భీమాజీ పాటిల్‌కు స్వప్నంలో వ్యాధిని నిర్మూలించాడు. మానవుని నీతిపరునిగా చేయటానికి స్వప్నాన్ని ఉపయోగించారు గోవిందభావు విషయంలో భక్తి భావాన్ని పెంపొందింప చేయటానికి కూడా సాయి స్వప్నాలను వాడుకున్నారు. ఒకసారి బాబా, రామచంద్ర వాసువేగైసాస్ అనే భక్తునికి స్వప్నంలో కనిపించి 53నాకు బిక్షగా ఇవ్వు అని అడిగారు. సాయి తాను బీదవాడు కాబట్టి 53రూపాయలు కాక 53 కాసులను సమర్పిం మన్నారని భావించి, 53 కాసులను సమర్పించాడు. హేమాడ్‌పంత్, సాయి భావన అది కాదని, 53 అధ్యాయాలున్న ప్రామాణిక గురుచరిత్ర పారాయణ చేయమని అర్థమని తెలుపగా, గైసాస్ దానానా పారాయణ చేసాడు. ఇంకను సాయి తన భక్తుడైన సాఠేకి స్వప్నములో గురుచరిత్రను చేతిలో పట్టుకుని, దానిలోని విషయములను బోధపరచునటు చేసినారు. ఈ విషయమై సాఠే కాకాకు తెలుపగా, సాయిని దాని భావమేమని అడిగెను. సాయి దానిని మరల సాఠే చదువవలెనని చెప్పెను. హేమాడ్‌పంత్ సాయిబాబా ఏప్రియల్ 2న బి.వి.దేవుకు స్వప్నములో కనిపించారని సాయి సచ్చరితలో వ్రాశారు. లోగడ సాయిబాబా దేవుకు జ్ఞానేశ్వరుడు రచించిన జ్ఞానేశ్వరిని పారాయణ చేయవలసినదని ఆదేశించారు. ఆ ఆదేశం ప్రకారం దేవు పారాయణ ప్రారంభించాడు. ఏప్రియల్ 2న సాయి బి.వి.దేవునకు స్వప్నములో కనిపించి 'భగవద్గీత బోధపడుచున్నదా? లేదా? అని ప్రశ్నించాడు. దేవు 'లేదు' అన్నాడు. సాయి 'ఇంకా ఎప్పుడు తెలిసికొనెదవు? అన్నారు. దేవు కన్నీరు కారుస్తూ 'నీ కృప వర్షించనిదే బోధపడుట కష్టముగా ఉన్నది అన్నాడు. సాయి చదువునపుడు నీవు తొందరపడుచు చదువుతున్నావు. నా ముందర చదువుము నా సమక్షమున చదువుము అన్నారు. దీనిని బట్టి పారాయణ చేయునపుడు సాయియే మన ఎదురుగా ఉన్నారని, నెమ్మదిగా పారాయణ చేయవలెనని దేవుకే గాక మనందరకూ తెల్పినట్లయినది. - యం.పి.సాయినాథ్







# పేసర్ మహ్మద్‌షమీకి అర్జున అవార్డు?

**ముంబయి:** టీమిండియా పేస్‌సెన్సేషన్ వన్డే వరల్డ్‌కప్ 2023 హీరో మహ్మద్‌షమీ భారత దేశ రెండో అత్యున్నత క్రీడా పురసానకరమైన అర్జున అవార్డుకు నామినేట్ అవుతున్నారు. బిసిసిఐ షమీపేరును కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖకు పంపించింది. షమీ అర్జున అవార్డుకు పూర్తిస్థాయి అర్హుడని బిసిసిఐ కేంద్రానికి అందించిన లేఖలో వెల్లడించింది. 2021లో టీమిండియా క్రికెటర్ శిఖర్‌ధావన్ అర్జున అవార్డుకు ఎంపికయానయరు.

ప్రస్తుత భారత జట్టులోని సభునయలు విరాట్‌కోహ్లీ (2013), రోహిత్‌శర్మ (2015)రవిచంద్రన్ అశ్విన్(2014)రవీంద్ర జడేజా(2019) అర్జున అవార్డులు గెలుచుకున్నవారిలో ఉన్నారు. 33 ఏళ్ల షమీ ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచిన అంశం తెలిసిందే. ఈ మెగా టోర్నీలో భారత్ చివరివరకూ అజేయ జట్టుగా నిలిచి తుదిసమరంలో ఆసీస్ చేతిలో ఓటమి పాలయింది. ఈ టోర్నీలో భారత విజయాల్లో అత్యంత కీలకపాత్రపోషించిన షమీ ఏడు మ్యాచ్‌ల్లో మూడు ఐదేసి వికెట్ల రికార్డులతో 24 వికెట్లు తీసాడు. అలాగే దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు.



# వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమిని జీర్ణించుకోలేకున్నా

## హిట్‌మాన్ రోహిత్‌శర్మ తొలి ఇన్‌స్టా విడియో

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తొలిసారి సోషల్ మీడియా ముందుకు వచ్చాడు. ఒక విడియో విడుదలచేసాడు. ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసిన ఈ విడియోలో రోహిత్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమిని ఎలా అధిగమించాలో తెలియడం లేదని హిట్‌మ్యాన్ ఆక్రోశం వెళ్లగక్కాడు. ఆ ఓటమి తనను తీవ్రంగా కలిచివేసిందన్నాడు. అభిమానుల ఆశలను అడియాశలు చేయడం ఎంతో బాధించిందన్నాడు. ఆ వేదనను అధిగమించి మైదానంలోకి తిరిగి ఎలా అడుగుపెట్టాలో తెలియడంలేదన్నాడు. వరుసగా పదిమ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్‌లో ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని రోహిత్ అన్నాడు. చిన్నప్పటి నుంచి వరల్డ్‌కప్‌లు చూస్తూ పెరిగానని, వరల్డ్‌కప్ గెలవడం అనేది గొప్ప బహుమతిగా భావించేవాడినని గుర్తుచేసుకున్నాడు. వరల్డ్‌కప్ గెలవడం కోసం జట్టు మొత్తంకొన్ని ఏళ్లపాటు కఠోరంగా శ్రమించిందని, అంతిమంగా ఫలితం నిరాశపరిచిందని అన్నాడు. ప్రపంచకప్ గెలవడంకోసం జట్టుగా చేయవలిసిందంతా చేసామని, ఫలితం ఊహించినవిధంగా రాకపోవడం జట్టుమొత్తం తీవ్రంగా బాధపడిందన్నాడు. ఫైనల్‌లో ఓటమి తర్వాత తన జర్నీ సాఫీగా లేదని, ఆబాధనుంచి బైటపడేందుకు తన కుటుంబసభ్యులు,స్నేహితులు ఎంతో సాయపడానదరన్నాడు. అంతిమంగా ఆటలో గెలుపోటములు సహజమని, వాటినిఅధిగమించి జీవితంలో ముందుకుసాగాలని తన సందేశాన్ని ముగించాడు. హిట్‌మ్యాన్ వరల్డ్‌కప్ ఓటమి అనంతరం ఆసీస్‌తో టి20 సిరీస్‌కు, ప్రస్తుతం దక్షిణానరఫికాతోజరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు.వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌తో రోహిత్‌తిరిగిమైదానంలోకి వస్తాడు.

# ఐసిసి ర్యాంకుల్లో సూర్య, రింకూసింగ్‌ల మెరుపులు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు దుమ్మురేపారు. టీమిండియా తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానం పదిలంచేసుకున్నాడు. నయా హిట్టర్ రింకూసింగ్ ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో సూర్య, రింకూ సింగ్ అర్థసెంచరీలతో సత్తాచాటాడు. ఈ ఇన్నింగ్స్‌లతో ఈ ఇద్దరు తమ ర్యాంకింగ్స్ మరింతమెరుగుపరుచుకున్నారు. అగ్రస్థానంలో ఉన్న సూర్యకుమార్ రేటింగ్ పాయింట్స్ పెంచుకుని సమీప ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో ఉన్నాడు. ప్రస్తుతం సూర్యఖాతాలో 865 రేటింగ్ పాయింట్స్ ఉండగా రెండోస్థానంలో ఉన్న మహనమద్‌టిజ్వాన్ ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. ఈ ఇద్దరిమధ్య వ్యత్యాసం 78 పాయింట్లుగా ఉంది. ఇద్దరి తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్ 785 బాబరక్ ఆజామ్ తర్వాతస్థానాల్లో ఉన్నారు. టీమబిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఏడోర్యాంకు సాధించాడు. అనారోగ్యం కారణంగా దక్షిణాఫ్రికాతో రెండో టి20 ఆడలేదు. మెరుపు అర్థసెంచరీతో సత్తాచాటిన రింకూసింగ్ 46 స్థానాలు పెరిగి 59వ ర్యాంకు అందుకున్నాడు. తెలుగుతేజం తిలక్‌వర్మ పదిస్థానాలు మెరుగుపడి 55వ స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ స్పిన్నర్ రవిబిష్ణోయ్ తన అగ్రస్థానం నిలుపుకున్నాడు. ప్రస్తుతం ఆతని టాప్ ర్యాంక్ కాపాడుకున్నప్పటికీ ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌రూపంలో ఆతనికి ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం ఈఇద్దరూ 692 రేటింగ్ పాయింట్లతో సమంగా ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలో రవి బిష్ణోయ్ మినహా మరే బౌలర్ లేదు. హసరంగా, ఆదిల్‌రషీద్, తీక్షణ, సామ్‌కర్రన్, ఫజల్ హక్ ఫరూకీ, ముజీబ్‌రెహ్మాన్ అకీల్ హోసెన్, టబ్రెజ్ షంసీ వరుసగా మూడునుంచి పదిస్థానాల్లో నిలిచారు.

# రింకూసింగ్ సిక్సర్‌కు పగిలిన మీడియా బాక్స్ అద్దం


**డర్బన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది.మానయచ్‌లో రింకూసింగ్ 68పరుగులుచేసాడు. 39 బంతుల్లో 9 ఫోర్లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. సూర్యకుమార్36 బంతుల్లో 56 ఐదు ఫోర్లు, 3సిక్స్‌లు కొట్టాడు. మొదట భారత్ ఏడు వికెట్ల నష్టానికి 180 పరుగులుచేసింది. వర్షంవల్ల టీమిండియా ఇన్నింగ్స్ 19.3 ఓవర్లవద్దనే ముగిసింది. అనంతరం డక్‌వర్త్ లూయిస్ విధానంలో సవరించిన లక్షానయన్ని 15 ఓవర్లలో 152 పరుగులు చేయాల్సి ఉంది. దక్షిణాఫ్రికా 13.5 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికే ఛేదించింది.అయితే మానయచ్‌లో మొదట నెమ్మదిగా ఆడిన రింకూతర్వాతజోరు పెంచాడు. 30బంతుల్లోనే అర్థశతకం అందుకున్నరింకూసింగ్ రెచ్చిపోయాడు. మార్‌క్రమ్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో వరుసగా రెండు కళ్లుచెదిరేసిక్స్‌లతో అలరించాడు. ఐదో బంతిని ముందుకొచ్చి వైడ్ లాంగ్‌లో స్టాండ్స్‌లో కొట్టిన రింకూ తర్వాత బంతిని బౌలర్ తలమీదుగా బాదడంతో మీడియా బాక్స్ అద్దం పగిలింది. ఇపుడు ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. తాను కొట్టిన షాట్‌కు అద్దం పగిలినందుకు మానయచ్ అనంతరం బిసిసిఐ నిర్వహించిన ఇంటర్వ్యూలో రింకూసింగ్ క్షమాపణలుచెప్పాడు. నేను ఆడిన షాట్‌కు మీడియా బాక్స్‌రూమ్ అద్దం పగిలిందని నాకు తెలియదు. డ్రెస్సింగ్‌రూమ్‌కు వచ్చాక తెలిసిందని, అలాజరిగినందుకు క్షమించండి అని రింకూసింగ్ అన్నాడు.

# మూడో టి20కి ఆముగ్గురిపై వేటు తప్పదా!




**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి మ్యాచ్‌ను వర్షం మింగేయగా రెండోమ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. దాంతో ఆజట్టు 1-0తో ఆధిక్యంలోనిలిచింది. గురువారం జోహాన్స్‌బర్గ్ వేదికగా జరిగే మూడో టి20లోనూ భారత్‌ను ఓడించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. మరోవైపు వర్షం కారణంగా రెండో టి20లోఓడిన టీమిండియా చివరిమ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని పట్టుదలతో ఉంది. రెండో టి20లో టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా విమర్శలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, రవిబిష్ణోయ్, రుతురాజ్‌గైక్వాడ్‌లను ఆడించకపోవడంపై మాజీ క్రికెటర్లు తప్పుపట్టారు. ఈక్రమంలో మూడో టి20లో బరిలోకి దిగే టీమిండియాజట్టుపైనే ఇపుడు చర్చ సాగుతోంది.ఓపెనర్లు శుభమన్‌గిల్, యశస్విజైస్వాల్ ఇదనదరూ డకౌట్‌కాగా మూడోస్థానంలో బరిలోకివచ్చిన తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ పర్వాలేదనిపించాడు. ఇషాన్‌కిషన్‌ను వెనక్కినెట్టిమరీ జట్టులోకి వచ్చిన జితేశ్‌శర్మ సైతం నిరాశపరిచాడు. కుల్దీప్‌యాదవ్‌కూడా పెద్దగా ప్రభావితం చేయలేకపోయాడు. దాంతో చివరి టి20లోనూ టీమిండియా మార్పులుచేసే ఛాన్స్ ఉంది. గిల్‌తోపాటు తిలక్‌వర్మ, జితేష్ శరనమలపై వేటుపడే ఛాన్స్ ఉంది. కుల్‌దీప్ యాదవ్‌పరంగా కూడా తీవ్రంగా చర్చనడుస్తోంది. టీమ్‌కాంబినేషన్‌పై ఫోకస్‌పెంచిన టీమిండియా ఈ సిరీస్‌లో గెలుపు ఓటములకంటే ఆటగాళ్ల సత్తాపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. గిల్‌ను తప్పిస్తే రుతురాజ్ జట్టులోకి వస్తాడు. గైక్వాడ్‌ను ఆడించాలనుకుంటే యశస్విజైస్వాల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ఫస్ట్‌డౌన్‌లో తిలక్‌వర్మకు బదులు శ్రేయస్ అయ్యర్ ఆడేఛాన్స్‌లేకపోలేదు. నాలుగులో సూర్యకుమార్;ఐదోస్థానంలో రింకూసింగ్‌లు వస్తారు. జితేశ్‌శర్మపై వేటువేస్తే ఇషాన్‌కిషన్ తుదిజట్టులోకి వస్తాడు. అపుడు ఆతడు మూడో స్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా బరిలోకి దిగితే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రవిబిష్ణోయ్ రావచ్చు. కుల్దీప్‌పై వేటువేస్తే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారు. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లకు తిరుగులేదు. దీపక్ చాహర్ ఇంకా జట్టుతో కలవలేదు. దాంతో భారత పేసర్లకు పోటీలేకుండా ఉంది. ఇక తుదిజట్టులో శుభమన్‌గిల్/రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేశ్‌శర్మ, శ్రేయస్ అయ్యర్/తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్,రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్ యాదవ్, అర్షదీప్‌సింగ్,ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉండొచ్చని అంచనా.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.